17-05Pg1exHNWMJQE 1 VJA_17-05Pg1exHNWMJQE.qxd 17/May/26 12:09 AM Page 1

సాహితి
గత వారం పుస్తకాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
17-5-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 106 పేజీలు: 12 వెల: 8.00

## ఇరాన్‌పై మళ్లీ అమెరికా దాడులు

## 19, 20 తేదీల్లో పుతిన్ చైనా పర్యటన

9లో

# ఇక ఉత్తరాంధ్రకే వలసలు

### ఆ స్థాయిలో వరదలా పెట్టుబడులు
### మూడేళ్లలో నేరడి బ్యారేజ్ పూర్తి
### స్వచ్ఛాంధ్ర కోసం ఆపరేషన్ క్లీన్‌స్వీప్
### స్వచ్ఛ పథంతో రహదారులు శుభ్రం
### స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు
### జిల్లాలోనూ 4 వాహనాల కాన్వాయ్‌తో సిఎం ప్రయాణం



శనివారం నరసన్నపేట తామ్రపల్లి స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి అచ్చెన్నాయుడు ఉన్నారు.



శనివారం నరసన్నపేట తామ్రపల్లి స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి హాజరైన ప్రజలు

**నరసన్నపేట (శ్రీకాకుళంజిల్లా), మే 16 ప్రభాతవార్త:** గొడ్డలి పార్టీతో ఉత్తరాంధ్ర అభివృద్ధిపై వేటు పడిందని, ప్రజా ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర నుంచి వలసలు వెళ్లకుండా ఉత్తరాంధ్రకే వలసలు వచ్చేలా సంకల్పం తీసుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమ కోస్తా జిల్లాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రోజుకు ఓ డ్రామాతో వచ్చే వారితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మళ్లీ రాష్ట్రంలో వైకుంఠపాళి వద్దని హెచ్చరించారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలోని తామ్రపల్లిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజా వేదిక సభలో పాల్గొని ముఖ్యమంత్రి ప్రసంగించారు. 'రాష్ట్రం పరిశుభ్రంగా ఉండాలనే సంకల్పంతోనే స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టాం. స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ అర్బన్ ప్రాంతాల్లోని రహదారులను శుభ్రపరిచేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ప్రతినెలా ఒకటో తేదీన పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొని అర్హులకు స్వయంగా పింఛన్లు అందించడం ద్వారా ఎంతో ఆనందం కలుగుతోంది. పేదరికం లేని సమాజం, ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం >>2

# కొవ్వూరు బ్రిడ్జిపై ఘోర ప్రమాదం

### • ఉపాధి కూలీలపై దూసుకెళ్లిన టిప్పర్ • ఐదుగురు మృతి • బాధితులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే పంతం నానాజీ • మృతులకు రెండు లక్షల పరిహారం ప్రకటించిన డి.సిఎం పవన్ కల్యాణ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,మే16,(ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా కొవ్వూరు బ్రిడ్జి పై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు ఉపాధి హామీ కూలీలు మృతి చెందారు. టిప్పర్ కూలీలపై దూసుకెళ్లడంతో నలుగురు అక్కడి కక్కడే మృతి చెందగా మరొకరు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. కాకినాడ రూరల్ మండలంలో శనివారం ఉదయం కొవ్వూరు బ్రిడ్జి సమీపంలో అత్యంత విషాదకరమైన సంఘటన చోటుచేసుకుంది. ఉపాధి పనులకు వెళ్తున్న కూలీలపై టిప్పర్ లారీ ఢీకొని నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఒకరు మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రూరల్ మండల పరిధిలోని ఎన్ హెచ్ 216 రోడ్‌లో పొట్టకూటి కోసం కూలి పనికి వెళుతున్న ఉపాధి మహిళ కూలీలు కొవ్వూరు బ్రిడ్జి సమీపంలో రోడ్డు దాటుతుండగా అతివేగంతో వచ్చిన టిప్పర్ వారిపై దూసుకు వెళ్లింది. దీంతో రూరల్ మండలం చీడిగ గ్రామానికి చెందిన వాసంశెట్టి సత్యవతి, పాలిక కృష్ణవేణి, చెల్లూరు అన్నవరం, కాదా చిట్టమ్మ నలుగురు మహిళలు తీవ్ర గాయాలతో సంఘటనా స్థలంలో మరణించారు. సంఘటన స్థలంలో మృతదేహాలు రోడ్డుపై చల్లాచెదురుగా పడి హృదయ విదారకరంగా వుంది. ఈ సంఘటనను చూసిమిగిలిన ఉపాధి మహిళా కూలీలు కన్నీరు మున్నీరుగా విలపించారు. పొట్టకూటి కోసం కూలి పనికి వెళ్లి అనంత లోకాలకు వెళ్లడంతో చీడిగ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం >>2

# నెదర్లాండ్స్ రాజు, రాణితో ప్రధానిమోడీ భేటీ

### ద్వైపాక్షిక సంబంధాలు, భవిష్యత్ భాగస్వామ్యంపై చర్చలు
### ప్రధాని సమక్షంలో టాటా ఎలక్ట్రానిక్స్, ఎఎస్ఎంఎల్ ఎంఒయుపై సంతకాలు



శనివారం హేగ్‌లో నెదర్లాండ్స్ రాజు విలెమ్ అలెగ్జాండర్, రాణి మాక్సిమాతో భేటీ అయిన ప్రధాని మోడీ

**హేగ్, మే 16:** ప్రధాని మోడీ ఐదు దేశాల పర్యటనలో భాగంగా శనివారం నెదర్లాండ్స్‌లో ప్రభుత్వ పెద్దలతో సమావేశమై కీలక చర్చలు జరిపారు. ఇక పర్యటనలో భాగంగా నెదర్లాండ్స్ రాజు విలెమ్ అలెగ్జాండర్, రాణి మాక్సిమాను రాజభవనంలో కలిశారు. ఈ సందర్భంగా భారత్ నెదర్లాండ్స్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, భవిష్యత్ భాగస్వామ్యంపై కీలక చర్చలు జరిగినట్లు మోడీ వెల్లడించారు. ఈ భేటీ అనంతరం ప్రధాని మోడీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. రాయల్ ప్యాలెస్‌లో రాజు విలెమ్ అలెగ్జాండర్, రాణి మాక్సిమాలను కలిశాను. సాంకేతికత, ఆవిష్కరణలు, సుస్థిర అభివృద్ధి, వాణిజ్యం, జల వనరులు వంటి కీలక రంగాల్లో భారత్ నెదర్లాండ్స్ స్నేహాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడం ఆనందంగా అనిపించింది అని పేర్కొన్నారు.

అలాగే భారత్, నెదర్లాండ్స్ దేశాలు పరస్పర ప్రయోజనాలతో పాటు భవిష్యత్ తరాలకు అనుకూలమైన ప్రపంచ నిర్మాణం అనే ఉమ్మడి లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయని మోడీ తెలిపారు. ఇక మోడీ సమక్షంలో టాటా ఎలక్ట్రానిక్స్, ఎఎస్ఎంఎల్ ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి.

# బంకుల్లో పెట్రోలు విక్రయాలు 16 గంటలే..

**విజయవాడ,మే 16,ప్రభాతవార్తప్రతినిధి:** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా ఇంధన కొరత వేదిస్తోంది. భారతదేశంలోనూ పెట్రోల్, డీజిల్ కొరతతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. హర్మ్యూజ్ జలసంధి వద్ద నౌకల రాకపోకలు నిలిచిపోవడంతో భారతదేశంకు ఇంధన సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఇటీవల ఎపి, తెలంగాణ రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ కొరతతో పలు ప్రాంతాల్లో బంకులు మూతపడ్డాయి. ప్రస్తుతం ఆ పరిస్థితుల నుంచి కాస్త తేరుకున్నా.. రానున్న రోజుల్లో ఇంధన కొరత తీవ్రమవుతోందని అధికారులు భావిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు కీలక సూచనలు చేశారు. ప్రజలు సొంత వాహనాల వాడకాన్ని తగ్గించి ప్రజారవాణా వ్యవస్థను వినియోగించుకోవాలని, కార్ పూలింగ్ విధానాన్ని, ఎలక్ట్రానిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలని సూచించారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితులు తగ్గుముఖం పట్టేవరకు ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని ప్రధాని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ సూచన మేరకు ఎపి ప్రభుత్వం పొదుపు చర్యలను పాటిస్తుంది. ఇప్పటికే సిఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేశ్, ఇతర మంత్రులు తమ కాన్వాయ్‌లోని వాహనాలను తగ్గించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ పెట్రోలియం ట్రేడర్ల సమాఖ్య కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పొదుపు చర్యలకు తమ వంతు మద్దతుగా నిలిచేందుకు ఎపిపిఎఫ్‌టి >>2

# సిబిఎస్ఇలో త్రిభాషా విధానం

### 26-27 విద్యాసంవత్సరం నుంచే అమలు
### జులై 1 నుంచి 9,10 తరగతుల్లో 3 భాషలు అమలు



**న్యూఢిల్లీ, మే 16 :** దేశవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ స్కూళ్లలో భాషా విధానంలో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయి. రాబోయే 2026 జులై 1 నుంచి 9, 10 తరగతుల విద్యార్థులకు మూడు భాషల విధానాన్ని తప్పనిసరి చేస్తూ సిబిఎస్ఇ అధికారికంగా సర్క్యులర్ జారీ చేసింది. జాతీయ విద్యా విధానం, నేషనల్ కరిక్యులం ఫ్రేమ్‌వర్క్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ సూచనలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు వెల్లడించింది. 2026-27 విద్యా సంవత్సరానికి గానూ ఎన్‌సిఇఆర్‌టి విడుదల చేసిన నూతన సిలబస్‌ను సమీక్షించిన తర్వాతే ఈ మార్పులు చేసినట్లు బోర్డు స్పష్టంచేసింది. ఏప్రిల్‌లోనే విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా జులై నుంచి ఒక పరివర్తన ప్రక్రియ ద్వారా దీనిని అమలు చేయనున్నారు. కొత్త నిబంధన ప్రకారం విద్యార్థులు అభ్యసించే మూడు భాషల్లోకనీసం రెండు భాషలు కచ్చితంగా స్థానిక భారతీయ భాషలై ఉండాలి. ఒకవేళ విద్యార్థులు ఫ్రెంచ్, జర్మన్ వంటి విదేశీ భాషలను చదవాలనుకుంటే మిగిలిన రెండు భాషలు భారతీయ భాషలైనప్పుడు మాత్రమే దానికి అనుమతిఉంటుంది. లేదా విదేశీ భాషను 4వ అదనపు భాషగానూ ఎంచుకోవచ్చు.

విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు గానూ ఈ నూతన విధానంలోని మూడో భాషకు 10వ తరగతిలో బోర్డు పరీక్షఉండదు. స్కూల్ స్థాయిలోనే ఇంటర్నల్ అసెస్‌మెంట్ ద్వారా దీనికి మార్కులు లేదా గ్రేడులు ఇస్తారు. అయితే ఇందులో పాస్ కావడం మాత్రం తప్పనిసరి. మిడిల్ స్టేజ్ (మిడిల్ స్కూల్), సెకండరీ స్టేజ్ చదువుల మధ్య లాంగ్వేజ్ స్కిల్స్, గ్రామర్, రీడింగ్ కాంప్రహెన్షన్ వంటి అంశాలలో 75నుంచి 80 శాతం వరకు పోలికలు ఉంటాయని బోర్డు పేర్కొంది. అందువల్ల ప్రస్తుతానికి 9వ తరగతి విద్యార్థుల కోసం ఎన్‌సిఇఆర్‌టి రూపొందించిన 6వ తరగతి స్థాయి ఆర్3 పాఠ్య పుస్తకాలనే ఉపయోగించనున్నారు. ఈ పుస్తకాలతో పాటు స్థానిక, రాష్ట్ర స్థాయి సాహిత్యానికి సంబంధించిన కథలు, కవితలను కూడా సిలబస్‌కు అదనంగా చేర్చాలని స్కూళ్లను ఆదేశించింది. దీనికి సంబంధించిన పూర్తి గైడ్‌లైన్స్‌ను 2026 జూన్ 15 నాటికి సిబిఎస్ఇ విడుదల చేయనుంది. జులై 1లోపు 19 అధికారిక భారతీయ భాషలకు సంబంధించిన 6వ తరగతి ఆర్3 పాఠ్య పుస్తకాలను బోర్డు అందుబాటులోకి తీసుకురానుంది. తాజా నిర్ణయంతో భారతీయ భాషలను ప్రవేశపెట్టడం వల్ల స్కూళ్లలో అర్హులైన ఉపాధ్యాయుల కొరత ఏర్పడే అవకాశం ఉందని బోర్డు గుర్తించింది. దీని కోసం పాఠశాలలకు కొన్ని కీలకమైన మినహాయింపులు, ప్రత్యామ్నాయ మార్గాలను సూచించింది. ఒకే ప్రాంతంలో ఉన్న వేర్వేరు సిబిఎస్ఇ పాఠశాలలు పరస్పరం టీచర్లను షేర్ చేసుకోవచ్చు డిజిటల్ లేదా >>2

# ఐసెట్‌లో 91.41% ఉత్తీర్ణత

**విజయవాడ,మే 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో నిర్వహించిన ఎపిఐసెట్ 2026ఫలితాలను మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పరీక్షలో మొత్తం 91.41 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. ఎంబిఎ, ఎంసిఎ కోర్సుల్లో ప్రవేశాలకోసం నిర్వహించిన ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ ద్వారా ఫలితాలను చెక్ చేసుకోవచ్చని సూచించారు. ర్యాంకు కార్డుకోసం అధికారిక పోర్టల్‌ను సందర్శించాలి. హోమ్‌పేజీలో కనిపించే డౌన్‌లోడ్ ర్యాంక్ కార్డ్‌పై క్లిక్ చేయాలి. లాగిన్ వివరాలైన రిజిస్ట్రేషన్ నెంబర్, హాల్ టికెట్ నెంబర్ లను ఎంటర్ చేయాలి. సబ్మిట్ బటన్‌ను క్లిక్ చేయాలి. మీ ర్యాంక్‌కార్డ్ స్క్రీన్‌పై కనిపిస్తుంది. దానిని డౌన్‌లోడ్ చేసుకొని భవిష్యత్తు అవసరాల కోసం ప్రింట్ తీసుకోని పెట్టుకోవచ్చు.

# బండి భగీరథ్ అరెస్టు

### హైకోర్టులో మధ్యంతర బెయిలు తిరస్కృతి

2లో



# వెండి దిగుమతులపై కేంద్రం ఆంక్షలు

### ఇక అనుమతులు, లైసెన్స్ తప్పనిసరి

**న్యూఢిల్లీ, మే 16:** బులియన్‌రంగంలో పెరిగిపోతున్న బంగారం, వెండిధరలను కట్టడిచేసేందుకు కేంద్రం ఉపక్రమించింది. బంగారంపై దిగుమతి సుంకాలను భారీగా పెంచిన కేంద్రం వెండిపైనా ఆంక్షలు ప్రకటించింది. కిలో ఒక్కింటికి మూడులక్షలవరకూ పలుకుతున్న వెండి వినియోగం భారీగా పెరుగుతుండటంతో దిగుమతులు కూడా పెరిగాయి. ఫలితంగా డాలర్ చెల్లింపులు పెరిగి రూపాయి విలువలు రికార్డు కనిష్టానికి పడిపోతున్నాయి. తాజాగా డాలర్‌తో చెలామణి భారత్ కరెన్సీ 96 రూపాయలకు పడిపోయిన సంగతి >>2

# పారదర్శకంగా 'శ్రీవాణి' ఆన్‌లైన్

### భక్తుల నుండి వచ్చే సలహాలు, సూచనలమేరకు టిసిఎస్ సాఫ్ట్‌వేర్ మార్పు
### శ్రీవాణి టికెట్లు, ఐటీ వ్యవస్థపై వస్తున్న ఆరోపణలు పూర్తిగా సత్య దూరం:టిటిడి

**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** 2019 లో టిటిడిలో తీసుకొచ్చిన సాఫ్ట్ వేర్‌నే ఇప్పటికీ వినియోగంలో ఉంచి ఎప్పటికప్పుడు భక్తుల నుండి వచ్చే సలహాలు, సూచనల మేరకు కాలానుగుణంగా టిసిఎస్ ద్వారా సాఫ్ట్ వేర్‌ను మార్పు చేయడం జరుగు తోందని టిటిడి ప్రకటనలో పేర్కొంది. శ్రీవాణి టిక్కెట్లు జారీలో ఎప్పటికప్పుడు కాలాను గుణంగా టిసిఎస్ ద్వారా సాఫ్ట్ వేర్‌ను మార్పు చేయడం జరుగుతోంది. భక్తులకు టిటిడి వ్యవస్థీకృతంగా, పారదర్శకంగా శ్రీవాణి ఆన్ లైన్ విధానాన్ని అమలు చేయడం జరుగుతోందని వెల్లడించింది. భక్తుల విజ్ఞప్తి మేరకు ఆఫ్ లైన్ ద్వారా తిరుమలలో ఏరోజుకారోజు జారీ చేసే విధానాన్ని మార్పు చేయడం జరిగింది. మార్పు చేసిన ఈ విధానంలో ముందు ఎవరైతే సాఫ్ట్ వేర్ అప్లికేషన్ యాక్సెస్ చేస్తారో వారికే టికెట్ వచ్చే విధంగా సాఫ్ట్ వేర్ తయారు చేయడమైనది. రోజుకి వేల సంఖ్యలో టిక్కెట్లు పొందడానికి భక్తులు ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల మొదటి ఒకటిన్నర నిమిషంలోపే ముందు వచ్చిన వారికి ముందు ఇచ్చే విధానంలో లాక్ చేయడం జరుగుతోంది. తదుపరి పేమెంట్ గేట్ వేలో విజయవంతంగా డబ్బులు చెల్లించినవారికి టికెట్లు జారీ చేయడం జరుగుతోంది. ఏదైనా కారణం వల్ల డబ్బులు చెల్లింపులు జరగకపోతే ఆ టికెట్లను తిరిగి పూల్‌లోకి తీసుకురావడం జరుగుతోంది. ఈ ప్రకియ ఐఆర్‌సిటిసి, ప్రభుత్వ ఇతర అడ్వాన్స్ బుకింగ్ సర్వీసుల్లో ప్రవేశపెట్టబడి ఉన్నది. ఈ విధానంలో మానవ ప్రమేయం పూర్తిగా తీసివేయడం జరిగింది. సిస్టమ్ ఆటోమేటిక్‌గా పని చేయడం జరుగుతుంది. పది నిమిషాల తర్వాత టిక్కెట్లు జారీ చేయడం వాస్తవమే. పేమెంట్ గేట్ వే వద్ద చెల్లింపు సమయంలో >>2

## మంత్రులకు శాఖలు కేటాయించిన తమిళ సిఎం విజయ్

### హోం, మహిళా శిశు సంక్షేమం, రెవెన్యూ సిఎం వద్దనే..

9లో



# ఎక్సైజ్ శాఖలో వినూత్న మార్పులు

### అవినీతికి తావు లేకుండా కలెక్టర్ల ఆధ్వర్యంలో షాపుల కేటాయింపు
### ఎన్నికల హామీ మేరకు కల్లుగీత కార్మికులకు 10శాతం షాపులు

**విజయవాడ,మే 16, ప్రభాతవార్త ప్రతినిధి:** రెండేళ్ల క్రితం ఎపిలో మద్యం విధానం అంటే భయం. అనుమానం... అసంతృప్తి.... దోపిడీ అనే భావన ఉండేదని ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. అదే ఎక్సైజ్ శాఖలో పారదర్శకత, నాణ్యత, టెక్నాలజీకి పెద్దపీట వేస్తూ... ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ అనేక సంస్కరణలతో ఎక్సైజ్ శాఖ గాడిలో పడిందన్నారు. దగ్గరదగ్గర రెండేళ్ల ఎక్సైజ్ శాఖలో చోటు చేసుకున్న మార్పులు, సంస్కరణలపై మంత్రి రవీంద్ర ఒక ప్రకటన విడుదల చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన వెంటనే సంస్కరణలు తీసుకురావాలని భావించిన శాఖల్లో ఎక్సైజ్ శాఖ ప్రధానంగాఉంది. దీంతో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎక్సైజ్ శాఖ ప్రక్షాళనపై సిఎం చంద్రబాబు ఫోకస్ పెట్టారు. ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. ఆ దిశగా ప్రభుత్వం, ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకుంది. ఎస్‌యుబిని రద్దు చేసి ఎక్సైజ్ శాఖ మొత్తాన్ని ఏకీకృతం చేసింది. ఎక్సైజ్ శాఖలో చోటుచేసుకున్న మద్యం కుంభకోణంపై శ్వేత పత్రాన్ని ముఖ్యమంత్రి విడుదల చేశారు. గతంలో అమలు చేసిన ఆన్ లైన్ ఆర్డర్ ఫర్ సప్లై విధానాన్ని ఎక్సైజ్ శాఖ తీసుకొచ్చింది. ఐజీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో సిట్‌ఏర్పాటు చేసి అక్రమాలపై ప్రభుత్వం విచారణకు ఆదేశాలిచ్చింది. నూతన మద్యంపాలసీ (2024-2026) ప్రకటించి లాటరీ ద్వారా ప్రైవేటు వ్యక్తులకు మద్యం షాపులు కేటాయించారు. పారదర్శకమైన విధానాల ఫలితంగా దాదాపు 90 వేల దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుల రూపంలో ప్రభుత్వానికి రూ.1800 కోట్ల ఆదాయం సమకూరింది. 10 శాతం మేర షాపులు అంటే... 354 దుకాణాలను కల్లుగీత కార్మికులకు కేటాయించారు. గత ప్రభుత్వ హయాంలో ఎఆర్ఇటి పేరుతో ప్రజలపై >>2

17-05pg2exHMNWJQE 2_17-05pg2exHMNWJQE.qxd 17/May/26 12:10 AM Page 1





శనివారం నరసన్నపేట తామ్రపల్లి స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో హెల్మెట్ ధరించి బుల్లెట్ వాహనం అధిరోహించిన సిఎం చంద్రబాబు

# బండి భగీరథ్ అరెస్టు

## హైకోర్టులో మధ్యంతర బెయిలు తిరస్కృతి

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** ఫోక్సో కేసులో నిందితుడుగా వున్న బండి భగీరథ్‌ను నాటకీయ పరిణామాల సైబరాబాద్ పోలీసులు శని వారం రాత్రి అరెస్టు చేశారు. శివార్లలోని హిమాయత్‌సాగర్ వద్ద గల పోలీసు అకాడమి సమీపంలో భగీరథ్ వున్న ప్రాంతంపై ఈ కేసును వి చారిస్తున్న సిట్ పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. శుక్రవారం అర్ధరాత్రి హైకోర్టులో మధ్యంతర బెయిల్ పిటిషన్ తిరస్కరణకు గురవడం, వెను వెంటనే పోలీసులు లుకవుట్ నోటీసులు జారీ చేసిన దరిమిలా శనివారం ఉదయం నుంచి కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. హైకోర్టులో మధ్యంతర బెయిల్ లభించకపోవడంతో శనివారం ఉదయమే భగీరథ్ పోలీసులకు లొంగిపోతాడని ప్రచారం జరిగినా అలా జరగలేదు. పోలీసు ు కూడా మధ్యాహ్నం వరకు వేచిచూసి ఆ తరువాత లుకవుట్ నోటీసులు జారీచేసి భగీరథ్ దేశం విడిచి పారికోకుండా విమానాశ్రయాలను అప్రమత్తం చేశారు. ఇదే సమయంలో అతన్ని అరెస్టు చేసేందుకు ఐదు ప్రత్యేక బృందాలను రంగంలో దించారు. పోలీసు బృందాలు హైదరాబాద్, ఢిల్లీ, కరీంనగర్‌లో బండి సంజయ్ నివాసాల్లో సోదాలు చేబట్టిన తరువాత రాత్రి ఎనిమిది గంటల సమయంలో భగీరథ్‌ను పోలీసు అకాడమి వద్ద అరెస్టు చేశారు. అనంతరం భగీరథ్‌ను పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్‌కు రాత్రి తొమ్మిది గంటల సమయంలో భద్రత మధ్య తీసుకువచ్చారు. అయితే భగీరథ్ చట్టంపై గౌరవంతో తానే లొంగిపోయాడని అతని తండ్రి కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. కాగా అర్ధరాత్రి సమయంలో పోలీసులు భగీరథ్‌ను న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచి జుడిషియల్ రిమాండుకు తరలించారు.

మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడుగా వున్న బండి భగీరథ్‌ను ఎట్టకేలకు పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల ఎనిమిదవ తేదీన 17 ఏళ్ల బాలిక ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్‌లో భగీరథ్‌పై ఫోక్సో కేసు నమోదవడం తెలిసిందే. ఈ కేసు నమోదు తరువాత భగీరథ్ పరారీలో వుండడంతో పాటు బాలికతో పాటు ఆమె తల్లిదండ్రులపై కరీంనగర్‌లో బ్లాక్ మెయిల్ కింద ఫిర్యాదు చేయగా వారిపై అక్కడ కేసు నమోదయ్యింది. అయితే పేట్ బషీరాబాద్‌లో భగీరథ్‌పై నమోదైన ఫోక్సో కేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపడంతో పాటు రా జకీయంగా దుమారం రేగడంతో దీని విచారణకు సర్కారు సిట్ ఏర్పాటు చేసింది. సిట్ అధిపతిగా మహిళా డిసిపిని నియమించారు. దీని తరు వాత ఈ కేసు విచారణ వేగం పుంజుకుని భగీరథ్‌ను విచారణకు రావాలని నోటీసులు జారీ చేశారు. అయితే భగీరథ్ విచారణకు రాకుండా హై కోర్టులో కేసును కొట్టి వేయాలని, మధ్యంతర బెయిల్ ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశాడు. విచారణకు హాజరయ్యేందుకు గడువు కావాలని పోలీసులను కోరాడు. హైకోర్టులో జరిగిన మధ్యంతర బెయిల్ పిటిషన్ శుక్రవారం అర్ధరాత్రి సమయంలో విచారణ తిరస్కరణకు గురవడంతో భగీరథ్‌ను అరెస్టు చేయాలని సిట్ పోలీసులు నిర్ణయించారు. దీని తరువాత శనివారం ఉదయం నుంచి వేగంగా పరిణామాలు చోటుచేసుకున్నాయి. మొదట భగీరథ్ దేశం వదిలి పారిపోకుండా లుకవుట్ నోటీసులు జారీ చేయడంతో పాటు విమానాశ్రయాలలో నిఘా పెంచారు. మరోవైపు భగీరథ్‌ను అరెస్టు చేసేందుకు ఐదు ప్రత్యేక బృందాలను రంగంలో దింపారు. ఈ ప్రత్యేక బృందాల పోలీసులు వెంటనే రంగంలో దిగి బంజారాహి ల్స్‌లోని బండి సంజయ్ నివాసంతో పాటు ఢిల్లీ, కరీంనగర్‌లలోని ఆయన ఇళ్లలోనూ సోదాలు జరిపారు. గడచిన కొన్ని రోజులుగా భగీరథ్ సన్నిహితంగా వున్న వారి వివరాలు సేకరించిన పోలీసులు అందులో కొందరిని అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో పాటు భగీరథ్ సెల్‌ఫోన్‌తో పాటు కుటుంబ సభ్యుల ఫోన్‌ల ట్రాకింగ్ ద్వారా ప క్కా సమాచారం సేకరించిన పోలీసులు దాని ఆధారంగా విచారణ చేబట్టారు.

# పెట్రోలు విక్రయాలు 16 గంటలే..

>> ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెట్రోల్, డీజిల్ బంకుల నిర్వహణ సమయాలను ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే పరిమితం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అత్యవసర సేవల వాహనాలకు (అంబులెన్సులు, పోలీస్ వాహనాలు మొదలైనవి) మాత్రం ఎల్లప్పుడూ ఇంధనం అందుబాటులో ఉంచుతామని సమాఖ్య స్పష్టం చేసింది. సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రవి గోపాలకృష్ణ నేతృత్వంలోని ప్రతినిధి బృందం పౌరసరఫరాల శాఖ కమిషనర్‌ను కలిసి ఈమేరకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం నుంచి ఆమోదం లభిస్తే ఇక నుంచి ఏపిలో పెట్రోల్ బంకులు ఉదయం 6గంటల నుంచి రాత్రి 10గంటల వరకు మాత్రమే అందుబాటులో ఉండనున్నాయి.

## ఎస్ఆర్ఎం వర్సిటీలో ఘరానా మోసం

**విజయవాడ,మే 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్ఆర్ఎం వర్సిటీ(మంగళగిరి)లో ఘరానా మోసం చోటుచేసుకుంది. వెబ్ఎక్స్ స్టార్టప్ కంపెనీలో ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి విద్యార్థుల నుంచి రూ.కోటిన్నర వరకూ మోసగాళ్లు వసూలు చేశారు. డబ్బు వసూలు చేసిన వారు కడపకు చెందిన విజయనరసింహ, విశాఖకు చెందిన వరుణ్‌లుగా పోలీసులు గుర్తించారు. విజయనరసింహ, వరుణ్‌పై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా విషయం వెలుగులోకి వచ్చింది. నిందితులపై పోలీసులు కేసు నమోదు చేసారు.

## ప్రభుత్వాసుపత్రిలో తొలగించిన కాలును లాక్కెళ్లిన కుక్క

### ఘటనపై అధికారులకు సంజాయిషీ నోటీసులు జారీ

**విజయవాడ, మే 16,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో తొలగించిన కాలును కుక్క లాక్కెళ్లిన ఘటనపై ప్రభుత్వం సీరియస్ అయింది. దీన్ని సీరియస్‌గా పరిగణించిన ప్రభుత్వం పర్యవేక్షణ లోపం కింద ఆర్ఎంవోతో సహా ఆస్పత్రి సూపరింటెండెంట్‌లకు షోకాజ్ నోటీసులను జారీ చేసింది. వ్యర్థాల తరలింపు ప్రైవేటు సంస్థకు అప్పగిస్తూ నోటీసు జారీ చేయడం గమనార్హం. అంతేకాకుండా ఆస్పత్రిలో పని చేస్తున్న శానిటేషన్ ఉద్యోగిని విధులనుంచి అధికారులు తప్పించారు. మొత్తం ఘటనలో క్రియాశీలక బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎపి వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ డీఎంవోకు ఆదేశాలు జారీ చేసారు.

## రాష్ట్రంలో పార్టీ ఆఫీసుల భూముల లీజు పెంపు...

**విజయవాడ మే 16 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జాతీయ, గుర్తింపు పొందిన ప్రాంతీయ రాజకీయ పార్టీల కార్యాలయాల భూముల లీజుపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ భూముల లీజు కాలపరిమితిని 33 ఏళ్ల నుండి 66 ఏళ్లకు పొడిగిస్తూ గత జీవోలో సవరణలు చేసింది. ఈ నిబంధనలు గతేడాది నవంబర్ 13 నుంచే అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. ఇందులో భాగంగానే కర్నూలు జిల్లా కేంద్రంలో టిడిపి పార్టీ ఆఫీసు నిర్మాణానికి 1.5 ఎకరాల భూమిని లీజుకు ఇస్తూ రెవెన్యూశాఖ తాజాగా జీవో జారీ చేసింది.

# కొవ్వూరు బ్రిడ్జిపై ఘోర ప్రమాదం

>> ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి రూరల్ సిఐ చైతన్యకృష్ణ, ఇంద్రపాలెం ఎస్సై వీరబాబు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు సందీప్ ఘటనా స్థలానికి చేరుకుని బాధితులను ఓదార్చారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తీవ్ర గాయాలు పాలైన పాలిక నాగమణి, మట్టపర్తి అరుణ్ కుమారిలను కూడా వారు పరామర్శించారు. స్థానిక ఎమ్మెల్యే నానాజీ హుటాహుటిన కాకినాడ జనరల్ హాస్పిటల్‌లోని మార్చురి వద్ద కుటుంబ సభ్యులను పలకరించి ఓదార్చారు. అంత్యక్రియలు నిమిత్తం మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ఎమ్మెల్యే నానాజీ అందజేశారు. ప్రభుత్వపరంగా మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సహాయం కూడా అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారికి భరోసానిచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని హాస్పిటల్ వైద్యులను ఎమ్మెల్యే నానాజీ ఆదేశించారు. సంఘటన వివరాలను జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు సమాచారం ఇచ్చిన వెంటనే మృతుల కుటుంబాల ఒక్కొక్కరికి రెండు లక్షలు చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించినట్లు రూరల్ ఎమ్మెల్యే నానాజీ తెలిపారు.

## సిబిఎస్ఇలో త్రిభాషా విధానం

>> ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ మిశ్రమ పద్ధతుల్లో క్లాసులు నిర్వహించవచ్చు. రిటైర్ అయిన లాంగ్వేజ్ టీచర్లను తిరిగి నియమించుకోవడానికి లేదా ఆయా భాషల్లో పీజీ పూర్తిచేసిన అర్హులైన అభ్యర్థులను పార్ట్ టైమ్‌గా నియమించుకోవడానికి స్కూళ్లకు అనుమతి ఉంటుంది. పాఠశాలలన్నీ తాము ఆఫర్ చేయబోయే మూడో భాష వివరాలను 2026 జూన్ 30లోగా సిబిఎస్ఇ ఒయాసిస్ పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలని బోర్డు ఆదేశాలు జారీ చేసింది.

### వారం - వర్జ్యం

17-05-2026, ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
అధిక జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, రోహిణి కార్తె
పాడ్యమి రా.9.41
కృత్తిక మ.2.32
వర్జ్యం : తె.4.33-తె.5.57
దు.సా.4.44-సా.5.36
రాహుకాలం - సా.4.30-6.00

### వార్తాఫలం

**మేషం:** వృక్తి గత పురోభివృద్ధి బాగుంటుంది. అంతర్గత శత్రువులను మాత్రం గుర్తించలేరు. విలువైన సమాచారం అందుకొంటారు.

**వృషభం:** స్థిరాస్తులకు సంబంధించిన వ్యవహారాలలో మధ్యవర్తులను ఆశ్రయించడం వలన లబ్ధిని పొందుతారు.

**మిథునం:** ఈరోజు స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలను నిర్వహిస్తారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం:** క్రీడలవట్ల ఆనక్తిని కనబరుస్తారు. రాజకీయ రంగంలోని వారితో పరిచయాలు ఏర్పడుతాయి.

**సింహం:** ఆరంభ శూరత్వాన్ని కలిగి ఉంటారు. ఎక్కువగా ఊహలో కాలంలో విహరిస్తారు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి.

**కన్య:** వాస్తవ పరిస్థితులకు, మీ అంచనాలకు పొంతన ఉండదు. మీకు రావలసిన ఋణాలు మంజూరవుతాయి. వ్యాపారాలు అభివృద్ధి.

**తుల :** ఆహార, ఆరోగ్యపరమైన జాగ్రత్తలను కూడా వహించవలసి ఉంటుంది. స్వల్ప ధనలాభం పొందుతారు. వస్త్రలాభం.

**వృశ్చికం:** మీకు ప్రత్యక్షంగానీ, పరోక్షంగా గానీ ఉపకరించే ఒక లేఖ చేరవలసిన చోటుకు చేరుతుంది. కొత్తపరిచయాలు.

**ధనుస్సు:** శుభకార్య సంబంధిత వ్యవహారాలు సానుకూల పడతాయి. అర్థం లేని వివాదాలు చోటు చేసుకుంటాయి. ఆరోగ్యం జాగ్రత్త.

**మకరం:** ఒక సమస్య తీరితే మరో సమస్యను పరిష్కరించుకోవలసి వస్తుంది. పత్తిడికి లోనవుతారు. భూములు కొనుగోలు.

**కుంభం:** ప్రత్యర్థి వర్గం బలపడుతున్నట్లుగా భావిస్తారు. వారిని ఎదుర్కొనటానికి కావలసిన వ్యూహాలను అవలంభిస్తారు.

**మీనం:** ఆత్మీయ వర్గంతో చేసే చర్చలు ఆహ్లాదభరితంగా సాగుతాయి. పరపతి పెంపొందిస్తారు. పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఇక ఉత్తరాంధ్రకే వలసలు

>> జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. పిల్లలే సంపద అని పిలుపునిస్తున్నాను. అందుకే మూడు, నాలుగో సంతానానికి ప్రోత్సాహకం అందించేలా నిర్ణయం తీసుకుంటున్నాం. మూడో సంతానానికి 30 వేలు, నాలుగో సంతానానికి 40 వేలు ప్రోత్సాహకంఇస్తాం. అంగన్వాడీలను బలోపేతం చేస్తున్నాం. తల్లికి వందనం కింద రూ. 15 వేలు ఆర్థిక సాయం చేస్తున్నాం. రీ సర్వే ద్వారా భూముల రికార్డులు ప్రక్షాళన చేస్తున్నాం. ఎవరూ ట్యాంపరింగ్ చేసే అవకాశం లేకుండా ఆధునిక టెక్నాలజీని వినియోగించి పట్టదారు పాస్ పుస్తకాలను ముద్రించిఅందిస్తున్నాం. 2027 మార్చినాటికి రాష్ట్రంలో ఎక్కడా భూ తగాదాలు లేకుండా చేసే బాధ్యత తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**సగర్వంగా స్వచ్ఛత వైపు అడుగులు :**

"17 నెలలుగా మనం స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించుకుంటున్నాం. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేస్తున్నాం. పరిసరాలు, పరిశుభ్రత విషయంలో మార్పు కనిపిస్తోంది. మన ఆలోచనలు స్వచ్ఛంగా ఉంటే మన అలవాట్లు మారుతాయి. అలవాట్లు మారితే సమాజం మారుతుంది. సమాజం మారితేనే స్వచ్ఛాంధ్ర సాకారం అవుతుంది. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రస్తుతం మన తలసరి ఆదాయం రూ.3 లక్షలు. దీన్ని రాబోయే 22 ఏళ్లలో రూ. 54 లక్షలు చేయాలనే దిశగా ముందుకెళ్తున్నాం. పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు పీ4 తీసుకొచ్చాం. పైన ఉండే 10 శాతం మంది కింద ఉండే 20 శాతం మందిని ఆర్థికంగా పైకి తీసుకు రావాలి. 2047 నాటికి మనదేశం ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తుంది. ఆదిశగా ప్రధాని మోడీ ముందుకెళ్తున్నారని" సీఎం చంద్రబాబు అన్నారు.

**జూన్ నాటికి 100 శాతం చెత్త శుభ్రం :**

'ప్రజా ప్రభుత్వం వచ్చాక 86 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్ క్లియర్ చేశాం. ఈ 23 నెలల్లో 121 లక్షల టన్నుల చెత్త తొలగించాం. జూన్ కల్లా వందశాతం పూర్తవుతుంది. డోర్ టు డోర్ కలెక్షన్ ద్వారా ప్రతీ రోజూ పట్టణాల్లో 7,527 టన్నులు, గ్రామాల్లో 1,430 టన్నుల చెత్తను సేకరిస్తున్నాం. రూ.1,254 కోట్లతో 6 వేస్ట్ టూ ఎనర్జీ ప్రాజెక్టులు 6 సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. చెత్త ప్రాసెసింగ్ కోసం రూ.603 కోట్లతో 107 ఇంటిగ్రేటెడ్ ప్లాంట్లు సిద్ధం చేస్తున్నాం. ఇవి అక్టోబర్ నాటికి అందుబాటులోకి వస్తే డంపింగ్ యార్డ్ అనేదే ఉండదు. నెట్ జీరో క్యాంపస్ లో భాగంగా హాస్టళ్ల నుంచి వ్యర్థాలు లేకుండా ప్రణాళిక చేశాం, ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి, కిచెన్ గార్డెన్స్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, కంపోస్టింగ్, వాటర్ టెస్ట్ కిట్స్, ముస్తాబు వంటివి అమలుచేస్తున్నాం. ప్రతీనెలా 10,20 తేదీల్లో ఈవ్యర్థాలు సేకరిస్తున్నాం. చెత్త సేకరణకు 200 ఇ-ఆటోలు వినియోగిస్తున్నాం. ఈ నెలాఖరు కల్లా కొత్తగా 5,000 పుష్ కార్ట్స్, 12,000 ట్రై సైకిళ్లు తెస్తాం. రాష్ట్రంలో ప్రస్తుతం 31.33 శాతం గ్రీన్ కవర్ ఉంది. 2030 నాటికి 37 శాతానికి, 2047 కల్లా 50 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 633 స్వచ్ఛ రథాలతో రోజుకు 125 టన్నుల పొడి చెత్త సేకరిస్తున్నాం. ఇప్పటికి 47 లక్షల కేజీల చెత్తను సేకరించి రూ.8 కోట్ల విలువైన నిత్యావసరాలు ఇచ్చారు. కొత్తగా గ్రీన్ షాప్స్‌ను ప్రారంభించాం. ప్రజలే అక్కడికి వెళ్లి ప్లాస్టిక్, ఐరన్ వంటి వ్యర్థాలను ఇచ్చి వస్తువులు పొందవచ్చు. వావ్ పేరుతో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. నెల్లూరు, అనకాపల్లి, చిత్తూరులలో సర్క్యులర్ ఎకానమీ పార్కులు నిర్మిస్తున్నాం. నేటి నుంచి 50 ప్లాస్టిక్ వ్యర్థ యూనిట్లు వస్తుండగా మరో 210 యూనిట్లు జూన్‌కి అందుబాటులోకి తెస్తామని" ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**రాష్ట్రానికి మరిన్ని అవార్డులు రావాలి :**

'మన ఇల్లే కాదు. చుట్టూ ఉన్న పరిసరాలు, మన రహదారులను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. గతంలో నేను పాదయాత్ర చేసినప్పుడు గ్రామాలు, పట్టణాల్లో ఊరి చివర్లో ఎక్కడ చూసినా చెత్తాచెదారం కనిపించేది. అప్పుడే రహదారులను పరిశుభ్రంగా మార్చాలని నిర్ణయించుకున్నాను. అందుకే స్వచ్ఛపథం పేరిట ఇప్పుడు కార్యక్రమం చేపడుతున్నాం. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో మురుగునీరు వ్యర్థాలు పొంగిపొర్లకుండా మ్యాజిక్ డ్రైన్లను నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను కూడా మనం వాడకుండా నిషేధం విధించుకోవాల్సిన అవసరం ఉంది. అత్యుత్తమ విధానాలను అనుసరించటం ద్వారా రాష్ట్రంలోని పంచాయితీలకు జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయి. కందులవారి పల్లె, చిత్తూరు జిల్లా, కాణిపాకం ఇలా వేర్వేరు పంచాయితీలు అత్యుత్తమ పనితీరు కనబరచడం ప్రభుత్వం చేస్తోన్న కృషికి దక్కిన ఫలితంగా భావిస్తున్నాను. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ నిర్వహించే ఈ శాఖలో జాతీయ స్థాయిలో 8 అవార్డులు వచ్చాయి. మరిన్ని అవార్డులను రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణాలు దక్కించు కోవాలని కోరుతున్నాను. ఇవాల్టి నుంచి ఆపరేషన్ క్లీన్ స్వీప్ రాష్ట్రంలో ప్రారంభం అవుతుంది. నెలరోజు పాటు ఈ ప్రత్యేక డ్రైవ్ చేపడతాం. నాలుగు వారాల పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలి. మున్సిపాలిటీలు కూడా స్వచ్ఛతా అవార్డులు దక్కించుకుంటాయని ఆకాంక్షిస్తున్నానని' ముఖ్యమంత్రి తెలిపారు.

**ప్రధాని సూచనలు పాటిద్దాం :**

'యుద్ధ ప్రభావం కారణంగా ప్రధాని మోడీ చేసిన సూచనలను బాధ్యత గల పౌరులుగా అందరం పాటించి దేశానికి సహకరిద్దాం. వర్క్ ఫ్రం హోం అలవాటు చేసుకుని వీలైనంతవరకూ ఇంట్లో నుంచే పనిచేద్దాం. బంగారం కొనడం తగ్గిద్దాం. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌లోనే ప్రయాణిద్దాం. వంట నూనెల వాడకం తగ్గిద్దాం. ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిద్దాం. మేడిన్ ఆంధ్రా, మేడిన్ ఇండియా బ్రాండ్లను కొనుగోలు చేద్దాం. టూరిజం కోసం విదేశీ పర్యటనల కంటే ఏపీలోని పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలి" అని ముఖ్యమంత్రి ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా పర్యటనలో పొదుపు చర్యల్లో భాగంగా సిఎం నాలుగు వాహనాల కాన్వాయ్‌లో మాత్రమే ప్రయాణించారు. శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట నియోజకవర్గ అభివృద్ధి నివేదికను సిఎం చంద్రబాబు ప్రజలకు చదివి వినిపించారు. వివిధ శాఖల పనితీరును ప్రజలకు వివరించారు. నియోజకవర్గ పరిధిలోని రాజులచెరువు ఆధునీకరణకు నిధులు మంజూరు చేస్తామని, ఎన్ హెచ్ 5 నుంచి నరసన్నపేట పట్టణ పరిధిలో రూ. 15 కోట్లు వ్యయంతో రహదారి నిర్మాణం చేపడతామని, కింజరాపు ఎర్రన్నాయుడు చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేస్తామని, శ్రీముఖ లింగం ఆలయ ఉత్సవాలను ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతరం ప్రజా వేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను సిఎం తిలకించారు. అక్కడ సీతంపేట ఐటిడిఎ ఆధ్వర్యంలో గిరిజనులు ప్రత్యేకంగా తయారు చేసిన సవర ఆర్ట్ ఓవర్ కోటు ను ముఖ్యమంత్రి ధరించారు. పోలీసులు ఏర్పాటు చేసిన హెల్మెట్ బ్యాంక్‌ను చూసి సిఎం అభినందించారు. హెల్మెట్ ధరించి అక్కడే ఉన్న బుల్లెట్ వాహనం అధిరోహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



శనివారం నెదర్లాండ్స్‌లోని హేగ్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోడీ

# ఎక్సైజ్ శాఖలో వినూత్న మార్పులు

>> భారం మోపారు. గతంలో మద్యం షాపుల్లో డిజిటల్ లావాదేవీలు 0.6 శాతం మాత్రమే ఉంటే ప్రస్తుతం 45శాతానికి చేర్చడం ద్వారా పారదర్శకతకు అత్యధిక ప్రాధాన్యమిచ్చింది ఎక్సైజ్ శాఖ.

**అందుబాటులోకి ప్రీమియం బ్రాండ్లు**

అన్ని బ్రాండ్లకు పారదర్శకంగా అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా టెండర్ కమిటీ ఏర్పాటు చేశారు. ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఎక్సైజ్ శాఖ అవకాశం కల్పిస్తోంది. అంతర్జాతీయ బ్రాండ్లను కూడా అందుబాటులోకి తెచ్చే లక్షంతో రాష్ట్ర వ్యాప్తంగా 11 ప్రీమియం స్టోర్‌లను ఏర్పాటు చేసింది ఎక్సైజ్ శాఖ. నాటు సారా, కల్తీ మద్యం వైపు ఎవరూ వెళ్లకుండా చేయడం లక్ష్యంగా రూ.99 బ్రాండ్ అందుబాటులోకి వచ్చింది. కూటమి ప్రభుత్వ హయాంలో పారదర్శకమైన విధానం అమలు చేయడం, జాతీయ, అంతర్జాతీయ, ప్రీమియం బ్రాండ్లు అందుబాటులోకి తీసుకురావడం, పొరుగు రాష్ట్రాలతో సమానంగా ధరలు ఉండడంతో అక్రమ రవాణా దాదాపు నిలిచిపోయిందనే చెప్పాలి. ఫలితంగా 2024-25లో రూ.28,846 కోట్లు, 2025-26లో రూ.29,042 కోట్ల మేర ఎక్సైజ్ రెవెన్యూ వచ్చింది. మద్యం షాపుల నుండి బార్‌లకు మద్యం అక్రమ రవాణా నివారించేలా బార్‌లలో కూడా ఎమ్మార్పీ విధానాన్ని అవలంభించేలా చర్యలు తీసుకుంది కూటమి ప్రభుత్వం. డిస్టిలరీల నుంచి షాపుల వరకు ప్రతి మద్యం బాటిల్ ట్రాక్ అండ్ ట్రేస్ విధానంలో పర్యవేక్షించేలా ఎక్సైజ్ శాఖ జాగ్రత్తలు తీసుకుంది.

**13 రకాల పరీక్షలు... 30 వేల శాంపిళ్ల టెస్టులు..**

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి మద్యం బ్యాచ్‌ను 13 రకాలైన పరీక్షలు నిర్వహించిన అనంతరమే మార్కెట్లోకి వెళ్లేలా ఎక్సైజ్ అధికారులు చర్యలు చేపట్టారు. అందుకోసం విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, చిత్తూరు, కర్నూలులో అత్యాధునిక ల్యాబరేటరీలను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. గతంలో ఏటా సగటున 14 వేల పరీక్షలు మాత్రమే నిర్వహిస్తే, ప్రస్తుతం ప్రతి నెల సగటున 30 వేల పరీక్షలు చేస్తూ నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకుంటోంది. గంజాయి నిర్మూలన కోసం ఈగిల్ టీమ్స్ ఏర్పాటు చేయడం... మద్యం ఆదాయంలో 2 శాతం బడ్జెట్ ఈగిల్ వ్యవస్థకు కేటాయించడం వంటి చర్యలు ఎక్సైజ్ శాఖ చేపడుతోంది. ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా మద్యం వినియోగ దారులు ఎవరైనా, ఎక్కడైనా బాటిళ్లను స్కాన్ చేసే అవకాశం కల్పించారు. మద్యం బాటిళ్ల తయారీ నుంచి షాపుకు వచ్చే వరకు ప్రతి సమాచారం తెలుసుకునే వెసులుబాటును ఎక్సైజ్ శాఖ కల్పించింది. ఎక్సైజ్ ఐ యాప్ ద్వారా మద్యం షాపుల్లోని సిసి కెమెరాలన్నింటినీ అనుసంధానించి ఏ షాపును ఎప్పుడు తెరుస్తున్నారు, ఎప్పుడు మూస్తున్నారోననే అంశంపై నిరంతరం మానిటర్ చేస్తున్నారు.

# వెండి దిగుమతులపై కేంద్రం ఆంక్షలు

>> తెలిసిందే. పరిస్థితిని సమీక్షించిన కేంద్రం ముందు దిగుమతులను కట్టడిచేసేందుకు ఉపక్రమించి వెండి దిగుమతులపై కేంద్రం కఠిన ఆంక్షలు విధించింది. విదేశీ వాణిజ్యం డైరెక్టరేట్ జనరల్ నోటిఫికేషన్ ప్రకారం, కేంద్ర ప్రభుత్వం వెండి బార్ల దిగుమతులపై కఠిన నిబంధనలు అమలు చేసింది. ఇప్పటివరకూ స్వేచ్ఛా కేటగిరీలో ఉన్న కీలక వెండి దిగుమతులను ఇప్పుడు ఆంక్షల జాబితాలోకి మార్చింది. సవరించిన విధానం ప్రకారం, 99.9 శాతం లేదా అంతకంటే ఎక్కువ శుద్ధి కలిగిన వెండి బార్లు, అలాగే కొన్ని ప్రత్యేక హెచ్ఎస్ కోడ్‌ల కింద వచ్చే ఇతర వెండి బార్ల దిగుమతులకు ఇకపై ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి కానున్నాయి. గతంలో ఇవి నిబంధనలకు లోబడి స్వేచ్ఛగా దిగుమతి చేసుకునే అవకాశం ఉండేది. శనివారం విడుదల చేసిన నోటిఫికేషన్ ద్వారా ఈ మార్పులను అధికారికంగా ప్రకటించారు. ఐటిసి హెచ్ఎస్ కోడ్‌లు 71069221 మరియు 71069229 కింద వచ్చే వస్తువుల దిగుమతి విధానాన్ని'స్వేచ్ఛా' కేటగిరీ నుంచి 'ఆంక్షల' కేటగిరీకి మార్చినట్లు పేర్కొన్నారు. డీజీఎఫ్‌టీఈ ప్రకారం, సెమీ మాన్యుఫాక్చర్డ్ కేటగిరీలోని 99.9 శాతం లేదా అంతకంటే ఎక్కువ వెండి కలిగిన బార్లు మరియు ఇతర కేటగిరీల వెండి బార్లు రెండింటినీ ఇకపై పరిమిత దిగుమతుల జాబితాలో చేర్చారు. ఈ దిగుమతుల జాబితా వెండి ఉత్పత్తులు ఐటిసి హెచ్ఎస్ కోడ్‌లు 71069221 మరియు 71069229 కింద వచ్చే వస్తువుల దిగుమతి విధానాన్ని స్వేచ్ఛా కేటగిరీనుంచి ఆంక్షలతో కూడిన దిగుమతుల కేటగిరీలోకి చేర్చామని విదేశీ వాణిజ్య డైరెక్టరేట్‌జనరల్ (డిజిఎఫ్‌టి) ప్రకటించింది. ఇటీవల విలువైన లోహాల దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ వారంలోనే అడ్వాన్స్ ఆథరైజేషన్ పథకం కింద బంగారం దిగుమతులను ఒక్క లైసెన్సుకు 100 కిలోలకే పరిమితం చేసింది. అలాగే ఆభరణాల ఎగుమతిదారులపై అనుసరణ నిబంధనలను మరింత కఠినతరం చేసింది. ప్రపంచంలోనే వెండి వినియోగంలో భారత్ అగ్రస్థానంలో ఉండగా, విలువైన లోహాల దిగుమతుల్లో కూడా భారతదేశం ప్రముఖ దేశంగా కొనసాగుతోంది. ఇటీవలి కాలంలో చిప్స్ పరిశ్రమల్లోను, సోలార్ ప్యానెళ్ల తయారీలోను వెండి పారిశ్రామిక వినియోగం భారీగా పెరిగింది. ఆభరణాల్లోకంటే పారిశ్రామిక వినియోగం పెరుగుతుండటంతో వెండిపైనా ఇన్వెస్టర్లు పెట్టుబడులు కుమ్మరిస్తున్నారు.

# పారదర్శకంగా 'శ్రీవాణి' ఆన్‌లైన్

>> సాంకేతిక లోపం వల్లగానీ, ఇతర కారణాల చేత టిటిడికి డబ్బు జమ అయినట్లు మెసేజ్ రాకుంటే అలాంటి టికెట్లను తిరిగి పూల్‌లోకి తీసుకొచ్చి భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చేలా సాఫ్ట్ వేర్ అభివృద్ధి చేయబడంది. జిఎం ఐటీగా కనీస అర్హతలు లేని వ్యక్తిని నియమించారని చెప్పడం వాస్తవ విరుద్ధం. ఉన్న వ్యక్తికి ఎం.టెక్ (కంప్యూటర్ సైన్స్) ఎం.ఎస్ (ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్) అర్హతతో పాటుగా 32 సంవత్సరాలుగా ఐటీలో సుదీర్ఘ అనుభవం ఉండటంతో స్టాఫ్ గ్యాప్ అరేంజ్మెంట్ కింద వారిని ఐటీ జీఎంఎఫ్ఏసీగా మాత్రమే నియమించడం జరిగింది.

**ఇక సాఫ్ట్వేర్ కు సంబంధించి టిసిఎస్ కొత్తగా సాఫ్ట్ వేర్ తీసుకురాలేదు.**

భక్తుల సౌకర్యార్థం టిటిడి ఆటో ఫిల్లింగ్, కాపీ,పేస్ట్ ప్రక్రియ విధానాలను పూర్తిగా రద్దు చేసి అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తోంది. తర్వాత టిటిడిలో ఉన్న అన్ని సిస్టమ్స్ ఆడిట్‌లను ఎపి టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీఎస్) ద్వారా ప్రతి సంవత్సరం ఆడిట్ చేయించడం జరుగుతోంది. శనివారం టిటిడి మాజీ ఛైర్మన్ ప్రదర్శించిన శ్రీవాణి టికెట్ బుకింగ్ ప్రక్రియ పూర్తి అవగాహనతో చేసినట్లు అనిపించలేదు. వారు టికెట్ బుక్ చేసుకునే సమయంలో పేమెంట్ గేట్ వే వరకు వెళ్లడం జరిగింది. దీనిని వారు సాంకేతిక లోపం అని తెలిపి ఉన్నారు. కానీ వారి అకౌంట్‌లో సరిపడ నగదు లేనందు వల్ల పేమెంట్ గేట్ వే దగ్గర వారి ట్రాన్సాక్షన్ రిజెక్ట్ చేయబడింది. ఆ తరువాత వారు తిరిగి ప్రయత్నించడం వల్ల అది సాంకేతికంగా కొత్త ప్రయత్నం కింద లెక్కింపబడుతుంది. అప్పటికే వారి ముందున్న వారిని సిస్టమ్ పరిగణలోకి తీసుకుంటుంది. దీనితో వీరు వెయిటింగ్ లిస్టులో వెనుకబడి ఉన్నారు. ఈ అంశాలు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారికి మాత్రమే అర్థమవుతుంది.

## నేడు 'తాలీమ్‌ఏహునర్' పథకం అడ్మిషన్లకు ప్రవేశపరీక్ష

### అభ్యర్థులకు 'ఆల్ ది బెస్ట్' చెప్పిన మంత్రి ఫరూక్

**విజయవాడ,మే 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వక్ఫ్ బోర్డు ద్వారా "తాలీమ్‌ఏహునర్" పథకం కింద ప్రతిభావంతులైన పేద ముస్లిం విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ రెసిడెన్షియల్ ఇంటర్ విద్య అడ్మిషన్ల కోసం ఈనెల 17 వ తేదీ ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నట్లు మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది అందరూ అనుబంధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పగడ్బందీగా పరీక్షను నిర్వహించాలని శనివారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఆదేశించారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (బిపిఎల్) ముస్లిం కుటుంబాలలోని పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతిభావంతులైన విద్యార్థులకు రాష్ట్రంలోని అగ్రశ్రేణి కార్పొరేట్ కళాశాలల్లో ఉచిత రెసిడెన్షియల్ ఇంటర్మీడియట్ విద్యను అందించడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందేనని ఫరూక్ పేర్కొన్నారు. ప్రతిభావంతులైన అర్హులను ఎంపిక చేసేందుకు ప్రవేశ పరీక్ష నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. ప్రశ్నపత్రాల లీకేజీ, అవకతవకలులేకుండా, ఎలాంటి ఫిర్యాదులులేకుండా, పరీక్షను నిష్పక్షపాతంగా, విజయవంతంగా జరిగేలా చూడాలని అధికార యంత్రంగాన్ని మంత్రి ఆదేశించారు. పేద ముస్లిం కుటుంబాలలోని ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచితంగా కార్పోరేట్ స్థాయి ఇంటర్ రెసిడెన్షియల్ విద్యను అందించడం ద్వారా నీట్, ఐఐటీ, జేఈఈ, ఎంసెట్ తదితర పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా చేయవచ్చునని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. తద్వారా పేద,మధ్య తరగతి ముస్లిం కుటుంబాలలోని విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, ఉన్నత విద్యారంగంలోని వివిధ విభాగాల్లో శాస్త్రవేత్తలుగా, వివిధ విభాగాల్లో పలు ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందేలా ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ మంత్రి ఫరూక్ కోరారు.

17-05Pg3exHMNWJQE 3_17-05Pg3exHMNWJQE.qxd 17/May/26 12:04 AM Page 1



# గోవిందుని చెంత భక్తుల కన్నీటి కష్టాలు!

## నారాయణగిరి ఉద్యానవనాల క్యూలైన్లలో తప్పని వెతలు

## తిరగని ఫ్యాన్లు,అందని అన్నప్రసాదాలు, మంచినీరు



**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వాడ గోవిందా గోవింద నామస్మరణతో తిరుమలకు చేరుకుంటున్న సామాన్యభక్తుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. క్యూలైన్లలో భక్తులు ఎండవేడికి అల్లాడిపోతూ కనీసం తాగు నీరు కూడా సక్రమంగా అందించేవారే లేకపో తున్నారని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నారాయణగిరి ఉద్యానవనాల్లోని క్యూలైన్లలో తిరగని ఫ్యాన్లు, సక్రమంగా అందని అన్నప్ర సాదాలు, తాగునీరు లేక భక్తులు కష్టాలు పడు తున్నారు. ఉదయం అల్పాహారం అందిస్తే మళ్ళీ నాలుగు గంటల వరకు కూడా క్యూలైన్లను పలకరించే వారే లేకపోతున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరీ చిన్నపిల్లలు, చంటిబిడ్డల తల్లిదండ్రులు, వృద్ధుల ఆవేదన ఎక్కువైంది. వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లో 31కంపార్టుమెంట్లు నిండితే భక్తులను శిలాతోరణం క్యూలైన్లమీదుగా నారాయణగిరి షెడ్లకు పంపుతుంటారు. వెలుపల క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షిస్తున్న భక్తులకు సరైన సౌకర్యాలు అందడంలేదనే ఆవేదన వ్యక్తమ వుతోంది. ఒక్కో కంపార్టుమెంట్‌లో 300మంది నుండి 400మంది వరకు భక్తులను అనుమతి నిస్తున్నా 12వేలమందికి సరాసరి మూడుగంటల్లో స్వామివారి దర్శనం చేయించే వెసలుబాటు కలు గుతుంది. అయితే అందుకు భిన్నంగా ఏకంగా 16,18గంటలు సమయం నిరీక్షించాల్సి వస్తుం డటంతో కూడా సామాన్యభక్తులు తమ గోడు వెల్లబుస్తున్నారు. మే నెల 1వతేదీ నుండి ఇప్పటివరకు రోజువారీగా సరాసరి 70వేలమంది వరకు భక్తులకు మహాలఘులో శ్రీవారి దర్శనం కల్పించారు. మే 1న 71,008మంది భక్తులకు, 2న 71,005మంది, 3న 83,091మంది,4న 70,096మంది,5న 76,240మంది భక్తులు, మే 6న 71,029మంది, 7న 70,001,8న 67,222మంది,9న 81,512మంది, మే 10న 85,492మంది, 11న 78,985మంది, 12న 80,389మంది, మే 13న 78,024మంది, 14న 67,722మంది, 15న 75,688మంది భక్తులకు ఇలా మహాలఘులోనే దర్శనాలు చేయిం చారు.అయితే ఆపదమొక్కులవాడా అనాధరక్షకా గోవిందా అంటూ ఆ దేవదేవుని దర్శించుకోవ డానికి వచ్చే సామాన్య భక్తులకు సౌకర్యాలు అందక కష్టాలు తప్పడం లేదు. గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు కనీస సౌకర్యాలు కరువయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. రోజుకు ఎంతమందికి దర్శనం చేయించామని లెక్కలు వేసుకుంటున్న టిటిడి అధికారులు సౌక ర్యాలపట్ల శ్రద్ధ చూపడంలేదనేది బహిరంగ విమ ర్శలు. భక్తులు ప్రవేశిస్తున్న వెలుపల క్యూ లైన్ల నుండి వైకుంఠమ్2 క్యూకాంప్లెక్స్ కంపా ర్టుమెం ట్లలోనికి చేరుకునే వరకు వెలుపల క్యూ లైన్లలో సమస్యలుక్షేత్రస్థాయిలో పరిస్థితులను అధికారులు పరిశీలించాలని పలువురు భక్తులు కోరుతున్నారు. క్యూలైన్లలో భక్తులకు చల్లనితాగునీరు, ఇతర సౌక ర్యాలుకల్పించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## తిరుమల సమాచారం

# టిటిడికి విద్యుత్ బస్సు విరాళం

**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ఒక చోటునుండి మరోచోటుకు భక్తులను ఉచి తంగా తరలించేందుకు అవసరమైన ఉచిత ధర్మ రథాలను దాతలు తమవంతుగా విరాళాలంది స్తున్నారు. శనివారం ఉదయం తమిళనాడు చెన్నైకు చెందిన వర ఫ్యూచర్ ఎల్ఎల్పీ సంస్థ చైర్మన్ వర్ధమాన్ జైన్ టిటిడికి ఒలెక్ట్రా విద్యుత్ బస్సును విరాళంగా అందించారు. దాత శ్రీవారి ఆలయం ముందు బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించి బస్సుకు సంబంధించిన పత్రాలు, తాళాలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి అందజేశారు.
అనంతరం అదనపు ఇఒ చౌదరి దాతతో కలిసి బస్సులో ప్రయాణించి, ప్రయాణికులకు ఈ బస్సు చాలా సౌకర్యవంతంగా ఉందని దాతను అభి నందించారు. ఈ విరాళంగా అందించిన



బస్సును తిరుమలలోని భక్తుల సౌకర్యార్థం ఉచిత బస్సు గా వినియోగించనున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ ఎం.లోకనాథం,టిటిడి మాజీ బోర్డు సభ్యుడు డి.పి.అనంత, తిరుమల రవాణావిభాగం డిఐ కృష్ణయ్య పాల్గొన్నారు.

# అభయం హెల్మెట్ బ్యాంకు స్టాల్‌ను సందర్శించిన సిఎం

## అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**శ్రీకాకుళం (నరసన్నపేట), మే 16 ప్రభాతవార్త :** నరసన్నపేటలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రజా వేదిక ప్రాంగణంలో శ్రీకాకుళం జిల్లా పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'అభయం హెల్మెట్ బ్యాంకు' స్టాల్‌ను సందర్శిం చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.వి. మహే శ్వరరెడ్డి, ముఖ్యమంత్రికి అభయం హెల్మెట్




బ్యాంకు కార్యక్రమం లక్ష్యాలు, అమలు విధానం గురించి విపులంగా వివరించారు. రోడ్డు ప్రమా దాల నివారణ మరియు ద్విచక్ర వాహనదారుల్లో హెల్మెట్ వినియోగంపై అవగాహన పెంపొం దించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను గుర్తించి వారికి తాత్కాలికంగా హెల్మెట్ అందజేస్తామని, వారు 48 గంటలలోపు స్వయంగా కొత్త హెల్మెట్ కొనుగోలు చేసి హెల్మెట్ బ్యాంకుకు తిరిగి అందజేసే విధంగా కార్యక్ర మాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ విధానం ద్వారా ప్రజల్లో బాధ్యతాయుతమైన హెల్మెట్ డ్రైవింగ్ అలవాటు మరియు భద్రతా చైతన్యం పెరుగుతోందని తెలిపారు.ఈ వినూత్న కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి అభినందిస్తూ, రోడ్డు ప్రమాదాల నివారణలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలన్నారు. అలాగే జిల్లా పోలీసు శాఖ చేపట్టిన అభయం హెల్మెట్ బ్యాంకు కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి హెల్మెట్ వినియోగంపై అవగాహన పెం పొందించాలని సూచించారు.అనంతరం ముఖ్య మంత్రి స్వయంగా హెల్మెట్ ధరించి బుల్లెట్ వాహనాన్ని అధిరోహించి ప్రజల్లో హెల్మెట్ ధారణ మరియు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.

# తిరుమలలో ఆపరేషన్ వజ్రపహార్



**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమల భద్రత,ప్రశాంత వాతావరణం నెలకొ ల్పడంలో టిటిడితోబాటు పోలీసుశాఖ సిద్దమైంది. ఇప్పటికే శాంతిభద్రతల పరంగా, భక్తుల భద్రత ప్రధాన లక్ష్యంగా పనితీరు సాగిస్తున్నారు. తిరు మలకు యాత్రికుల ముసుగులో వచ్చే అసాంఘిక శక్తులను, నేరస్తులను గుర్తించి పట్టుకోవడానికి పోలీసుశాఖ తరచూ నాకాబందీ తరహాలో తనిఖీలు చేస్తున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాలతో తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ,డిఎస్పీ విజయశేఖర్ పర్యవేక్షణలో తిరుమల 1,2టౌన్ పోలీసులు తరచూ తిరుమలలో స్థానికులు నివాసముంటున్న బాలాజీనగర్, పాపవినాశనం, హెచ్‌టి కాంప్లెక్స్, డిబిరోడ్డు ప్రాంతాల్లో దుకాణాల్లో, ఇతరత్రా హోటళ్ళలో పనిచేసే కార్మికులను విచారణ చేస్తు న్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నారు. ఆపరేషన్ వజ్రపహార్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం నాఖాబందీ కార్యక్రమం నిర్వహిం చారు. తిరుమలలోని శిలాతోరణం, శ్రీవారి పా దాలు ప్రాంతాల్లో ఈ ప్రత్యేక తనిఖీలు చేప ట్టారు. ఈ నాఖాబందీ కార్యక్రమంలో పోలీస్ శాఖతో పాటు టిటిడి విజిలెన్స్, అటవీశాఖ, అగ్నిమాపకశాఖ, టిటిడి రెవెన్యూ, రెవెన్యూ శాఖ, బాంబ్ డిస్పోజల్ టీమ్స్, ఎక్సైజ్ శాఖ, ఆరోగ్యవిభాగంబ్బంది పాల్గొన్నారు. తిరుమలకు విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా భద్రతా చర్యలు చేపట్టారు.. అనుమా నాస్పద వ్యక్తులు,వస్తువులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ అధికారులకు సమాచారం అం దించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలం

### ఎపిఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు

**విజయవాడ,మే 16, ప్రభాతవార్తప్రతినిధి:**ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఆ సంస్ద చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు తెలిపారు.మచిలీపట్నం డిపోలో నిరసన వ్యక్తం చచేస్తున్న కార్మికులను చైర్మన్ నారా యణరావు మంత్రి మంత్రి కొల్లు రవీం ద్ర కలి సారు.ఈ సందర్భంగా కార్మికులతో కొనకళ్ల నారాయణరావు మాట్లాడారు.కార్మికుల డిమాం డ్లను అడిగి తెలుసుకున్నారు.ప్రైవేట్ బస్సుల కొనుగోలును కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిం చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను కూడా అర్థం చేసుకోవాలని వారు కోరారు.

# ఇంధన పొదుపుపై ప్రత్యేక దృష్టి

## మంత్రి గొట్టిపాటి రవికుమార్

**విజయవాడ,మే 16,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేర కు ఇంధన పొదుపు మీద ప్రత్యేకమైన దృష్టి సారించినట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలి పారు. ఖర్చులు తగ్గించుకోవాలని, పగటిపూట మన ఇంటిపైనే సౌరశక్తి ద్వారా విద్యుత్‌ను తయా రుచేసుకుని వినియోగించుకోవాలని సీఎం చెప్పా రన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 6లక్షల కనెక్షన్లు, ఒక్కో ఇంటిపైన 2 కిలోవాట్లు ఉచితంగా పేదలకు ఇవ్వాలని చాలా పెద్ద ఎత్తున సూర్య ఘర్ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ప్రధా ని దేశవ్యాప్తంగా కోటి కనెక్షన్లు పెడితే.. ఒక్క ఏపీ



లోనే 20 లక్షల కనెక్షన్లు ఇవ్వాలని టార్గెట్ పెట్టు కున్నామని చెప్పారు. ఇంధన పొదుపు అనేది చాలా ముఖ్యమైన అంశంగా ముఖ్యమంత్రి ముం దుకువెళ్తున్నారని మంత్రి అన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ లాంటి శిలాజ ఇంధనాలను భారతదేశం నిత్యం బయటి దేశాల నుంచి దిగుమతి చేసుకోవలసిన పరిస్థితి ఉందని మంత్రి తెలిపారు. సౌరశక్తి, గాలి ద్వారా ఇలా ప్రత్య మ్నాయ పద్ధతుల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయా లని సీఎం చెప్పారన్నారు. ప్రతి ఇంటిపై 2 కిలో వాట్లకు రూ.60వేలు, 3 కిలోవాట్లకు రూ.78 వేలు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోం దన్నారు. అదనంగా ఇంకో రూ.20 వేలు కలిపి ఇవ్వాలని ముఖ్యమంత్రి తెలిపారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 2 కిలోవాట్లకు మొత్తం రూ.1.25 లక్షల సబ్సిడీని ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు చెప్పారు.

# రేపు ఆగస్టు నెల దర్శన కోటా విడుదల

**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** ఆగస్టు నెలకు సంబంధించి టిటిడి విడుదల చేయనున్న వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు వెల్లడించింది. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల( సుప్ర భాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మా రాధన సేవ)కు సంబంధించిన కోటాను ఈనెల 18న సోమవారం ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు 20 వతేదీ నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొ మ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి.

**21న ఆర్జిత సేవా టికెట్ల విడుదల** కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపా లంకార సేవ, సాలకట్ల పవిత్రోత్సవాల టికెట్లను 21న ఉదయం 10 గంటలకు టిటిడి ఆన్ లైన్ లో విడుదల చేయనుంది. అదే విధంగా ఆగస్టులో జరిగే వార్షిక పవిత్రోత్సవాల ( ఆగస్టు 23నుండి 25 వరకు) మూడురోజుల టిక్కెట్లను కూడా మే 21 ఉదయం 10గం. ఆన్లైన్ లో విడుదల చేయనున్నారు.

**వర్చువల్ సేవల కోటా విడుదల :** వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్ లో విడుదల చేయనుంది.

**23న అంగ ప్రదక్షిణ టోకెన్లు విడుదల:** అంగ



ప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు.

**శ్రీవాణి దర్శన కోటా విడుదల:** శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు.

**వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా:** వయోవృ ద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్న వారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టిటిడి ఆన్‌లై న్‌లో విడుదల చేయనుంది. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 25న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. అలాగే తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 25న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. భక్తులు తమ టిక్కె ట్లను ముందుగానే టిటిడి వెబ్‌సైట్ "టిటిదేవ స్థానమ్స్.ఎపి.జివొవి.ఇన్" ద్వారా శ్రీవారి ఆర్జి తసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని టిటిడి తెలిపింది.



## విద్యుత్ టవర్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం

### ఎస్పీడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి

**తిరుపతి,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్పీడిసిఎల్ సంస్థ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు.ఎస్పీడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శనివారం ఉదయం టవర్ల నిర్మాణ కాంట్రాక్టర్లతో సిఎండి శివశంకర్ లోతేటి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ పరిధిలోని చిత్తూరు, అన్నమయ్య, కడప జిల్లాల్లో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం వున్న ప్రాంతాలు, సాంకేతికంగా అవసరం వున్న ప్రాంతాల్లో విద్యుత్ టవర్ల నిర్మాణానికి టెం డర్లను ఆహ్వానించి, టెండర్లను ఖరారు చేయడం జరిగిందన్నారు. అయితే టవర్ల నిర్మాణంలో నాణ్యతను మరింత పెంపొందింపజేసేందుకు వీలుగా ఆ పనులను చేపట్టే ముందు సంబంధిత కాంట్రాక్టర్లతో సమీక్షను నిర్వహిస్తున్నామని తెలిపారు. పనుల పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని వివరించారు. టవర్ల నిర్మా ణంలో ఏవైనా మార్పులు అవసరమైతే తప్పకుండా ఆ కమిటీ నుంచి అనుమతిని పొం దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ హెచ్‌ఆర్డి) కె. గురవయ్య, చీఫ్ జనరల్ మేనేజర్ జె. రమణా దేవి, జనరల్ మేనేజర్లు శ్రీనివాసులు, జగదీష్, కాంట్రాక్టర్లు అభిషేక్, కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

# ఉపాధి శ్రామికుల దుర్మరణం బాధాకరం

## క్షతగాత్రులకు పూర్తి వైద్యసాయం: డి.సిఎం పవన్

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** కాకినాడ రూరల్ మండలం పరిధిలో పని ప్రదేశంలో రోడ్డు దాటుతున్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమా దంలో నలుగురు మహిళా ఉపాధి శ్రామికులు మృతి చెందారన్న విషయం తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యాను. చీడిగ గ్రామానికి చెందిన ఆరుగురు మహిళా శ్రామికులు రోడ్డు దాటుతున్న సమ యంలో వేగంగా వచ్చిన టిప్పర్ ఢీ కొట్టడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలి యజేశారు. పని ప్రదేశంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం తీవ్రంగా కలచి వేసింది. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు



ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు. క్షత గాత్రులకు మెరుగైన వైద్య సాయం అందించాలని కాకినాడ జిల్లా యంత్రాంగానికి సూచించామని, వారు పూర్తిగా కోలుకునే వరకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలా అండగా నిలుస్తామని పేర్కొన్నారు. మృతి చెందిన శ్రామికుల కుటుం బాలకు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పెం చిన పరిహారం రూ.4లక్షలు త్వరితగతిన అం దించే ఏర్పాటు చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం తర ఫున రూ. 2 లక్షలు, పి.ఎం. సురక్ష యోజన, పి.ఎం. జీవన్ జ్యోతి యోజన కింద వచ్చే బీమా మొత్తాన్ని వీరికి అందిస్తామని తెలిపారు. రహదారుల వెంబడి పని ప్రదేశాల్లో ప్రమాద నివారణకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూ చించామని, జాతీయ రహదారుల వెంబడి, వాహనాలు వేగంగా వచ్చే బైపాస్ రోడ్ల వెంబడి, ట్రాఫిక్ రద్దీ ఉండే రహదారుల వెంబడి ఉపాధి పనులు జరుగుతున్న సమయంలో వేగ నియం త్రణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించామని డిసిఎం పవన్ పేర్కొన్నారు.

# రూ.7 కోట్లతో అలిపిరిలో 'శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం' కు శాశ్వత యాగశాల

## హోమంలో పాల్గొన్న గృహస్తులకు ప్రత్యేక దర్శనం



**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా టిటిడి ఆధ్వ ర్యంలో అలిపిరి సప్త గోప్రదక్షిణ మండపంలో నిర్వహిస్తున్న "శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం" శాశ్వత యాగశాలకు టిటిడి నిధులు విడుదల చేసింది. సుమారు 7కోట్ల రూపాయలు వ్యయంతో నిర్మించనున్న ఈ యాగశాలలో ఒకేసారి 500మంది గృహస్థులు పాల్గొనే అవకాశం కలగనుంది. ఇప్పటికే ఈ హోమం టిక్కెట్లను పూర్తిగా ఆన్‌లైన్ చేసిన విషయం విదితమే. తిరుపతి అలిపిరిలో సప్తగోప్రదక్షణశాల సమీపంలో నిర్వహించే ఈ విశేషహోమంకు భక్తుల నుండి మంచి స్పందన లభిస్తోంది. ఈ హోమ కార్యక్రమాన్ని టిటిడి 2023 నవంబరు 23న ప్రారంభించింది. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహాశీస్సులతో కొనసాగుతున్న ఈ దివ్య హోమం ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుండి 11గం టల వరకు ఎస్వీ వేద విశ్వవిద్యా లయం ఆ ధ్వర్యంలో జరుగు తోంది. భక్తుల కోరిక మేరకు 2025 ఆగస్టు 1 నుండి రోజుకు 200 టికెట్లను పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా జారీ చేస్తోంది. ఈ టికెట్ పొందిన గృహ స్తులు స్వయంగా హాజరై హోమంలో పాల్గొనాల్సి ఉంటుంది. టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరూమామిళ్ళ వెంకయ్య చౌదరి ఆదేశాల మేరకు 7కోట్ల రూపాయల వ్యయంతో దాదాపు 500 మంది గృహస్తులు ఒకేసారి పాల్గొనేలా విశాలమైన శాశ్వత యాగ శాల నిర్మాణానికి చర్యలు చేపట్టింది. 1,600 రూపా యలు చెల్లించి ఒక టికెట్‌పై ఇద్దరు గృహస్తులు పాల్గొనే అవకాశం కల్పించారు. హోమంలో పాల్గొన్న వారికి 300 ప్రత్యేక ప్రవేశ దర్శనం కూడా కల్పిస్తారు. ఈ టికెట్లను నెల రోజుల ముందుగానే టిటిడి అధికారిక వెబ్‌సైట్ "డబ్ల్యు డబ్ల్యుడబ్ల్యు. టిటిదేవ స్థానమ్స్. ఎపి.జివొవి. ఇన్"వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో నెల రోజుల ముం దుగా బుక్ చేసుకోవాలి. హోమం అనేది భగవం తుని ఆరాధనలో అత్యంత పవిత్ర మైన మార్గ మని, వేద మంత్రాల శక్తితో దైవాను గ్రహం త్వ రగా లభిస్తుందని అర్చకులు తెలిపారు. భక్తు లందరూ ఈ దివ్యహోమంలో పాల్గొని స్వామి వారి కృపాకటాక్షాలు పొందాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

# దళితుల ఆత్మగౌరవ గుండె చప్పుడు

## విజయవాడలో బిజెపి వినూత్న కార్యక్రమం

### పార్టీ అధ్యక్షుడు మాధవ్

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:**భారతీయ జనతాపార్టీ వినూత్న కార్యక్రమం చేపట్టిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ..ఈ నెల 17నసాయంత్రం అంబేద్కర్ విగ్రహం సాక్షిగా డప్పు కళాకారులతో భారీ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. డప్పు ద్వారా ఆధ్యాత్మిక, సంగీత, ప్రచార కార్యక్రమాలు జరుగుతాయన్నారు. డప్పు వాయిద్యానికే జీవితాలను అంకితం చేసిన వారు ఉన్నారని గుర్తుచేశారు. మేల్కొలిపే ఈ డప్పును ఓ దళితుడు మోగిస్తారని ఆ తరువాత ఇతర వాయిద్యాలు ప్రారంభమవుతాయని చెప్పారు. బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు పనతాల సురేశ్



ఆధ్వర్యంలో డప్పు కళాకారుల కోసం ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారి బతుకుల్లో వెలుగులు ఇచ్చేలా వారి సంక్షేమం కోసం బీజేపీ కృషి చేస్తోందన్నారు.భారత రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన ప్రాధాన్యం ఇచ్చిన అంబేద్కర్ నడయాడిన ప్రాంతాలను ప్రధాని మోదీ అభివృద్ధి చేశారని మాధవ్ చెప్పారు. విజయవాడలో అతి పెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ సీఎం జగన్ ఏర్పాటు చేశారని అందరూ అనుకుంటారని.. అది నిజం కాదని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం రూ.430 కోట్లు కేటాయించి నిర్మాణం చేసిందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు ప్రజల్లోకి వెళ్లేలా రేపు(ఆదివారం) డప్పు కళాకారుల ప్రదర్శనలు ఉంటాయన్నారు. చదవండి.. సమీకరించండి.. పోరాడండి అని అంబేద్కర్ చెప్పారు. చదువు ద్వారా సమాజంలో గుర్తింపు ఉంటుందని చెప్పారు అని గుర్తుచేశారు.రేపు పెద్ద ఎత్తున జరిగే ఈ ప్రదర్శనలో మంత్రి సత్యకుమార్, కూటమి నాయకులు పాల్గొంటారని మాధవ్ తెలి పారు. డప్పు కళాకారులకు చేయూతని వ్వాలని.. ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అన్ని కులాల వారికి ఆలయాల్లో సమాన ప్రాధాన్యం ఇవ్వాల న్నారు. దేవాలయ వ్యవస్థలో అన్నివర్గాల వారి పాత్ర ఉంటుందని తెలిపారు. డప్పు కళాకారులు ప్రతి ఉత్సవంలో కీలకంగా పని చేస్తారన్నారు. రేపు జరిగే భారీప్రదర్శన సరికొత్త చరిత్రకు నాంది పలుకుతుందని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

# రాష్ట్రంలోనే అత్యధిక ఇంధన ధరలు

## పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,ఏప్రిల్ 16,ప్రభాతవార్తప్రతినిధి:**అత్యధిక ఇంధనం ధరలు ఏపీలో ఉండటం ఆశ్చర్యంగా ఉందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.ఈ మేరకు ఆమె పలు ప్రశ్నలు. ఆరో పణలతో ఒక ప్రకటన విడుదల చేసారు. అడ్వాన్స్‌డ్ ఆంధ్రప్రదేశ్ అంటే? వాట్ పేరుతో జనాలను బాదడమా దేశానికి ఏపీ రోల్ మోడల్ ? సెస్ ల పేరుతో జనాల పర్సులు ఖాళీ చేయ డమా విజన్ ఆంధ్రప్రదేశ్? పొదుపు మంత్రం సరే మరి వ్యాట్ దోపిడీ సంగతేంటి? సైకిళ్ళు, ఈ వెహికిల్లు ఒకే.. మరి లీటర్ ధర మీద అదనంగా రూ.4 గుంజడంపై నియంత్రణ లేదా ? పొదుపు చర్యలు ప్రజలకేనా.. పన్నులు తగ్గించడంలో ప్రభుత్వానికి భాధ్యత లేదా ? అభివృద్ధిలో చివరిస్థానం, ఇంధనం ధరల్లో మొదటి స్థానం ఉన్నందుకు సిగ్గుపడాలి. దేశ రాజధాని ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 97.77 పైసలు. ఢిల్లీని




తలదన్నే అమరావతిలో లీటర్ పెట్రోల్ ధర 113. 62 పైసలు. మోడీ సొంత రాష్ట్రం గుజరాత్ లో లీటర్ డీజిల్ ధర రూ . 93.75 పైసలు. ఎన్ డి ఏ లో పెద్దన్న పాత్ర పోషించే రాష్ట్రం ఏపీలో డీజిల్ ధర రూ 101.24 పైసలు. పక్కరాష్ట్రం తమిళనాడుతో పోల్చినా రూ.10 రూపాయలు అదనం. కర్ణాటకతో రూ. 7, తెలంగాణ, కేరళతో చూసినా రూ.4 రూపాయలు ధరాభారం. అధిక వ్యాట్ , అడిషనల్ వ్యాట్ పేరుతో ఏటా ప్రజలపై పడుతున్న అదనపు భారం అక్షరాల 10 వేల కోట్లు. ఆదాయం పెంపు మార్గాలని 2014 నుంచి టీడీపీ , వైసీపీ ప్రభుత్వాలు ముక్కుపిండి వసూలు చేయడం దుర్మార్గపు చర్య.ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని డిమాండ్ చేస్తున్నాం. పెట్రోల్,డీజిల్ పై వసూలు చేస్తున్న 31 శాతం అధిక వ్యాట్ ను తగ్గించాలి. కర్ణాటకలో సేల్స్ టాక్స్ గరిష్టంగా 29శాతం మాత్రమే. తమిళనాడులో వ్యాట్ కేవ లం 13 శాతమే. తెలంగాణలో 35 శాతం వ్యాట్ విధింపు ఉన్నా..అదనపు వ్యాట్ 4 రూపాయల చార్జీల భారం లేదు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఇంధనంపై వాట్‌ను భారీగా తగ్గిస్తూ, అద నంగా వసూలు చేస్తున్న 4రూ పాయలను, రోడ్డు సెస్ పేరుతో దోపిడీ చేస్తున్న రూ.1ని , మొత్తం గా లీటర్ ధరపై కనీసం 5 రూపాయలు అయినా ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు పడే భారాన్ని మోడీ మెడలు వంచి తీసుకు రండి అన్నారు.

## చనిపోయిన ఉపాధి కార్మికుల కుటుంబాలకు

### రూ.25లక్షల చొప్పున పరిహారం చెల్లించాలి: సిపిఎం

**విజయవాడ, మే 16,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రమా దంలో చనిపోయిన ఉపాధి కార్మికుల కుటుం బాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి శనివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఓ ప్రకటనను విడుదల చేశారు. కాకినాడ జిల్లా చీడిక గ్రామం లో ఉపాధి హామీ పనులకు వెళ్లి లారీ ప్రమా దంలో ఆరుగురు మహిళా ఉపాధి కార్మికులు మరణించడం పట్ల సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నదన్నారు. వారి మృతికి సంతాపం తెలియజేస్తున్నదన్నారు. మరణించిన కుటుంబాలకు రూ.25 లక్షలు, గాయపడిన వారికి రూ.5 లక్షల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం పరిహారం చెల్లించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదని పేర్కొన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No. 02/2026-27 / SE (W-V) / EE (ANAKAPALLI) / DB / GVMC, Dt. 15-05-2026
Number of Works - 01 Value of works : Rs. 104.64 Lakhs
Tender Opening Date : 15.05.2026
Closing Date : 01.06.2026
Note : Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE-AKP Cell : 7386957240
For COMMISSIONER, (GVMC)

# వ్యవసాయ రంగంపై పెట్రో బాంబు

**బోగిని మల్లికార్జున్**

పెరిగిన పెట్రో, డిజిల్ ధరలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపనున్నాయి. ఇంధన ధరల పెంపు సెగ నగరాల కంటే గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా తగిలే ప్రమాదం ఉంది. ముఖ్యంగా వ్యవసాయరంగాన్ని పెట్రో ధరల పెంపు చావుదెబ్బతీయనుంది. గ్రామాల్లో రైతులు తమ వ్యవసాయ పనుల కోసం వాడే ట్రాక్టర్లు, కోత యంత్రాలు, వ్యవసాయ బావుల వద్ద ఉండే నీటి పంపులు పూర్తిగా డీజిల్‌తో మాత్రమే నడుస్తాయి. వ్యవసాయ పనులకు డీజిల్ తప్పనిసరి. దీని వల్ల పంటకు విత్తనాలు చల్లేప్పటి నుంచి పంట కోసి మార్కెట్‌కు తరలించే వరకు రైతులకు అయ్యే వ్యవసాయ ఖర్చులు విపరీతంగా పెరిగే ప్రమాదం పొంచి ఉంది. వ్యవసాయరంగంలో ట్రాక్టర్లు, నీటి పంపులు, హార్వెస్టర్ల నిర్వహణ ఖరీదైనదిగా మారి సాగు ఖర్చులు పెరగనున్నాయి. పెరిగిన ఇంధన ధరలు వ్యవసాయ ఖర్చులు, పొలం వద్దకు విత్తనాలు, ఎరువుల రవాణాతోపాటు మార్కెట్‌కు ధాన్యం రవాణాఖర్చులను భారీగా పెంచనున్నాయి. ప్రస్తుతం సాగుపనులు దాదాపు 80శాతం పైగా పనులుయంత్రాల ద్వారానే కొనసాగుతున్నాయి. రైతులు సాగు కోసం వాడే ట్రాక్టర్లు, నీటి పంపులు పూర్తిగా డీజిల్‌పైనే ఆధారపడి ఉంటాయి. వ్యవసాయ ఉత్పత్తి, రవాణా వ్యయాల్లో ఇంధన ఖర్చులు సుమారు 13 శాతం వరకు ఉంటాయని తేలింది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు రవాణాపైనే ఆధారపడే వ్యవసాయ రంగానికి పెట్రోధరల పెంపు అదనపు భారం కానుంది.డీజిల్ ధరలు పెరగడంతో వ్యవసాయ పెట్టుబడి వ్యయం పెరిగి, రైతులకు లాభాలు తగ్గడమే కాకుండా ఆహార ద్రవ్యోల్బణానికి దారితీసే ప్రమాదం పొంచి ఉంది. అదేవిధంగా రసాయన ఎరువులు (యూరియా, డిఎపి తదితర), పురుగు మందుల తయారీకి సహజ వాయువు అవసరం. ప్రస్తుతం పెట్రో ధరల పెంపుతో ఎరువులు, పురుగుముందుల ఉత్పత్తి ఖర్చు,పంపిణీ వ్యయం పెరిగి ఎరువుల ధరలుపెరుగుతాయి. ఎరువులధరలు పెరగడంతో, రైతులు వాడకం తగ్గించే అవకాశం ఉంది. ఇది పంట దిగుబడిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా, యూరియా ధరలు భారీగా పెరిగే ప్రమాదం ఉందని అంచనా. మొత్తంగా ఇంధన ధరల పెంపు పరిణామం నిశ్శబ్ధంగా పెట్టుబడి వ్యయాన్ని పెంచి సాగు గిట్టుబాటు కాక అన్నదాతను కుదేలు చేయనుంది. దాదాపు నాలుగేళ్ల విరామం తర్వాత దేశంలో ఇంధన ధరలు పెరిగాయి. పశ్చి మాసియాలో నెలకొన్నఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్



లో ముడిచమురు ధరలు ఆకాశాన్ని తాకడంతో ప్రభు త్వరంగ చమురు సంస్థలు శుక్రవారం లీటరుకు సుమారు రూ.3.39 వరకు పెంచాయి. ఈ పెంపుతో ప్రధాన నగరాల్లో ఇంధన ధరలు కొత్త గరిష్ఠాలను తాకాయి. హైదరాబాద్ నగరంలో మే 15న లీటర్ పెట్రోల్ ధర సుమారు 110.50 రూపాయలకు చేరుకోగా డీజిల్ ధర 95.70 రూపాయలుగా నమోదైంది. అంతర్జాతీయంగా బ్రెంట్ ముడి చమురు ధరల్లో వస్తున్న మార్పులు, పశ్చిమ ఆసియాలోని హర్మ్యూజ్‌జలసంధి ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా చమురు కంపెనీలు ప్రభుత్వాలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. అయితే ఇదే చివరి పెంపు కాదని, ముడిచమురు సంక్షోభం ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో లేదా నెలల్లో ధరలు ఇంకాపెరిగే అవకాశం ఉందని,ద్రవ్యోల్బణాన్ని ఒకేసారి విపరీతంగా పెంచకుండా ఉండేందుకు భారీ పెంపునకు బదులుగా ఇలా నెమ్మదిగా ధరలను ఇంధన కంపెనీలు సవరిస్తూ వస్తున్నాయని,రాబోయే రోజుల్లో పెట్రో ధరలు మరింత పెరగనున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఇంధన ధరల పెంపు వల్ల మొదటగా దెబ్బతినేది కీలకమైన ఆహార రవాణారంగం. రైతులు కష్టపడి పండించే కూరగాయలు, పండ్లు, పాలు,పాల ఉత్పత్తులుఇతర ధాన్యాలు ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి కేవలం డీజిల్ ట్రక్కుల ద్వారానే చేరుకుంటాయి. ఒకవేళ ఇంధన ధరలు ఇలాగే ఎక్కువ కాలం ఉంటే, రవాణాదారులు తమ రవాణా ఛార్జీలనుఅదనంగా పెంచడానికి సిద్ధంగా ఉన్నారు. ఫలితంగా రాబోయే రోజుల్లో టమోటాలు, ఉల్లిపాయలు, ప్యాక్ చేసిన ఆహారం, మనం వాడుకునే వంట నూనెలధరలు మార్కెట్లో క్రమంగా మరింత ప్రియంగా మారనున్నాయి. సాధారణంగా ఫ్రిజ్లలో భద్రపరిచే వస్తువులు, కోల్డ్ చైన్ ఫాస్ట్ డెలివరీ వ్యవస్థలు రవాణాకోసం మరింత ఎక్కువ ఇంధనాన్ని వాడుతాయి. ఈ నేపథ్యంలో త్వరగా పాడైపోయే ఆహార పదార్థాల రవాణా భారం మరింత ఎక్కువగా ఉంటుంది. సుదూర ప్రాంతాల నుండి రాత్రికి రాత్రే ప్రయాణించే డీజిల్ ట్రక్కుల రవాణా ఛార్జీలు పెరగడంతో, ఆ భారం మండీల నుండి టోకు, చిల్లర వ్యాపారుల ద్వారా నేరుగా కొనుగోలు దారులకు బదిలీ అవుతుంది. పాలను సేకరించే వ్యాన్లు, వాటి రిఫ్రిజిరేషన్ వ్యవస్థలకు డీజిల్ వాడటంవల్ల కొద్దిరోజుల్లోనే పాలు,పెరుగు, పనీర్ ధరలు పెరుగుతాయి. నిత్యావసరాలైన బియ్యం, పప్పులు, నూనె వంటి వస్తువుల ధరలను కంపెనీలు పెంచడం లేదా ప్యాకెట్ సైజును తగ్గించడం (ష్రింక్‌ఫ్లేషన్) చేస్తాయి. అలాగే సీఎన్‌జీ ధర పెంపువల్ల కమర్షియల్ కిచెన్ల ఖర్చు పెరిగి హోటళ్లు, దాబాల్లో ఆహార పదార్థాల ధరలు ఖరీదైనవిగా మారుతాయి.పెట్రో ధరల పెరుగుదలతో సామాన్యులు ప్రతి రోజూ వాడే ఫుడ్ డెలివరీ యాప్‌లు, రైడ్‌సేవలు, ఈకామర్స్ డెలివరీలు కూడా తమ ప్లాట్‌ఫామ్ ఛార్జీలను పెంచేందుకు సమాయత్తమవుతున్నాయి. స్విగ్గీ, జొమాటో వంటి ఫుడ్ డెలివరీ యాప్స్, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఈ కామర్స్ సంస్థల డెలివరీ చార్జీలు సైతం పెరగవచ్చు.కంపెనీలు తమపై పడే అదనపు భారాన్ని తగ్గించుకోవడానికి డిస్కౌంట్లను తగ్గించడం లేదా డెలివరీ ఫీజులను పెంచడం వంటి నిర్ణయాలు తీసుకునే అవకాశంఉంది. పెట్రోల్, డీజిల్ ధరల్లో పెరుగుదల సామాన్యులను కలవరపెడుతోంది. రవాణారంగానికి కీలకమైన ఇంధన ధరలు పెరగడంవల్ల నిత్యావసర సరుకులు, కూరగాయలు, వంటనూనెల నుండి విమాన టిక్కెట్ల వరకు అన్నింటి ధరలు పెరగనున్నాయి. ఈధరల పెరుగుదల రవాణా, వ్యవసాయ ఆన్‌లైన్ డెలివరీ రంగాలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా చాలా ప్రభావం చూపిస్తుంది. ఇప్పటికే అమూల్, మదర్ డెయిరీసంస్థలు పాలధరలను లీటరుకు రూ.2పెంచగా, దానికి ప్రధాన కారణం రవాణా ఖర్చులేనని పేర్కొన్నాయి.ఇది అంతిమంగా సామాన్యుడి వంటగది బడ్జెట్‌ను అస్తవ్యస్తం చేస్తుంది. పెట్రో,డీజిల్ ధరలులీటరుకు రూ.3 పెంపు తక్కువ మొత్తమే అనిపించినా దీనిప్రభావం సామాన్యుడి జేబుపై ప్రత్యక్షంగా చాలాతీవ్రంగా ఉంటుంది. డీజిల్ మన దేశ రవాణా వ్యవస్థకు వెన్నెముక లాంటిది.దేశంలో తిరిగే లక్షలాది ట్రక్కులు, ప్రయాణికుల బస్సులు,వ్యవసాయ యంత్రాలు, లాజిస్టిక్స్ పెద్ద పెద్ద జనరేటర్లు అన్నీకూడా పూర్తిగా డీజిల్‌పైనే ఆధారపడి ఉంటాయి. ఎప్పుడైతే డీజిల్ ధర పెరుగుతుందో అప్పుడు ఆటోమేటిక్‌గా అన్ని రంగాలలో రవాణా ఖర్చులు పెరుగుతాయి. ఆ రవాణాఖర్చుల భారాన్ని వ్యాపారులు నేరుగా చివరి వినియోగదారులపైనే మోపుతారు. దీనివల్ల మనం ప్రతి రోజూ కొనుగోలుచేసి ఉపయోగించే అత్యవసర వస్తువుల ధరలు అమాంతం పెరుగుతాయి. రానున్న పండుగలు, వేసవిసెలవుల సమయంలో రద్దీగాఉండే మార్గాల్లో విమాన టిక్కెట్ల ధరలు కూడా భారీగా పెరిగే అవకాశంఉంది. పెట్రోల్‌ధరల పెంపుతో సొంతవాహనాలు వాడేవారికి నెలవారీ ఖర్చులు పెరుగుతాయి. మరోవైపు డీజిల్‌ధరల వల్ల బస్సు ఛార్జీలు, క్యాబ్, ఆటో ధరలు కూడా పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే అనేకనగరాల్లో ఆటో టాక్సీ సంఘాలు కూడా ఇంధనభారాన్ని తట్టుకోలేక మీటర్ ఛార్జీలను సవరించాలని ఇప్పటికే ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ లాంటి నగరాల్లో చూసుకుంటే సీఎన్‌జీ ధరలు కూడా కిలోకు రూ.2 మేర పెరిగాయి.నిర్మాణ రంగంలో కీలకమైన సిమెంట్,ఉక్కు, ఇసుక, ఇటుకలు వంటి బరువైన సరుకుల రవాణాకు డీజిల్ ఎంతో అవసరమైనందున కొత్త ప్రాజెక్టుల అంచనాలను పెంచి రియల్ ఎస్టేట్ ధరలు, ఇంటి అద్దెలు కూడా పెరిగే అవకాశం మెండుగా ఉంది. మొత్తం మీద, పెట్రోల్, డీజిల్ రేట్లు పెరగడం అంటే కేవలం వాహనాలకే కాదు, నిత్యావసరాల నుంచి విలాసాల వరకు ప్రతి అంశంపై భారం పడుతుంది. ●

పెట్రో,డీజిల్ ధరలులీటరుకు రూ.3 పెంపు తక్కువ మొత్తమే అనిపించినా దీనిప్రభావం సామాన్యుడి జేబుపై ప్రత్యక్షంగా చాలాతీవ్రంగా ఉంటుంది. డీజిల్ మన దేశ రవాణా వ్యవస్థకు వెన్నెముక లాంటిది.దేశంలో తిరిగే లక్షలాది ట్రక్కులు, ప్రయాణికుల బస్సులు,వ్యవసాయ యంత్రాలు, లాజిస్టిక్స్ పెద్ద పెద్ద జనరేటర్లు అన్నీకూడా పూర్తిగా డీజిల్‌పైనే ఆధారపడి ఉంటాయి. ఎప్పుడైతే డీజిల్ ధర పెరుగుతుందో అప్పుడు ఆటోమేటిక్‌గా అన్నిరంగాలలో రవాణా ఖర్చులు పెరుగుతాయి. ఆ రవాణాఖర్చుల భారాన్ని వ్యాపారులు నేరుగా చివరి వినియోగదారులపైనే మోపుతారు. దీనివల్ల మనం ప్రతి రోజూ కొనుగోలుచేసి ఉపయోగించే అత్యవసర వస్తువుల ధరలు అమాంతం పెరుగుతాయి. రానున్న పండుగలు, వేసవిసెలవుల సమయంలో రద్దీగాఉండే మార్గాల్లో విమాన టిక్కెట్ల ధరలు కూడా భారీగా పెరిగే అవకాశంఉంది. పెట్రోల్‌ధరల పెంపుతో సొంత వాహనాలు వాడేవారికి నెలవారీ ఖర్చులు పెరుగుతాయి. మరోవైపు డీజిల్‌ధరల వల్ల బస్సు ఛార్జీలు, క్యాబ్, ఆటో ధరలు కూడా పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే అనేకనగరాల్లో ఆటో టాక్సీ సంఘాలు కూడా ఇంధనభారాన్ని తట్టుకోలేక మీటర్ ఛార్జీలను సవరించాలని ఇప్పటికే ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ లాంటి నగరాల్లో చూసుకుంటే సీఎన్‌జీ ధరలు కూడా కిలోకు రూ.2 మేర పెరిగాయి.నిర్మాణ రంగంలో కీలకమైన సిమెంట్,ఉక్కు, ఇసుక, ఇటుకలు వంటి బరువైన సరుకుల రవాణాకు డీజిల్ ఎంతో అవసరమైనందున కొత్త ప్రాజెక్టుల అంచనాలను పెంచి రియల్ ఎస్టేట్ ధరలు, ఇంటి అద్దెలు కూడా పెరిగే అవకాశం మెండుగా ఉంది. మొత్తం మీద, పెట్రోల్, డీజిల్ రేట్లు పెరగ డం అంటే కేవలం వాహనాలకే కాదు, నిత్యావసరాల నుంచి విలాసాల వరకు ప్రతి అంశంపై భారం పడుతుంది.

# సమర్థుడే.. కానీ!

కేరళం

**ఎ.వి.వి ప్రసాద్**

అతడు ఓటమి ఎరుగనిధీరుడే.. వరుసగా ఆరు ఎన్నికల్లో విజయం సాధించి తన బలాన్ని నిరూపించుకొన్నవాడే.. పదేళ్లకు మళ్లీ కాంగ్రెస్ నాయకత్వంలోని యుడిఎఫ్‌ను తిరిగి అధికారంలోకి తేవడంలో కీలక పాత్ర పోషించినవాడే. మిత్ర పక్షాలే గాక ప్రత్యర్థి వర్గాల నుంచి కూడా ప్రశంసలందుకొన్నవాడే. కానీ సిఎం అభ్యర్థిగా పార్టీలో ఏకాభిప్రాయం సాధించుకోలేక పోయారు.పదకొండు రోజుల పాటు తీవ్రస్థాయిలో జరిగిన చర్చోపచర్చలు, బుజ్జగింపులు,హెచ్చరికల అనంతరం వి.డి సతీశన్ పేరును సిఎం పదవికి కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది కానీ అసంతృప్తి సెగలు ముసురుతూనే ఉన్నాయి. కాంగ్రెస్ సంస్కృతిలో ఇదొక భాగమనే అనుకోవాలి. ప్రతిపక్ష నాయకునిగానే గాక పార్టీలో వివాదాలు లేని నేతగా కూడా సతీశన్ కు మంచి పేరుంది. నాలుగవ తేదీ సాయంత్రానికి యుడిఎఫ్‌కు స్పష్టమైన మెజారిటీ వచ్చిందని తెలిసినప్పటినుంచి సిఎం అభ్యర్థిగా సతీశన్ పేరు ముందుకు వచ్చినా మరో ఇద్దరు సీనియర్ నేతలు కెసి వేణుగోపాల్, రమేష్ చెన్నితల పేర్లు కూడా తెరపైకి వచ్చాయి.నిజానికి ఈ ముగ్గురూ సిఎం పదవికి అవసరమైన యోగ్యతలున్నవారే. ఎవరి ఫాలోయింగ్ వారికి ఉంది. ముగ్గురిలో కెసి వేణుగోపాల్‌కు ఢిల్లీలో పార్టీ అధిష్ఠానం వద్ద మరికొంత అదనపు 'పలుకుబడి' ఉంది. రాష్ట్రంలో పార్టీ కార్యకర్తల మద్దతు సతీశన్‌కు ఎక్కువగా ఉండగా, పార్టీ అధిష్ఠానం మద్దతు చివరి దాకా కెసికే లభించింది. పార్టీలో అగ్రనేతగా చెన్నితలకు కూడా మంచి పేరే ఉంది. అయితే పార్టీ కార్యకర్తల్లో ఆయనకు కొంచెం బలం తక్కువ. కాంగ్రెస్ విద్యార్థి విభాగమైన ఎన్ఎస్‌యు ఐకి జాతీయ అధ్యక్షుడిగా ఉన్నప్పటినుంచి రమేష్ చెన్నితల కు పార్టీలో ప్రాధాన్యత ఉన్నా, వయోభారం వల్ల ఆయన కేటగిరీ మారడంతో పోటీ ప్రధానంగా కెసి, సతీశన్ మధ్యనే పరిమితమైంది. ఎఐసిసి ప్రధాన కార్యదర్శిగా కెసి జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నా రాష్ట్ర రాజకీయాలకు కొంతకాలం నుంచి దూరమయ్యారనే చెప్పాలి. ఆయనకు రాహుల్ గాంధీ అండదండలున్నమాట నిజమే అయినా, ఆయనకు సిఎం పదవి ఇస్తే రాష్ట్రంలో అసమ్మతి వర్గానికి మరింత ఊతమిచ్చినట్లే అవుతుందనే అభిప్రాయం ఎక్కువగా వినిపించింది. అంతేగాక ఆయన అసెంబ్లీకి పోటీ చేయక పోవడంతో సిఎంగా ఎంపిక చేస్తే ఆరు నెలల్లో ఏదో ఒక నియోజకవర్గానికి ఎన్నికలు జరిపి,అక్కడి నుంచి పోటీ చేసి ఆయన గెలుపొందవలసి ఉంటుంది. మరోవంక సతీశన్‌కూడా మొండి పట్టుతో ఉన్నారు.'ఇస్తే సిఎం పదవి ఇవ్వండి, మంత్రి పదవి మాత్రం నాకు వదు' అని స్పష్టంగా చెప్పి అధిష్ఠానానికి ఓ సవాల్ విసిరారు.రాకరాక అధికారంలోకి వస్తున్న సమయంలో నాయకత్వ సమస్య తలెత్తడం కాంగ్రెస్ అధిష్ఠానానికి పెద్ద తలనొప్పిగా మారింది. అటు ఢిల్లీలోను,ఇటు రాష్ట్రంలోను రాత్రింబవళ్లు ఎడతెగని చర్చలు జరిగాయి.



వి డి సతీశన్

కెసికి సిఎం పదవి ఇస్తే సతీశన్‌కు జాతీయ స్థాయిపార్టీ పదవి ఇస్తామనే ఎరకూడా వేసింది. అయితే ఆయన దానికి చిక్క కుండా సిఎం పదవి ఒక్కటే జపిస్తూ వచ్చారు. అసెంబ్లీ లోని మొత్తం 140 సీట్లలో యుడిఎఫ్‌కు 102సీట్లు రాగా, వాటిలో కాంగ్రెస్‌కు సొంతంగా 63సీట్లు లభించాయి. వాటిలో మూడు వంతులు సతీశన్ కారణంగా వచ్చినవే. పార్టీని పటిష్టం చేయడంలోను, ఎన్నికల్లో సిపిఎంకు గట్టి పోటీనిచ్చి మెజారిటీ సీట్లు సాధించడంలోను సతీశన్ చేసిన కృషి అసాధారణం. ఒకదశలో తిరువనంతపురం ఎంపి అయిన శశిథరూర్ కూడా సిఎం అభ్యర్థి బరిలోకి వచ్చారు. యువత, విద్యావంతుల్లో ఉన్న క్రేజ్ దృష్ట్యా అధిష్ఠానం ఆయన ఎంపికను కూడా పరిశీలిస్తుందనే చాలామంది భావించారు. అయితే కొంత దూరం వచ్చిన తర్వాత పోటీ నుంచి ఆయన తప్పుకొనడంతో మిగిలిన ముగ్గురే రేస్ కొనసా గించారు. కొత్త సిఎం ఎంపికలో పార్టీలోని వివిధ వర్గాల మధ్య సమన్వయం కూర్చడంలో మాజీ సిఎం ఎకెఆంటోనీ కూడా కీలకపాత్ర పోషించారనే చెప్పాలి. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు తీర్మానం చేసి సిఎంఎంపిక బాధ్యతను అధిష్ఠానానికి అప్పగించడం కాంగ్రెస్‌లో అనాదిగా వస్తున్న సంప్రదాయం కావడంతో ఈసారి కూడా అలాగే చేశారు.అయితే సతీశన్‌కు ప్రత్యక్షంగా మద్దతుఇచ్చింది 20మంది ఎమ్మెల్యేలే కావడం, కెసి వైపు 40మందివరకుఉన్నారని తెలియడంతో సిఎంగా ఆయననే ఖరారు చేస్తారని అంతా భావించారు. రాష్ట్రంలో అదే ప్రచారమైంది కూడా. దానితో సతీశన్ అలుకబూనారు. పార్టీ అధ్యక్షుడైన ఖర్గే రెండుసార్లు తిరువనంతపురంలో అత్యవసర సమావేశాలు జరిపిసమస్య పరిష్క రించే ప్రయత్నాలు చేశారు. అయితే ఆ సమా వేశాలకు సతీశన్ దుమ్మా కొట్టడంతో పరిస్థితిలోని తీవ్రత ఖర్గేకు కూడా అర్థమైంది. సతీశన్‌కు కొత్త ఎమ్మెల్యేల మద్దతు తక్కువగా ఉన్నా రాష్ట్రమంతటి నుంచి కార్యకర్తల మద్దతు అధికం గానేఉంది. ప్రజాదరణ కూడా అయనకే ఎక్కువ.అందుకే ఏ ఎన్నికల్లోను ఆయన విఫలం కాలేదు.పార్టీ ఓడింది కానీ ఆయన ఓడిపోలేదు. యుడిఎఫ్ లో కీలక భాగస్వామ్య పక్షమైన ఐయుఎంఎల్ మద్దతు కూడా సతీశన్ కే దక్కింది. కూటమి లోని కేరళ కాంగ్రెస్,ఆరెస్పీ కూడా తమ మద్దతు సతీశన్ కే ప్రకటించడంతో పదకొండు రోజుల ప్రతిష్టంభన తర్వాత గత గురువారం సతీశన్ పేరును అధిష్ఠానం ప్రకటించింది. అది సహజం గానే మిగిలిన ఇద్దరిలో ఆగ్రహం తెప్పించింది. పైకి కెసి గంభీరంగానే కనిపించినా, రమేష్ చెన్నితల మాత్రం బహిరంగంగానే తన నిరసన ప్రకటించారు. పార్టీ అధిష్ఠానానికి అందకుండా అదృశ్యమయ్యారు. ఈ అసంతృప్తుల నడుమ రేపు( సోమవారం) సతీశన్ సిఎంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. వృత్తి రీత్యా హైకోర్టు న్యాయవాది అయిన సతీశన్ పార్టీలోని అసంతృప్తులకు ఎటువంటి మందువేసి ముందుకు వెళ్లగలరో చూడాలి. ●

# అసమ్మతి సెగలు!

బ్రిటన్

**గన్ని మోహన్**

దశాబ్దాలపాటు ప్రతిపక్షంలోనే ఉన్న లేబర్ పార్టీని అనూహ్య విజయంతో అధికారంలోకి తెచ్చిన బ్రిటన్‌ప్రధాని సర్ కీర్‌స్టార్మర్ ఇప్పుడు అసమ్మతి సెగలు ఎదుర్కొంటున్నారు. సొంత పార్టీలోనే ఆయన రాజీనామా చేయాలని పదవి నుంచి దిగిపోయి వేరొకరికి అవకాశం ఇవ్వాలన్న డిమాండ్ పెరుగుతోంది. అంతటితో ఆగకుండా స్టార్మర్ కేబినెట్‌లోని ఇద్దరు ముగ్గురు మంత్రుల రాజీనామాలకు సైతం దారితీసింది. బ్రిటన్ పార్లమెంటు హౌస్ ఆఫ్‌కామన్స్‌లో 403సీట్లతో ఆధిపత్యంలో ఉన్న లేబర్‌పార్టీ అధినేతగా కీర్ స్టార్మర్ 2024లో జరిగిన ఎన్నికల్లో బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి ఉక్రెయిన్, ఇరాన్, హర్మూజ్ వంటి ఇటీవలి సమస్యలను భౌగోళిక ఉద్రిక్తతలను తనదైన శైలిలో పరిష్కరించేందుకు కృషిచేస్తూ వచ్చారు. అయితే ఇటీవల జరిగిన బ్రిటన్ స్థానికసంస్థల ఎన్నికల్లో సుమారు 1500 మందికిపైగా కౌన్సిలర్లు ఓటమిని చవిచూడటంతో కీర్‌స్టార్మర్ నాయకత్వానికి అసమ్మతి సెగ తగిలింది. తన కేబినెట్‌లోని కీలకమైన వ్యక్తులు సైతం స్టార్మర్ రాజీనామాకు డిమాండ్ చేయడం ఆయనకు తలనొప్పులు తెచ్చినట్లయింది.అయితే స్టార్మర్ మాత్రం రాజీనామా చేసే ప్రసక్తేలేదని, ప్రభుత్వం యధావిధిగా కొనసాగుతుందని ప్రకటించి తన ధీమాను వ్యక్తంచేయడంతో అసమ్మతివాదులు తమ డిమాండ్‌కు మరింత పదును పెట్టారు.మాజీ డిప్యూటి ప్రధాని ఏంజెలారేనర్, మాజీ ఆరోగ్య మంత్రి వెస్ స్ట్రీటింగ్, గ్రేటర్ మాంచెస్టర్ మేయర్ ఆండి బర్న్‌హామ్, ఎంపి జెస్ ఫిలిప్స్,మరో నలుగురు జూనియర్‌మంత్రులు కూడా స్టార్మర్ పట్ల నిరసన తెలుపుతూ రాజీనామాలు చేసారు. మియాట్టా ఫాన్‌బుల్లెహ్ మొట్టమొదటి మంత్రిగా రాజీనామా చేసిన వారిలో ఉన్నారు. వీరిలో స్ట్రీటింగ్, మాజీ డిప్యూటి ప్రధాని ఏంజెలా రేనర్‌లు ఇప్పుడు కీర్‌స్టార్మర్ పదవికి పోటీపడుతున్నారు. ఇద్దరిలో డిప్యూటి ప్రధాని ఏంజెలా రేనర్ హౌసింగ్ మంత్రిగా ఉంటూ పదవిని దుర్వినియోగం చేసి పన్నుల చెల్లింపులో నిర్లక్ష్యం చూపించారన్న ఆరోపణలున్నాయి. 40వేల పౌండ్ల స్టాంప్ డ్యూటీ చెల్లించలేదన్న ఆరోపణలు మిన్నంటడంతో ఆమె తన నిజాయితీ ప్రదర్శించేందుకు చెల్లించి విమర్శలకు చెక్‌పెట్టారు. నిజానికి కీర్‌స్టార్మర్‌పై అసమ్మతి అభిశంసన తీసుకురావాలంటే ఉన్న ఎన్నికైన ఎంపిలు 403లో 20శాతం మంది అంటే 81 మందికి తక్కువకాకుండా పోటీ దారుకు మద్దతు ఇచ్చి ఉండాలి. అలా కాని పక్షంలో అభిశంసన కార్యాచరణ ప్రారంభించడానికి వీలు ఉండదు. ఇటీవలికాలంలో స్టార్మర్ తన సొంతపార్టీ నుంచే నిరసన ఎదుర్కొంటున్నారు.పార్టీ ఎంపిల ఒత్తిడి మేరకు అమలు చేయాల్సిన మూడు ప్రధాన పాలసీలను పెండింగ్‌లో ఉంచాల్సి వచ్చింది. అలాగే లార్డ్ మాండెల్సన్‌ను అమెరికాకు బ్రిటన్ అంబాసిడర్‌గా నియమించడం కూడా విమర్శలకు తావిచ్చింది. అమెరికా సెక్స్ నేరగాడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో మాండెల్సన్‌కు లింకులు



కీర్‌స్టార్మర్

ఉన్నాయన్న వాదనను లేబర్ ఎంపిలు తెరపైకి తీసుకువచ్చారు. రక్షణ రంగానికి సంబంధించిన 35కీలక బిల్లులు పార్లమెంటులో ప్రవేశపెట్టాల్సి ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో 150 మందికి పైగా లేబర్‌పార్టీ ఎంపిలు కీర్‌స్టార్మర్‌కే మద్దతు ఇచ్చారు. అభిశంసన తీసుకువచ్చి ఆయన పదవికి పోటీ చేయడానికి ఇది అనువైన సమయం కానే కాదని వారు నిరసనలను కొట్టిపారేసారు. వీటన్నింటికీ మూల కారణం స్థానిక ఎన్నికల్లో లేబర్ పార్టీ ఘోరపరాజయమేనని చెప్పాలి. అంతేకాకుండా బ్రిటన్‌లో పెరుగుతున్న ఇళ్ల కొరత, అద్దెల సమస్యతోపాటు ఆసుపత్రుల్లో చికిత్స కోసం వెళ్లాలంటే దీర్ఘకాలం వెయిటింగ్ వంటి వాటితో పాటు పన్నులభారం కూడా మోయలేనిదిగా తయారయింది. ఎన్నికల్లో స్టార్మర్ ఇచ్చిన హామీలు పార్టీపరంగా ఇచ్చిన భరోసా ఒక్కటి కూడా అమలు కావడం లేదన్నది ఎంపిల్లో పెరుగుతున్న అసమ్మతికి ప్రధాన కారణంగా నిలిచింది. స్థానిక ఎన్నికల్లో 1500 స్థానిక కౌన్సిల్ సీట్లలో రిఫార్మ్ యుకె పార్టీ 100 సీట్ల నుంచి ఒక్కసారిగా 1450 సీట్లకు పెరగడాన్ని లేబర్ పార్టీ తీవ్రంగా పరిగణించింది. ఇది పార్టీ వైఫల్యమా? లేక దేశాన్ని నడిపిస్తున్న పాలకుల వైఫల్యమా అంటూ పార్టీలోనే నిరసనగళం పెరిగింది. దేశంలో పెరుగుతున్న శరణార్థుల వలసలను కట్టడిచేయలేకపోయారన్నది కూడా కీర్ స్టార్మర్‌పై వస్తున్న ప్రధాన ఆరోపణ. గతఏడాది ఫ్రాన్స్‌తో చర్చించి ఎలాంటి పత్రాలులేని అక్రమ వలసదారులను వెనక్కి పంపించింది. అలాగే అమెరికా అంబాసిడర్‌గా మాండెల్సన్ నియామకం తీవ్ర నిరసనకు లోనయింది. ఎప్‌స్టీన్‌తో లింకులతోపాటు ఆర్థిక మార్కెట్ల అత్యంత కీలకమైన సమాచారాన్ని ఎప్‌స్టీన్‌కు అందించారన్న అభియోగాలు మాండెల్సన్‌పై ఉన్నాయి. 2006-07లో ఎదురైన ప్రపంచ ఆర్థిక సంక్షోభ కాలంలోనే మాండెల్సన్ తీరువిమర్శలకు గురిచేసింది. అయితే ఈ లింకులు, ఆర్థిక నేరాలపై కీర్‌స్టార్మర్ బహిరంగంగానే క్షమా పణలు చెప్పారు. ఈ సమస్య ముగిసిపోతుం దనుకున్నా బ్రిటన్ ఇప్సాస్ నిర్వహించిన ఒపీని యన్ పోల్‌లో స్టార్మర్ దిగిపోవడమే మేలన్న రేటింగ్ వచ్చింది. ప్రజల నుంచి సానుకూల రేటింగ్ కూడా భారీగా పడిపోవడంతో ఇదే అదనుగా సొంత పార్టీలోని అసమ్మతి దళం తన నిరసనగళాన్ని మరింత వేగవంతం చేసింది. రానురాను ఈ నిరసన గళం సంఖ్య 90కి దాటడంతో లేబర్‌పార్టీప్రధాని భవిష్యత్తు ఇపుడు ప్రశ్నార్థకమవుతుందా లేక అధిగమించే సత్తా అయనకు ఉందా అన్న ప్రశ్నలు చుట్టుముడు తున్నాయి. మొత్తంగా చూస్తే అద్వితీయ విజయంతో పార్టీని అధికారంలోకి తెచ్చిన లేబర్‌పార్టీ అధినేత కీర్ స్టార్మర్ అనతికాలంలోనే సొంత పార్టీ నుంచే అసమ్మతి సెగలు చవిచూడాల్సి వచ్చింది. ఆయన భవిష్యత్తు వ్యూహాలే ఆయన్ను పదవిలో కొనసాగిస్తాయని,ఇప్పుడు ఆయనకు ఢోకాలేదని మెజార్టీ నేతల నుంచి వస్తున్న మద్దతు ఆయనకు కొండంత భరోసాగా నిలుస్తోంది. ●

# రిటైర్మెంట్ ప్రయోజనాలు భిక్ష కాదు.. హక్కు!

**భరత్ చౌహాన్**

నీళ్లు, నిధులు, నియామకాలు.. ఈ మూడు సూత్రాలే పది విరామమెరుగని పోరాటానికి ఊపిరిపోశాయి. ఉమ్మడి రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాన్ని, మన నిధులను మళ్లించడాన్ని, మన ఉద్యోగాలను కొల్లగొట్టడాన్ని కళ్లారా చూసిన తెలంగాణ ఉద్యోగి, పెన్నును ఆయుధంగా మలిచి ఉద్యమ క్షేత్రంలోకి దూకాడు.'సకల జనులసమ్మె'తో యావత్ దేశాన్ని కదిలించి, స్వరాష్ట్రం వస్తే మన నిధులు మనకే ఉంటాయని, మన కష్టార్జితం పరాయి పాలు కాదని, వృద్ధాప్యంలో మన ఆత్మగౌరవం కాపాడబడుతుందని కలగన్నాడు. నాడు పాలమూరు గడ్డ నుంచి ఆదిలాబాద్ అడవుల దాకా వినిపించిన 'జై తెలంగాణ' నినాదం వెనుక.. రేపటి తరం బాగుండాలి, రిటైర్మెంట్ తర్వాత కూడా మన బతుకులు హుందాగా ఉండాలన్న గొప్ప ఆశయం ఉంది. కానీ, ఆనాడు ఉమ్మడి పాలనలో జరిగిన 'దోపిడీ' నుంచి బయటపడి, స్వరాష్ట్రంలో సాధించుకున్న మన కొలువుల్లో సైతం నేడు రిటైర్డ్ ఉద్యోగి తన సొంత డబ్బు కోసం ఆఫీసుల చుట్టూ, ట్రెజరీల చుట్టూ తిరగాల్సి రావడం ఒక చారిత్రక విషాదం. ప్రభుత్వ యంత్రాంగానికి వెన్నెముక వంటి వారు ఉద్యోగులు. దశాబ్దాల కాలం పాటు తమ జీవితాన్ని, మేధస్సును ప్రభుత్వ సేవకే అంకితం చేసిన వ్యక్తి, వృద్ధాప్యంలో ప్రశాంతంగా గడపాలని ఆశిస్తూ రిటైర్మెంట్‌ను ఎదురుచూస్తాడు. సగటు వేతనజీవికి రిటైర్మెంట్ అనేది ఒక తీపి జ్ఞాపకం కావాలి. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఆ ఆశ నెరవేరడం లేదు. అది ఒక పీడకలగా మారుతోంది. ఉద్యోగ విరమణ చేసిన రోజే అందాల్సిన గ్రాట్యుటీ, కమ్యూటేషన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ వంటి ఆర్థిక ప్రయోజనాలు నెలల తరబడి, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండటం వల్ల ఈ దశ గౌరవప్రదమైన విశ్రాంతి కాలంగా కాకుండా ఆందోళనల కాలంగా మారుతోంది. ఈ పరిస్థితి కేవలం పరిపాలనా లోపం కాదు, అది ఒక తీవ్రమైన సామాజిక-ఆర్థిక సంక్షోభంగా మారుతోంది. జీతం ఆగిన రోజే సమస్య మొదలైతే.. అది వ్యక్తి తప్పు కాదు, వ్యవస్థ వైఫల్యం! ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో రిటైర్డ్ ఉద్యోగులు తమ సొంత డబ్బుల కోసం ఎదురు చూస్తున్నారు. అంచనాల ప్రకారం సుమారు 25 వేల నుండి 30 వేల మంది వరకు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఒక్కో ఉద్యోగికి సగటున రూ.46 లక్షల నుండి రూ.68 లక్షల వరకు రావాల్సి ఉండగా, మొత్తం పెండింగ్ బకాయిలు రూ.10,000 కోట్ల నుండి రూ.15,000 కోట్ల వరకు ఉండవచ్చని అంచనా. ఈ భారీ మొత్తాన్నిప్రభుత్వం ఒకేసారి విడుదల చేయలేకపోవడం వల్ల చెల్లింపులు నిరవధికంగా వాయిదా పడుతున్నాయి.ఈ ఆలస్యం వల్ల కలిగే ప్రభావం కేవలం ఆర్థిక పరిమితిలోనే నిలవడం లేదు. చాలామంది ఉద్యోగులు తమ పిల్లల పెళ్లిళ్లు, ఉన్నత విద్య, ఇల్లు నిర్మాణం వంటి ముఖ్యమైన జీవిత అవసరాలను రిటైర్మెంట్ డబ్బులతోనే అనుసంధానించుకుంటారు. డబ్బులు సమయానికి అందకపోవడంతో వారు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీకి అప్పులు తీసుకోవాల్సి వస్తోంది. నెలకు 2నుండి 3శాతం వరకు వడ్డీ చెల్లించాల్సి రావడంతో, కొద్ది కాలంలోనే లక్షల రూపాయల నష్టం వాటిల్లుతోంది. ఉదాహరణకు, ఒక ఉద్యోగికి రావాల్సిన రూ.50లక్షలు రెండు సంవత్సరాలు ఆలస్యమైతే, అతను కోల్పోయే వడ్డీ లేదా చెల్లించే వడ్డీ భారం రూ.10 నుండి రూ.15 లక్షల వరకు చేరుతోంది. అంటే, తన జీవితకాల కష్టానికి వచ్చిన సంపాదనలోనే ఒక ముఖ్యమైన భాగం నష్టపోతున్నాడు. ఉద్యోగులు తమ అత్యవసర అవసరాల కోసం (పిల్లల పెళ్లిళ్లు, వైద్యం) తమ సొంత జీతం నుండి దాచుకున్న జిపిఎఫ్,టిఎస్‌జిఎల్ లోన్ల కోసం దరఖాస్తు చేసుకున్నా, అవి నెలల తరబడి ట్రెజరీలో పెండింగ్‌లో ఉంటున్నాయి. ప్రభుత్వ యంత్రాంగం దగ్గర నిధులకొరత వల్ల ఇవి క్లియర్ కావడం లేదన్నది బహిరంగ రహస్యం. ఇక ఆరోగ్యపరంగా పరిస్థితి మరింత విషమంగా మారుతోంది. వృద్ధాప్యంలో సహజంగా వచ్చే గుండె, కిడ్నీ, షుగర్ వంటి వ్యాధులకు




చికిత్స చేయించుకోవడానికి కూడా చేతిలో డబ్బు లేక చాలామంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరైన సమయంలో వైద్యం అందక ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. ఇదే సమయంలో, జీవితాంతం గౌరవంగా పనిచేసిన వ్యక్తి రిటైర్మెంట్ తర్వాత ఆర్థిక కష్టాల వల్ల ఇతరుల ముందు చేయి చాచాల్సి రావడం అతని ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోంది. కుటుంబాల్లో ఉద్రిక్తతలు పెరుగుతూ, మానసిక ఆందోళనలు తీవ్రమవుతున్నాయి. తెలంగాణలోని ఉపాధ్యాయ సంఘాలు నిరంతరం ఈ అంశంపై పోరాడుతున్నాయి. రిటైర్ అయిన తర్వాత కూడా నెలల తరబడి పెన్షన్ సెటిల్మెంట్ కాకపోవడం, పెండింగ్ బిల్లుల కోసం ఆఫీసుల చుట్టూ తిరగడం వల్ల వారు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారు. చట్టపరంగా చూస్తే, ఈ పరిస్థితి మరింత ఆందోళన కలిగించేది. పెన్షన్ రిటైర్మెంట్ ప్రయోజనాలు ప్రభుత్వం ఇచ్చే దానం కావు, అవి ఉద్యోగి హక్కులు. ఈ విషయాన్ని సుప్రీంకోర్టు కూడా స్పష్టంగా పేర్కొంది.స్టేట్ ఆఫ్ జార్ఖండ్ వర్సెస్ జితేంద్ర కుమార్ శ్రీవాస్తవ (2013)" కేసులో,పెన్షన్, గ్రాట్యుటీ అనేవి ప్రభుత్వం ఇచ్చే బహుమానం కాదని, అవి ఉద్యోగి రాజ్యాంగ బద్ధమైన ఆస్తి హక్కు అని ధర్మాసనం తేల్చిచెప్పింది.అలాగే గౌరవంగా జీవించే హక్కు ప్రతి పౌరుడికి ఉందని, ఆర్థిక ఇబ్బందులను సాకుగా చూపి ఈ హక్కులను ఆలస్యం చేయరాదని స్పష్టం చేసింది. అంతేకాకుండా పేమెంట్ ఆఫ్ గ్రాట్యుటీ యాక్ట్ ప్రకారం రిటైర్మెంట్ అయిన 30 రోజుల లోపు చెల్లింపులు పూర్తి చేయాలి. జాప్యం జరిగితే తగిన వడ్డీతో కలిపి చెల్లించడం చట్టబద్ధమైన బాధ్యత. ఈ చట్టపరమైన హెచ్చరికల నేపథ్యంలో కూడా పరిస్థితి మారకపోవడం గమనార్హం. ఈ సమస్య తీవ్రత ఎంతలా ఉందంటే, ఇటీవల ఏప్రిల్ 9, 2026 నాటికి పెండింగ్‌లో ఉన్న రిటైర్మెంట్ బకాయిలన్నీ చెల్లించాలని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి గడువు విధించింది. సుమారు 3,650 మంది రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించి పేమెంట్ టోకెన్లు జారీ అయినా, కేవలం వెయ్యి మందికి మాత్రమే చెల్లింపులు జరిగాయి. మిగిలిన 2,600 మంది ఇప్పటికీ ఎదురుచూస్తూనే ఉన్నారు. 80మందికి పైగా ఉద్యోగులు తమ సొంత డబ్బు అందకుండానే మరణించారని కోర్టు ఆవేదన వ్యక్తంచేసింది. ప్రస్తుతం తెలంగాణలో డిఎ బకాయిలు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల జనవరి 2026లో ప్రభుత్వం ఒక ఉత్తర్వు (బి.వీ.) ఇచ్చింది. దీని ప్రకారం డిఎ బకాయిలను ఏప్రిల్ 2026లోపు రిటైర్ అయ్యేవారికి 30సమాన వాయిదాలలో చెల్లిస్తామని చెప్పింది. అంటే తన సొంత డబ్బు కోసం ఒక రిటైర్డ్ ఉద్యోగి మరో రెండేళ్ల పాటు వాయిదాల కోసం వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో, రిటైర్మెంట్ బకాయిల చెల్లింపును వాయిదా వేయడానికి ప్రభుత్వం విరమణ వయస్సును 61 నుండి 64ఏళ్లకు పెంచే ఆలోచనలో ఉందన్న వార్తలు ఒకవైపు ఉద్యోగుల్లో, మరోవైపు నిరుద్యోగ యువతలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఈ జాప్యం కేవలం అంకెలకు సంబంధించిన విషయం కాదు, దీని వెనుక వేలకుటుంబాల కన్నీళ్లు మానసిక వేదన దాగి ఉన్నాయి.ఒక ఉద్యోగి రిటైర్ అయిన మరుసటి నెల నుండే అతని వేతనం పెన్షన్ పేరుతో సగానికి తగ్గిపోతుంది. ఒకవైపు ఆదాయం సగానికి పడిపోయి, మరోవైపు రావలసిన లక్షలాది రూపాయల నిధులు అందక, అప్పటికే చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక సగటు ఉద్యోగి పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ఇన్నాళ్లూ సమాజంలోతలెత్తుకుని బతికిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు నేడు తమ సొంత డబ్బు కోసం అధికారుల చుట్టూ, బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ఆత్మగౌరవాన్ని కోల్పోతున్నారు. మొత్తంగా చూస్తే, ఇది కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాదు, ఒక మానవీయ సంక్షోభం. ఒక రాష్ట్రం అభివృద్ధి చెందిందని చెప్పాలంటే, అక్కడ పనిచేసి విరమించిన వృద్ధు లను ఆ ప్రభుత్వం ఎంత గౌరవంగా చూసుకుంటుందో దానిపైనే ఆధారపడి ఉంటుంది. జీవితాంతం సేవ చేసిన ఉద్యోగి రిటైర్మెంట్ తర్వాత కూడా గౌరవంగా, ఆర్థిక భద్రతతో జీవించేలా చేయడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత. అందువల్ల ప్రభుత్వం తక్షణమే స్పందించి, రిటైర్మెంట్ ప్రయోజనాల చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని నివారించడానికి దృఢమైన చర్యలు తీసుకోవాలి. చెల్లింపులు జరిగేవరకు సర్వీసు పొడిగింపువంటి సృజనాత్మక నిర్ణయాలను పరిశీలించి అమలుచేస్తే,ఉద్యోగులలో నమ్మకం పునరుద్ధరించబడుతుంది. ●

# విజయవాడ వార్త

## ప్లాస్టిక్ రహిత సమాజానికి పచ్చని పరిశ్రమలకు చేయూతనిద్దాం

### స్వచ్ఛఆంధ్ర స్వర్ణఆంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, మే 16 (ప్రభాతవార్త) :** పర్యావరణ పరిరక్షణతో పాటు ఉపాధి అవకాశాల సృష్టికి దోహదపడే గ్రీన్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్‌ను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని, ఈ దిశగా ఔత్సాహికులకు చేయూతనివ్వాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.శనివారం కంచికచెర్ల



మండలం, పరిటాల గ్రామ చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం (ఎస్‌డబ్ల్యూపీసీ) వద్ద పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని ప్రాంగణంలో మొక్కలు నాటారు. అంగన్వాడీ, వైద్య ఆరోగ్యం, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలు, వర్మీ కంపోస్టు తదితర స్టాళ్లను సందర్శించారు. కార్యక్రమానికి హాజరైన వారితో స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. తడిచెత్త, పొడి చెత్తను వేరుచేసి ఇస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న మహిళలను సత్కరించారు. గ్రీన్ అంబాసిడర్లకు నిత్యావసర సరుకులు అందజేశారు. ప్లాస్టిక్‌ను స్వచ్ఛ రథానికి అందజేయగా బదులుగా పుస్తకాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్రమైన నష్టం కలుగుతోందని, భూమి, నీరు, గాలి కాలుష్యానికి ఇది ప్రధాన కారణంగా మారుతోందని పేర్కొన్నారు. ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణహిత ఉత్పత్తులను వినియోగించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించవద్దని కోరారు. స్వయం ఉపాధి దిశగా యువత గ్రీన్ పరిశ్రమలపై దృష్టి సారించాలని, పేపర్ బ్యాగులు, జ్యూట్ ఉత్పత్తులు, సహజ సిద్ధ పదార్థాలతో తయారయ్యే వస్తువులకు ప్రోత్సాహం పెరుగుతోందని తెలిపారు. రీసైక్లింగ్, కంపోస్టింగ్, అప్ సైక్లింగ్, రిపైర్ అండ్ రీయూజ్ వ్యాపారాలపై దృష్టిసారించేలా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ఇలాంటి పరిశ్రమలు పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా ఆర్థికాభివృద్ధికి కూడా తోడ్పడతాయని అన్నారు. కార్యక్రమంలో డీపీవో పి.లావణ్యకుమారి, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, స్థానిక అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల ఉపయోగాలు తెలుసుకోండ

### లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల గ్రంథ పాలకుడు డాక్టర్ తాడేపు సాంబశివరావు

**మైలవరం, మే 16, ప్రభాతవార్త :** గ్రంథాలయాల వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమంలో భాగంగా మైలవరం శాఖా గ్రంధాలయం ముందు శుక్రవారం ఉదయం విద్యార్థినీ విద్యార్థులకు కథల పుస్తకాలు చారిత్రిక అవసరం చదివించడం చెప్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైలవరం లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల గ్రంథ పాలకుడు డాక్టర్ తాడేపు సాంబశివరావు హాజరై వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థినీ విద్యార్థులు గ్రంధాలయాలు ఉపయోగాలు తెలుసుకోవడం మంచిదని ఉపయోగాలు మరియు డిజిటల్ ఇండియా గురించి క్షుణ్ణంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సైకిల్ బాట పట్టిన అధికార యంత్రాంగం

### ఇక ప్రతి శుక్రవారం నో వెహికల్ డే

**విజయవాడ, మే 16, (ప్రభాతవార్త):** దేశ ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన పిలుపు మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలతో కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల యావత్ అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు పొదుపుబాట పట్టారు. ప్రతి శుక్రవారం "నో వెహికల్ డే" గా ప్రకటించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు పెను భారంగా మారుతున్న పెట్రోలియం కొనుగోలును తగ్గించాలని, తద్వారా డాలర్ తో రూపాయి మారకం విలువను పెంచేందుకు ప్రధాని పలు పొదుపు సూచనలు చేసిన విషయం తెలిసిందే. యుద్ధాల కారణంగా రానున్న పెట్రోలియం సంక్షోభం నుంచి బయటపడాలంటే పెట్రోలు, డీజిల్ వాడకాలను తప్పనసరిగా తగ్గించాల్సిందే. దీనిని దృష్టిలో ఉంచుకుని కలెక్టర్లు మొదలు ప్రజాప్రతినిధులు సైతం తమ వంతు బాధ్యతగా కార్లు, పెట్రోలు బైకులను పక్కన పెట్టి సైకిల్ బాట పట్టారు. కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలజీ ఇక్కడ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే కాలుష్య నివారణ చర్యలలో భాగంగా సైకిల్ ను వినియోగించాలని పిలుపునిచ్చి, వారానికి ఒకరోజు జిల్లా అధికారులు కూడా కార్యాలయానికి సైకిల్ పై రావాలని సూచించారు. తాను సైతం క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టరేట్ కు సైకిల్ పై వచ్చేవారు. జాయింట్ కలెక్టర్ ఎన్.నవీన్ సైతం సైకిల్ పై కార్యాలయానికి వస్తున్నారు. ఇప్పుడు ప్రధాని నరేంద్రమోడీ పిలుపుతో కృష్ణా జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ప్రతినిధులు సైతం సైకిల్ బాట పట్టారు. స్థానిక మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసి ఛైర్మన్ కొనకళ్ళ నారాయణతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు సైకిల్ పైనే బందరులో పర్యటించారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సైతం నియోజకవర్గ పర్యటనలో సైకిల్ పైనే కొనసాగిస్తున్నారు. కాగా,




ఎన్టీఆర్ జిల్లాలోనూ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఇంధన పొదుపు బాట పట్టారు. తొలుత తన డీజిల్ వాహనాన్ని మార్చి నూతనంగా ఎలక్ట్రిక్ కారును కొనుగోలు చేసి వినియోగిస్తున్నారు. ఇప్పుడు తన క్యాంపు ఆఫీసు నుంచి కలెక్టరేట్ కు సైకిల్ పై వచ్చి ఇంధన పొదుపు గురించి తెలియచేశారు. తమ వంతు బాధ్యతగా పౌరులంతా పెట్రోలు, డీజిల్ వాహనాల వాడకాన్ని తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి శుక్రవారం "నో వెహికల్ డే" ను పాటించేలా అధికారులను, పౌరులను ప్రోత్సహిస్తున్నామని, స్థానికంగా సందర్శనలు, తనిఖీలకు




విద్యుత్ సైకిళ్లు, అదేవిధంగా దూర ప్రాంతాలకు విద్యుత్ వాహనాలను వినియోగించేలా అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. దేశ భవిష్యత్తు దృష్ట్యా ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్థిక పొదుపును సాధించే జీవనశైలిని అలవరచుకోవాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో ప్రభుత్వ యంత్రాంగం ముందుండి ప్రజలకు ఆదర్శంగా నిలుస్తుందని స్పష్టం చేశారు. తాను ఇప్పటికే రెండు చిట్టి పాంథర్ విద్యుత్ సైకిళ్లను కొనుగోలు చేశామని, ఒక్కసారి ఛార్జ్ చేస్తే ఈ సైకిల్‌పై ఏకధాటిగా 40 కి.మీ. ప్రయాణించవచ్చన్నారు. విద్యుత్ వాహనాల సమాచారాన్ని తెలుసుకోవాలనుకునేవారు కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

## పశుగ్రాస కొరతపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

విజయవాడ తూర్పు, మే 16 (ప్రభాతవార్త): ఎన్టీఆర్ జిల్లాలో రాబోవు 120 రోజులకు గాను పశుగ్రాస అత్యవసర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీ శా పేర్కొన్నారు. వేసవి తీవ్రత, "ఎల్ నినో" దృష్ట్యా ఎన్టీఆర్ జిల్లాలోని పశు సంపదకు రాబోవు 120 రోజులకు అవసరమయ్యే పశుగ్రాసాన్ని, లభ్యతను బేరీజువేసి పశుగ్రాసాల లభ్యత తక్కువగా ఉన్న మండలాలు మరియు గ్రామాలను గుర్తించి, ఆ గ్రామాలలోని పశు సంపదకు పశుగ్రాస లోటు పూర్చేందుకుగాను ప్రణాళికను సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 3, 2 1, 0 6 8 పశు సంపద యూనిట్లు ఉండగా వీటికి రాబోవు 120 రోజులలో 1,9 2,6 4 1 టన్నుల పశుగ్రాసం అవసరం ఉండగా వివిధ వనరుల ద్వారా 2,33,856 టన్నుల పశుగ్రాసం లభ్యం అవుతోందని, దాదాపు 40 వేల టన్నుల పశుగ్రాసం మిగులు ఉన్నప్పటికీ రాబోవు "ఎల్ నినో" దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో 50 మెట్రిక్ టన్నుల "హైబ్రిడ్ జొన్న మల్టీ కట్" పశుగ్రాస విత్తనాలను 75 శాతం రాయితీ పై రైతులకు అందజేయడానికి, 1000 మెట్రిక్ టన్నుల పశు దాణాను 50 శాతం రాయితీ పై అందజేయడానికి, పి.ఎం.డి.ఎస్ ద్వారా 42,000 ఎకరాలలో పశుగ్రాసాన్ని పెంచడం ద్వారా, విబిజి రాంజీ "హరిత గోపాలం" పథకం ద్వారా 1000 ఎకరాలలో పశుగ్రాస పెంపకానికి మరియు పశుగ్రాస వృధాను నివారించుట కొరకు 100 చాఫ్ కట్టర్స్ (ఒక్కో దాని విలువ రూ.33,970/) రైతులకు అందజేయుటకు ప్రణాళికను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రణాళిక ద్వారా పశుగ్రాస లోటును సమర్థవంతంగా నివారించగలమని చెప్పారు. ఇప్పటికే 20 మెట్రిక్ టన్నుల పశుగ్రాస విత్తనాలను 75 రాయితీపై పంపిణీకి సిద్ధం చేశామని, 534 మెట్రిక్ టన్నుల పశుదాణాను 50 రాయితీ పై రైతులకు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని డాక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.

## ఎమ్మెల్యే కొలికపూడి గుడ్‌మార్నింగ్ తిరువూరుకు విశేష స్పందన

**ఎ కొండూరు, మే 16, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరు పట్టణంలో చేపట్టిన గుడ్‌మార్నింగ్ తిరువూరు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. తిరువూరు పట్టణంలో శనివారం 12, 13 వార్డుల్లో



విస్తృతంగా పర్యటించి ప్రజలతో మమేకమై సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం పట్ల ఆయా వార్డుల్లో ప్రజల వినతులు అభివృద్ధి పనులపై అధికారులకు తక్షణ ఆదేశాలు ఇవ్వడం పట్ల వార్డుల్లో ప్రజలు ఎమ్మెల్యే తీరును ప్రశంసించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ సిఎం చంద్రబాబు మేరకు పెట్రోల్ డీజిల్ ఇంధన కొరతను దృష్టిలో పెట్టుకుని పిఎం సిఎంల ఆచరణ స్ఫూర్తిగా కార్లకు బదులుగా సైకిల్‌పై వార్డుల్లో పర్యటించడం పట్ల ప్రజల్లో హర్షాతిరేఖాలు వ్యక్తం చేశారు. 13వ వార్డులో ముత్యాలమ్మ గుడివద్ద ఎన్టీఆర్ విగ్రహం పక్కన బోర్‌వెల్ ఏర్పాటు విషయాన్ని పరిశీలించి ఆర్‌సిసి పైపులు కనెక్టింగ్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

**కంచికచర్ల మే 16, ప్రభాతవార్త:** కంచికచర్ల మండలం, పరిటాల గ్రామంలో శనివారం ఏర్పాటుచేసిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లోక్ష్మీశ పాల్గొన్నారు. చెత్త నుంచి సంపద దృష్టి కేంద్రం వద్ద పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ మొక్కలు నాటారు. అంగన్వాడీ, వైద్య ఆరోగ్యం, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలు, వర్మీ కంపోస్టు తదితర స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారితో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తడిచెత్త పొడి చెత్తను వేరు చేసి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న మహిళలను నిత్యావసర సరుకులు అందజేశారు. ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌కు చేరిన ప్లాస్టిక్‌ను స్వచ్ఛ రథానికి అందజేయగా బదులుగా పుస్తకాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్రమైన నష్టం కలుగుతోందనిన, భూమి, నీరు, గాలి కాలుష్యానికి ఇది ప్రధాన కారణంగా మారుతోందని పేర్కొన్నారు. ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణహిత ఉత్పత్తులను వినియోగించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించవద్దని కోరారు. అదేవిధంగా స్వయం ఉపాధి దిశగా యువత గ్రీన్ పరిశ్రమలపై దృష్టి సారించాలని, పేపర్‌బ్యాగులు, జ్యూట్ ఉత్పత్తులు, సహజ సిద్ధ పదార్థాలతో తయారయ్యే వస్తువులకు ప్రోత్సాహం పెరుగుతోందని



తెలిపారు. రీసైక్లింగ్, కంపోస్టింగ్, అప్‌సైక్లింగ్, రిపైర్ అండ్ రీయూజ్ వ్యాపారాలపై దృష్టిసారించేలా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ఇలాంటి పరిశ్రమలు పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా ఆర్థికాభివృద్ధికి కూడా తోడ్పడతాయని అన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీపీవో పి.లావణ్యకుమారి, డీఆర్‌డీఏ పీడీఏఎన్‌వీ నాంచారావు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ, ఇన్చార్జ్ తహసిల్దార్ మానస, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, స్థానిక అధికారులు , ప్రజలు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ పెట్రో డీజిల్ ధరలను పెంచి ప్రజలను మోసం చేశారు

### సిపిఎం కార్యదర్శి పానెం విమర్శ

**ఎ కొండూరు, మే 16, ప్రభాతవార్త :** చమురు సంస్థలు దారుణంగా లీటర్‌కు రూ.3చొప్పున పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు వెంటనే రద్దు అనే పేరుతో ప్రజల సంపదకు కార్పోరేట్ శక్తులను దోచిపెట్టేందుకు పన్నాంగం పన్నాడని ఆనందరావు ఆరోపించారు. 5రాష్ట్రాల ఎన్నికల



చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండల చీమలపాడు మెయిన్ సెంటర్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పానెం ఆనందరావు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డీజిల్ పెట్రోల్ ధరలు పెంచడం సామాన్య పేద మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం వేఇస ప్రజలపై మోయలేని భారం వేసి నడ్డి విరిచిందని ఆనందరావు విమర్శించారు. ప్రధాని మోడీ ఆయిల్ పొదుపు ముందు పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచబోమని హామీ యిచ్చి ఎన్నికల తర్వాత ఆయిల్ ధరలు పెంచి ప్రజలను మోసం చేశాడని కేంద్రంలో భాగస్వామ్యంగా ఉన్న చంద్రబాబు పవన్ కూడా దీనికి బాధ్యత వహించాలని ఆనందరావు ఆక్షేపించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జె.వెంకటేశ్వరరావు ఎస్.సోములు, పి.వెంకటేశ్వరరావు, ఎం.నాగరాజు, పి.సంజీవరావు, ఎం.వెంకటేశ్వరరావు, పి.లెనినన, ఎం.చిట్టిబాబు, నిర్మల, మంగణ, బి.బిక్షాలు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల జాబితా, ఇళ్ల గణన ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ లక్ష్మీశ

**కంచికచర్ల మే 16, ప్రభాతవార్త:** మార్గదర్శకాల ప్రకారం జనగణన-2027 ప్రక్రియకు సంబంధించిన దశల వారీగా ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జవాబు దారీతనంతో జరుగుతోందని కలెక్టర్



డా.జి.లక్ష్మీశ, సెన్సస్ జేడీ జి.ప్రసన్నకుమార్ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ, జేడీ ప్రసన్న కుమార్‌లు శనివారం కంచికచర్లలో జరుగుతున్న ఇళ్ల జాబితా, ఇళ్ల గణన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటికి సర్వే నిమిత్తం వచ్చే సిబ్బందికి సరైన పూర్తి వివరాలను తప్పనిసరిగా అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అత్యంత కచ్చితత్వంతో తప్పులు లేకుండా డేటాను నమోదు చేయాలని నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. జనగణన అనేది దేశ ప్రగతి, ప్రణాళికా రూపకల్పనకు అత్యంత కీలకమైన ప్రక్రియ అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి, విద్య, వైద్య, వైద్యం, ఉపాధి, గృహ నిర్మాణం వంటి రంగాల్లో భవిష్యత్ కార్యాచరణకు జనగణన గణాంకాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. సెన్సస్ జేడీ జి.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ జనగణనలో ప్రతి సమాచారం విలువైనదని, ప్రజల సహకారంతోనే సమగ్ర గణాంకాలు సిద్ధమవుతాయని ఫీల్డ్ స్థాయిలో సిబ్బంది నిబద్ధత తో పనిచేసి నాణ్యమైన డేటా సేకరణకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వీఎంసీ సెన్సస్ ఇంచార్జ్ వెంకటరమణ, రూరల్ ఇన్‌చార్జ్ స్వాతి, ఇన్చార్జ్ తహసిల్దార్ మానస, ఎంపీడీవో, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్లలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

**విజయవాడ కార్పొరేషన్,మే 16,ప్రభాతవార్త :** స్వర్ణాంధ్ర,స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్,పరిసర ప్రాంతాలను ఎన్టీఆర్ జిల్లా పోలీసులు శనివారం శుభ్రం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర,స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ప్లాస్టిక్ ఫ్రీ స్టేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా సిపి రాజశేఖరబాబు సూచనల మేరకు ప్లాస్టిక్ ఫ్రీ స్టేట్ అనే నినాదంతో నేడు అన్ని పోలీస్ స్టేషన్లను,ఏసిపి ఆఫీసుల్లోను,డిసిపి ఆఫీసుల్లో, ఎస్‌బి, సిసిఆర్‌బి,ఏఆర్ ఆఫీసుల పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ స్టేషన్లు, ఆఫీస్,క్వార్టర్స్ పరిసరాలను శుభ్రం చేసి



ప్లాస్టిక్ కవర్లు,కప్పులు,ప్లేటులు,గ్రస్టాలు,స్పూన్లు,వాడకాన్ని తగ్గించి ప్రత్యామ్నాయ జనపనార చెంచులు,కాగితపు సంచులు,కాగితపు కప్పులు,పునర్వినియోగం,పర్యావరణ ప్రతా్యమ్నాయాలను ఏర్పాటు చేసుకోవడం అందరికీ అవగాహ పెంపొందించడం,ఇంటి పరిసరాల్లో,ఆఫీసు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనుటకు తీసుకోవల్సిన చర్యలు గురించి సిబ్బందికి తెలియపర్చారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా తమతో పాటు,చుట్టుపక్కల వారికి కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి,పర్యావరణ ప్రత్యామ్నాయాలను ఉపయోగించేలా చర్యలు చేపట్టాలని,అవగాహన పెంపొందించడంలో తమ వంతు కృషి చేస్తామని పోలీసు అధికారులు,సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.

## పటమటలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

**విజయవాడ కార్పొరేషన్,మే 16,ప్రభాతవార్త :** ప్రజలు పర్యావరణహితమైన గుడ్డ సంచులనే వాడాలని,తమతో పాటు బయటకు వెళ్ళేటప్పుడు గుడ్డ సంచులనే తమతో పాటు తీసుకెళ్ళడం ఒక అలవాటుగా మార్చుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు.ఆయన ఆధ్వర్యంలో కోనేరు బసవయ్య చౌదరి హౌస్కైస్కూలు,పటమటలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ




సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నగరంలో ఇప్పటికే పూర్తిగా నిషేధించామని, ప్రజలు కూడా వారి తరపున సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ని వాడకుండా కేవలం పర్యావరణహితమైన వస్తువులనే వాడాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2025లో విజయవాడ నగరానికి ఉత్తమమైన స్థానం రావాలంటే ప్రజలు వారి అభిప్రాయాలను తెలపాలని, ప్రతి ఒక్కరు విజయవాడకి ఓటు వేయాలన్నారు. ఏపి పొల్యూషన్ బోర్డు వారి సౌజన్యంతో గుడ్డ సంచులను లాంచ్ చేయడమే కాకుండా అక్కడకు వచ్చిన ప్రజలందరికీ గుడ్డ సంచులను పంచి కేవలం గుడ్డ సంచులను వాడమని వాళ్ళందరికి విన్నవించారు. ఈ సంవత్సరపు జాతీయ డెంగ్యూ దినోత్సవం థీమ్ 'తనిఖీ చేయండి-శుభ్రపర్చండి- మూతపెట్టండి' డెంగ్యూ వ్యాధి ఏడెస్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుంది.ఈ దోమలు శుభ్రమైన నీటి నిల్వలో పెరుగుతాయని, అందువల్ల ప్రజలు తమ ఇళ్ళ పరిసరాల్లో కూలర్లు,పూల కుండీలు,కొబ్బరి చెక్కలు,పాతటైర్లు, ఫ్రిజ్ ట్రేలు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. , కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ జలు ఆరోగ్యంగా ఉండాలంటే సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానేయాలని ముఖ్యంగా డిస్పోజబుల్ గ్లాసుల్లో,పేపర్ ప్లేటుల్లో వేడి వేడి ఆహారం తినడం వల్ల వాటిపై ఉన్న ప్లాస్టిక్ పూత కరిగి అది శరీరం లోకి ప్రవేశించి అవి క్యాన్సర్ కణాలుగా మారే అవకాశం ఉంటాయని, కావున సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను ఖచ్చితంగా నిషేధించాలని అందరికీ పిలుపునిచ్చారు. అంతేకాకుండా అందరికి అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిండకుండా ఉండాలంటే ఇంట్లో ఉన్న ఆడవాళ్ళు, శానిటరీ నాప్‌కిన్లు,ప్లాస్టిక్ బాటిళ్ళు వేయకూడ దన్నారు. మొట్టమొదటిసారిగా పర్యావరణ పరిరక్షణకు సిఎం చంద్రబాబునాయుడు తీసుకున్న మొదటి అడుగని,ఆంధ్రప్రదేశ్‌ని హరితాంధ్రప్రదేశ్ దిశగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఇప్పుడు కాకుండా గతంలో సిఎంగా పనిచేసినప్పుడు కూడా మొదలు పెట్టారన్నారు. కార్యక్రమంలో జోనల్ కమీషనర్ కె.షమ్మీ,చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు,చీఫ్ ఇంజనీర్(ఇంచార్జి) పి.సత్యకుమారి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలనాయక్,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇంజనీర్ శ్రీనివాస్,వన్ ఎర్త్ వన్ లైఫ్ సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాసేవలో కొల్లా జయశ్రీ

**విజయవాడ, మే 16, ప్రభాతవార్త :** ప్రముఖ మహిళా న్యాయవాది ప్రజా సేవలో అనేక అవార్డులు అందుకున్న కొల్ల జయశ్రీ ప్రతి సంవత్సరం మండే వేసవిలో పాదచారులకు మరియు వాహనదారులకు దాహార్తిని తీర్చే చల్లని మజ్జిగ పంపిణీ గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తూ వస్తున్నారు. అదే స్ఫూర్తితో 60 రోజులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆ క్రమంలో వాకర్స్ డిస్టిక్ గవర్నర్ శ్రీనివాసరాజు ముఖ్య అతిథిగా సేవ నిర్వహించిన క్రమంలో ఆయన మాట్లాడుతూ పేద పాదచారులకు దాహార్తిని తీర్చటం ఎంతో పుణ్యదాయకమని ఈ



సేవకు సహకరించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు కొల్లా జయశ్రీ తరపున కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో సహకరించిన కోటేశ్వరరావుకి కొల్లా జయశ్రీ గారు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బి.ఆంజనేయరాజు రమాదేవి తదితరులు సహకరించి సేవ చేసి పాల్గొన్నారు.

## మోటరోలా తొలి ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ మోటరోలా రేజర్ ఫోల్డ్

**విజయవాడ, మే 16, ప్రభాతవార్త :** ఏఐ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్‌గా ఉన్న మోటరోలా తన మొదటి ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ మోటారోలా రేజర్ ఫోల్డ్‌ను ఈరోజు విడుదల చేసింది. వినియోగదారులు నిరంతరాయంగా క్రియేట్ చేయడానికి మల్టీటాస్క్ చేయడానికి ప్రపంచంలోనే అత్యుత్తమ ఫోల్డబుల్ కెమెరా సిస్టమ్ మోటో ఏఐతో కూడిన అధునాతన సోనీ లైటియా 828 మరియు సోనీ లైటియా 600 కెమెరాల నేతృత్వంలోని ప్రపంచంలోనే ఏకైక ట్రిపుల్ 50ఎంపి ప్రొగ్రేడ్ ఫోల్డబుల్ కెమెరా క్రియేటర్స్ ఉద్దేశించిన విధంగానే ప్రామాణికమైన సహజమైన రంగులను పునరుత్పత్తి చేస్తుంది.

## ఏడుగురు వ్యక్తులు అరెస్టు

**గుంటూరు క్రైమ్,మే16,ప్రభాతవార్త::** ఓ గృహంలో రహస్యంగా పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను టాస్కోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం అరండలపేట పోలీస్ స్టేషన్ పరిధి, 26వ లైను ఎదురు వెంగళరావు నగర్, పి.ఏసు పాదం ఇంటిలో పేకాట జరుగుతున్నదని టాస్క్ ఫోర్స్, సిబ్బందికి రాబడిన సమాచారం మేరకు ఎస్పి డిఎస్పీకి తెలియపరిచి టాస్కోర్స్ సిఐ ఆధ్వర్యంలో అరండలపేట స్టేషన్ ఎస్ ఐ ఏడుకొండలు ,స్టేషన్ సిబ్బందితో కలిసి రైడ్ చేయగా వెంగళరావు నగర్,శారదకాలనీ చెందిన వ్యక్తులు పేకాట ఆడుతున్నారు. ఆర్గనైజర్ పి ఏసుబాబు,ఆరుగురు వ్యక్తులు,6 సెల్ ఫోన్లు,7,850/ రూపాయలు ను సీజ్ చేసి తదుపరి విచారణ నిమిత్తం అరండల్ పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## ఏపిలో 30శాతం అరుదైన ఖనిజ నిల్వలు

**విజయవాడ, మే 16, ప్రభాతవార్త :** భారతదేశంలోని మొత్తం మోనాజైట్ ఖనిజ నిల్వల్లో సుమారు 30 శాతం ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నాయని బి2కే విశ్లేషణ వెల్లడించింది. రాష్ట్రంలో దాదాపు 3.8 మిలియన్ టన్నుల నిల్వలు ఉన్నట్లు అంచనా. అరుదైన భూమి మూలకాల రంగాన్ని అభివృద్ధి చేయడానికి వచ్చే దశాబ్దంలో రూ.50 వేల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తోంది. సెమీకండక్టర్లు, విద్యుత్ వాహనాలు, పునరుత్పాదక ఇంధన రంగాలకు అవసరమైన అరుదైన ఖనిజాల డిమాండ్ వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రణాళికకు ప్రాధాన్యం పెరిగింది.

# సి.ఐ.టి.డి. లఘు ఉద్యోగ భారతి సంయుక్త నిర్వహణలో వెండార్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్

**గుంటూరు, మే16,ప్రభాతవార్త :** సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ హైదరాబాద్, లఘు ఉద్యోగ్ భారతి, ఆంధ్రప్రదేశ్ సహకారంతో గుంటూరు ఏపీ కాటన్ అసోసియేషన్ హాల్లో మే 16 మరియు 17 తేదీల్లో నిర్వహించే రెండు రోజుల వెండార్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ లో భాగంగా మొదటిరోజు కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై ఔత్సాహిక




పారిశ్రామిక వేత్తలకు తమ విలువైన సలహాలను అందించారు. తొలుత ఏపీ చైర్మన్ శ్రీ తమ్మిరెడ్డి శివ శంకరరావు, గుంటూరు వెస్ట్ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి, తులసి గ్రూప్ అధినేత తులసీరామచంద్ర ప్రభు, సెంట్రల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టూల్ డిజైన్,విజయవాడ నుండి డిప్యూటీ డైరెక్టర్ యస్ వెంకటకృష్ణ , లఘు ఉద్యోగ భారతి ఆల్ ఇండియా వర్కింగ్ కమిటీ సభ్యులు అన్నే కృష్ణ బాలాజీ , రాష్ట్ర విభాగం అధ్యక్షులు తులసియోగిష్ చంద్ర అతిధులుగా విచ్చేసి , జ్యోతి ప్రజ్వలన గావించారు.కార్యక్రమములో భాగంగా తమ్మిరెడ్డి శివశంకర్ గారు మాట్లాడుతూ మిగతా రాష్ట్రాలలో వున్న విధంగా మన రాష్ట్రంలో పార్కులు, ఇండస్ట్రియల్ పార్కులు,ప్లగ్ అండ్ ప్లే కాంప్లెక్సులు లేవని అందుకే కొత్తగా పరిశ్రమలు స్థాపించేవారికి కావలసిన సలహాలు,సహకారం అందటం లేదని అన్నారు. బ్యాంకులు కూడా సాంఘిక బాధ్యతగా క్రొత్తగా పరిశ్రమలు స్థాపించేవారికి సహకరించవలసినదిగా కోరారు.ముఖ్య అతిధి గుంటూరు వెస్ట్ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి మాట్లాడుతూ ఒకప్పుడు భారీఎత్తున స్థాపించిన పరిశ్రమలే విజయవంతమోతాయని, చిన్నతరహా పరిశ్రమలు అంతగా రాణించవనే అపోహ సమాజంలో ఉందని కానీ ఈరోజు ద్వారా ప్రభుత్వం చిన్నతరహా పరిశ్రమలకు ఎంతో చేయూత నిస్తుందని, ఆ సేవలను ఉపయోగించుకుని వ్యాపారంలో వున్న లోటుపాట్లను చూసుకుని సరిచేసుకోవాలని అన్నారు.తులసి రామచంద్ర ప్రభు మాట్లాడుతూ ప్రతి ఉత్పత్తి దారునికి తన వస్తువును అమ్మకం చేసేందుకు మరింతమంది వినియోగదారులకు అందజేసేందుకు ఎవర్ని కలవాలి, వ్యాపారం ఎలా అభివృద్ధి చేసుకోవాలో తెలియదని , ఈ సమస్యల పరిష్కారానికి తగిన నోడల్ వ్యవస్థ అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.. డాక్టర్ చినరాజు మాట్లాడుతూ వివిధ రకాల ప్రభుత్వ పరమైన స్కీంల గురించి వివరించారు. అన్నే కృష్ణబాలాజీ మాట్లాడుతూ మనదేశంలో, సీఐటీడీ , వంటి ఎన్నో ప్రభుత్వ విభాగాలున్నాయని వారు తరచు రైతులకు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎన్నో అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, వారి సేవలని మనము వినియోగించు కోవాలని కోరారు.కార్యక్రమములో ఇంకా జిల్లా పరిశ్రమల కేంద్రం నుండి ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ కే నాగేంద్ర బాబు, జనరల్ మేనేజర్ జయలక్ష్మి హాజరు కాగా నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్ విజయవాడ నుండి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాజేసావ్ రామారావు గారు, ఓలం ఇంటర్నేషనల్ నుండి డీజీమ్ శ్రీధర్, సుంగోదు అపిఐ ప్రైవేట్ లిమిటెడ్, దుర్గి నుండి శ్రీ సోము వాసుదేవ్, రైగ్ జెనిత్ సోలుషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సందీప్ ఇల్లా, సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ నుండి అనిల్ కుమార్ హాజరై ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వారి వారి విలువైన సలహాలను అనిదించారు. పలువురు వక్తలు చిన్నతరహా పరిశ్రమలకు ప్రభుత్వ సంస్థల ద్వారా లభించే వివిధ రుణాలను, రాయితీలను గురించి వివరించగా మరికొందరు గుంటూరు జిల్లా మిర్చి పంటకు ప్రసిద్ధి గనుక మిర్చి సాగులో వివిధ దశలలోను నాణ్యత, మార్కెటింగ్ విధానంలో రైతులు ఆచరించ వలసిన నూతన పద్ధతులను వివరించారు. కార్యక్రమానికి లఘు ఉద్యోగ భారతి తరుపున మూల్పూరు రాజేంద్ర, కనదం నరేంద్ర, తోట రామకృష్ణ, డాక్టర్ పృధ్వీరాజ్, దుర్గ భవాని తమ సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి పలు ప్రాంతాల నుండి కళాశాలల విద్యార్థులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, రైతులు హాజరుఅయ్యారు.

# మామిళ్ళపల్లిలో రెడ్బుక్ రాజ్యాంగం నడుస్తోంది

**-ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఎందుకు తెరవలేదు**
**-గిట్టుబాటు ధర రూ.2400అయితే ఎమ్మెల్యే నరేంద్ర రూ.2100కు ఏ విధంగా కొనుగోలు చేస్తారు?**
**-పిచ్చుకమీద బ్రహ్మాస్త్రంలా ఉంది రైతులను ఇబ్బంది పెట్టడం**
**-హైకోర్టు న్యాయవాది కన్నా రజని**

**పొన్నూరు, మే 16,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో రెడ్బుక్ రాజ్యాంగం నడుస్తోందంటూ హైకోర్టు న్యాయవాది కన్నా రజని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు మొక్కజొన్నలు నిల్వ చేసుకొన్న గోదాముపైకి టిడిపి గూండాలు ఏవిధంగా దాడి చేస్తారని ప్రశ్నించారు. రైతులు గిట్టుబాటు ధర కోసం వారు పండించిన ఉత్పత్తులను నిల్వ చేసుకోవడం



సర్వసాధారణమన్నారు. అలాంటి రైతులకు సంబంధించిన గోదామును వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణదని మీరు ఏ విధంగా చెప్తారన్నారు. ఒక పక్క మార్క్ఫెడ్ అధికారులు గోదాములో నిల్వ ఉంచిన మొక్కజొన్నలు రైతులవని చెప్తున్నారన్నారు. గత జగన్మోహనరెడ్డి హయాంలో రూ.2400లు చొప్పున కొనుగోలు చేశారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం రూ.2400లకు కొనుగోలు చేయాలని చెప్తుంటే, ఎమ్మెల్యే నరేంద్రకుమార్ సంగం డెయిరీకి రూ.2100కు కొనుగోలు చేసి రైతు బంధునని ఎలా చెప్తారని ప్రశ్నించారు. రైతలు దాచుకున్న గోదాములోని అక్రమమైతే ఎమ్మెల్యే నరేంద్రకుమార్ సంగం డెయిరీలో నిల్వ చేసినవి అక్రమమైనవి కాదా..? అని ప్రశ్నించారు. టిడిపి గూండాలు షట్టర్ పగులకొట్టి రైతులకు సంబంధించిన గోదాము సీజ్ చేయించడం అన్యాయమన్నారు. అదేమని అడిగితే ఏకంగా 14మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయించడం దుర్మార్గమన్నారు. ఈ విషయంపై తహశీల్దార్ను అడిగితే గ్రామంలో శాంతిభద్రతల సమస్య వస్తుందని సీజ్ చేశామని చెప్తారని, శాంతిభద్రతల సమస య ఉంటే రైతులకు సంబంధించిన గోదామును సీజ్ చేస్తారని అని ప్రశ్నించారు. గోదాములో ఉన్న మొక్కజొన్నలు పాడైపోవడం, బూజు పట్టడం వంటివి జరిగితే తహశీల్దార్ బాధ్యత వహిస్తారా..? అని ప్రశ్నించారు. సీజ్ చేసిన గోదామును తక్షణమే తెరిపించి రైతులకు సంబంధించిన మొక్కజొన్నలను వారి అప్పగించపోతే తహశీల్దార్తోపాటు ఇందులో భాగస్వాములైన అధికారులందరిపై హైకోర్టులో ప్రైవేట్ కేసు వేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే నరేంద్రకుమార్ రైతులను ఇబ్బందులకు గురి చేయడం పిచ్చుకమీద బ్రహ్మాస్త్రంలా ఉందన్నారు. అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ రైతులకు న్యాయం జరిగేవరకు, అక్రమంగా నమోదు చేసిన కేసులను రద్దు చేసేవరకు రైతుల పక్షాన పోరాడుతూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్యార్డు మాజీ అధ్యక్షుడు ఆకుల వెంకటేశ్వరరావు, అంబటి వెంకటేశ్వరరావు,విజయలక్ష్మి, మంద్రు అనిత, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ నాజర్, చింతలపూడి మురళీకృష్ణ తదితరులున్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీకి 20ఎన్ఎస్ఎస్ యూనిట్లు మంజూరు

**పొన్నూరు, మే 16,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ పరిధిలోని రాష్ట్ర ఎన్ఎస్ఎస్ సెల్ ద్వారా 20 ప్రభుత్వ నిధులతో నడిచే నూతన ఎన్ఎస్ఎస్ యూనిట్లు మంజూరు అయ్యాయని వర్సిటీ వైస్ చాన్స్లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ శనివారం తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఎం.సుధాకర్ అధికార ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా వీసి క్రిష్ణకిషోర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ యూనిట్ల మంజూరు ద్వారా విద్యార్థులకు సామాజిక సేవా కర్యాక్రమాలలో పాల్గొనే మరిన్ని అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఎన్ఎస్ఎస్ సర్టిఫికెట్ కలిగిన విద్యార్థులకు ఉన్నత విద్యా ప్రవేశాలలో, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలలో అదనపు వెయిటేజ్ లభిస్తుందని చెప్పారు. అదేవిదంగా వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాల పెంపు, సమాజంపై అవగాహన, సేవా భావం, క్రమశిక్షణ, బృంద సమన్వయం వంటి అనేక నైపుణ్యాలు విద్యార్థుల్లో అభివృద్ధి చెందుతాయని అన్నారు. రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఎం.సుధాకర్ ఇటీవల విశ్వవిద్యాలయాన్ని సందర్శించి, మౌలిక సదుపాయాలు, విద్యార్థులు సంఖ్య, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల అమలుకు అవసరమైన ఏర్పాట్లు, అధ్యాపక బృందం, సేవా కార్యక్రమాలపై విశ్వవిద్యాలయం చూపుతున్న ఆసక్తిని సమీక్షించిన అనంతరం ఈ 20యూనిట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. పరిశీలనలో విశ్వవిద్యాలయం అన్ని అంశాలలో సంతృప్తికరంగా ఉన్నట్లు గుర్తించినట్లు అధికారిక ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ ఎన్ఎస్ఎస్ యూనిట్ల ద్వారా గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ భారత్, ఆరోగ్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, అక్షరాస్యత కార్యక్రమాలు, యువజన చైతన్యం, విపత్తు నిర్వహణ వంటి అనేక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించనునన్నట్లు వెల్లడించారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంతోపాటు



దేశ నిర్మాణంలో భాగస్వాములుగా తీర్చిదిద్దడమే ఎన్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఇటీవల కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ మార్గదర్శకాల ప్రకారం ఎన్ఎస్ఎస్ నిధుల పారదర్శకత నిర్వహణ కోసం ప్రత్యేక జీరో బ్యాలెన్స్ సబ్సిడరీ అకౌంట్లు ప్రారంభించాలని రాష్ట్ర ఎన్ఎస్ఎస్ సెల్ సూచించినట్లు తెలిపారు. దీనివల్ల ఎన్ఎస్ఎస్ కార్యకలాపాలకు సంబంధించిన నిదుల విడుదల మరింత వేగవంతంగా, పారదర్శకంగా జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వీసి క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ పీఎంవీ రావు, అధ్యాపకులు ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేస్తూ, విద్యార్థులు సమాజ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఎన్ఎస్ఎస్ ఎంతో దోహదపడుతుందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృత స్థాయిలో చేపడతామని తెలిపారు.

# ఎస్ఆర్ఎమ్లో క్వాంటమ్ సెక్యూరిటీ కమ్యూనికేషన్ టెస్ట్ బెడ్

## సి డాట్,అమరావతి క్వాంటం వ్యాలీ సహకారం

**మంగళగిరి, మే 16, ప్రభాతవార్త :** అమరావతి లోని ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీ క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సి డాట్) మరియు అమరావతి క్వాంటం వ్యాలీ భాగస్వామ్యంతో కమ్యూనికేషన్స్ మరియు సైబర్ స్పేస్ లో అత్యంత ప్రతిష్టాత్మకమైన క్వాంటమ్ సెక్యూరిటీ కమ్యూనికేషన్ టెస్ట్ బెడ్ ను ఏర్పాటు చేయనుంది. ఆంధ్రప్రదేశ్ క్వాంటమ్ వ్యాలీ మిషన్ డైరెక్టర్ సి.వి శ్రీధర్ శనివారం సాయంత్రం ఈ విషయాన్ని వెల్లడించారు. మే 17న (నేడు )వరల్డ్ టెలికమ్యూనికేషన్ అండ్ ఇన్ఫర్మేషన్ డే ను జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని క్వాంటమ్ సెక్యూరిటీ కమ్యూనికేషన్ టెస్ట్ బెడ్ ఏర్పాటును ప్రకటిస్తున్నామని పేర్కొన్నారు. భారతదేశంలో ప్రత్యేక క్వాంటం ల్యాబ్ ను స్థాపించిన తొలి విశ్వవిద్యాలయంగా ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీ ఏపీ గుర్తింపును సొంతం చేసుకుంది. ఆధునిక మౌలిక వసతులు, అంతర్జాతీయ అకడమిక్ భాగస్వామ్యాలు, అధునాతన పరిశోధన వ్యవస్థలతో యూనివర్సిటీ క్వాంటమ్ సైన్స్ మరియు డీప్ టెక్ ఆవిష్కరణల ప్రధాన కేంద్రంగా ఎదుగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి మరియు వారి మార్గదర్శకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం క్వాంటం టెక్నాలజీల అభివృద్ధికి చురుకుగా ముందడుగు వేస్తుంది. అమరావతి క్వాంటం




వ్యాలీతోపాటు సి డాట్ సహకారంతో క్వాంటం సెక్యూరిటీ టెస్ట్ బెడ్ ను విజయవంతంగా ఏర్పాటు చేయనున్నామని యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య సిహెచ్ సతీష్ కుమార్ కూడా పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కమ్యూనికేషన్, సైబర్ భద్రత మరియు వ్యూహాత్మక సాంకేతిక రంగాల్లో క్వాంటం టెక్నాలజీ ప్రపంచ శక్తి సమీకరణాలను మలుపు తిప్పుతుందని సతీష్ కుమార్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. దేశ సాంకేతిక స్వావలంబనను బలోపేతం చేయడంలో క్వాంటం సెక్యూరిటీ టెస్ట్ బెడ్ దోహదపడుతుందని అయన పేర్కొన్నారు. సెక్యూరిటీ టెస్ట్ బెడ్ ఏర్పాటుతో క్వాంటం టెక్నాలజీ రంగంలో విప్లవాత్మక ప్రయోజనాలు సమకూరనున్నాయని రాష్ట్ర అమరావతి క్వాంటం మిషన్ డైరెక్టర్ సి.వి శ్రీధర్ పేర్కొన్నారు.

# ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

## -మునిసిపల్ కమిషనర్ పిన్నిబోయిన పోతురాజు

**పొన్నూరు, మే 16,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ను ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మునిసిపల్ కమిషనర్ పిన్నిబోయిన పోతురాజు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఏకకాల వినియోగ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, ప్రజారోగ్యానికి హాని జరుగుతుందన్నారు. స్థానిక ప్రజలు, వ్యాపారులు ప్లాస్టిక్ రహిత సహాజస్థాపనలో భాగస్వాములు కావాలన్నారు. ప్రజలు, వ్యాపారులు ఎవరికి వారే ప్లాస్టిక్ రహిత సమాజస్థాపనకు కృషి చేయాలన్నారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, కప్పుల స్థానంలో పర్యావరణానికి హాని చేయని జనపనార(జూట్) బ్యాగులు, గుడ్డ సంచులు, కాగితపు వస్తువులను మాత్రమే ఉపయోగించాలన్నారు. ప్లాస్టిక్ రహిత పట్టణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల సాంబశివరావు, పఠాన్ ఫిరోజ్ఖాన్,జానపాటి శ్రీనివాసరావు, మెప్మా సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అవగాహనా ర్యాలీ

**తెనాలి, మే16,(ప్రభాతవార్త):** జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పరిష్కరించుకొని, భారతదేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని తెనాలి పట్టణంలో తెనాలి పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జెండా ఊపి ర్యాలీని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ జాస్తి రామారావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మువ్వ ఏసుబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా తెనాలి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్



మొవ్వ ఏసుబాబు మాట్లాడుతూ,ఈ కార్యక్రమం భారతదేశవ్యాప్తంగా 2016 నుంచి మే 16వ తేదీన జరుగుతుందని,ఈ సంవత్సరము 11వ జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలలో అవగాహన కల్పించి వ్యాధిని నియంత్రించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు.దీనిలో భాగంగా ప్రభుత్వం 3ది విధానాన్ని ప్రవేశపెట్టారని అనగా చెక్క్లీన్కవర్ అనే సూత్రాన్ని పాటించడం ద్వారా దోమల యొక్క ఉత్పత్తిని తగ్గించవచ్చునని తెలిపారు. అనగా నీటి నిల్వలను చెక్ చేసుకుని వాటిని శుభ్రపరచుకొని వాటిపై మూతలతో కవర్ చేయుట ద్వారా దోమలు గుడ్డు పెట్టే అవకాశం ఉండదని తద్వారా దోమ యొక్క పుట్టుక ఆప వచ్చునని తెలిపారు. డెంగ్యూ వ్యాధికారక దోమ కుట్టుట వలన ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందుతుందని కనుక ప్రజలు దోమ కాటుక గురికాకుండా చూసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధిలో అధిక జ్వరము కనుగుడ్లు నొప్పి, కండరాల నొప్పులు శరీరంపై దద్దుర్లు కొన్ని సందర్భాలలో రక్తస్రావం కూడా జరగవచ్చునని తెలిపారు.కావున ప్రజలు ఎవరైనా జ్వరంతో బాధపడుతున్నట్లయితే ఆలస్యము చేయకుండా సమీప పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కానీ ప్రభుత్వ ఆసుపత్రిలో గానీ సంప్రదించుట ద్వారా వైద్యులు తగు పరీక్షలు చేయించి వ్యాధిని నిర్ధారణ చేయుటమే కాక ఉచితంగా మందులు పొందవచ్చునని వ్యాధి తీవ్రత కాకముందే తగ్గించుకొనవచ్చునని తెలిపారు సొంత వైద్యము వలన వ్యాధి ముదిరే ప్రమాదం ఉంటుందని కనుక ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రామారావు మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యంతోనే ఏ కార్యక్రమమైనా విజయవంతమవుతుందని, ప్రజలు నీటి నిల్వ లేకుండా చూసుకొనవలెనని కోరారు. ద్వారా దోమలు వ్యాప్తి చెంది తద్వారా మలేరియా డెంగ్యూ చికెన్ గునియా వంటి వ్యాధులు వ్యాపించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరము తెనాలి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ,ఖాళీగా ఉన్న డ్రమ్ముల్లో నీరు నిలవ ఉండటం వల్ల వాటి ద్వారా సుమారు ప్రతిసారి 150 నుంచి 200 గుడ్లు పెడతాయని ఈ గుడ్లు ఎనిమిది నుంచి పది రోజులలో పెద్ద దోమలుగా మారి గాలిలోకి వ్యాపించుట ద్వారా వ్యాధులను ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందడానికి కారణం అవుతున్నాయని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం ద్వారా దోమ యొక్క పుట్టుకుని ఆప వచ్చును అని తద్వారా దోమల ద్వారా వ్యాపించి అన్ని వ్యాధులను అరికట్టడానికి అవకాశం ఉంటుందని,ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి అవకాశం కలుగుతుందని ఇందులో ప్రజల బాగా స్వామ్యం కావాలని కోరారు.

అనంతరం శివాజీ చౌక్ దగ్గర యుయల్ బి ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమోళి మానవహారంతో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో డిపిఎంవో శ్యాము, ఎస్ హెచ్ఐ జి.రవికుమార్, మెప్మా శానిటరీ, నగర దీపికలు ,మలేరియా, ఫైలేరియా సిబ్బంది టీబి సూపర్వైజర్ రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి ముప్పు : మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్

**తెనాలి మున్సిపాలిటీ మే16(ప్రభాతవార్త):** ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనర్ధాలపై అందరికీ అవగాహన కల్పించాలని, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ జాస్తి రామారావు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన




స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా, శనివారం ప్లాస్టిక్ నిర్మూలన ప్రధానాంశంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనర్ధాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు,శానిటరీ ఇన్స్పెక్టర్లు మున్సిపల్ సిబ్బంది నగర్ దీపికలు మలేరియా విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నా ఈ ర్యాలీని అసిస్టెంట్ కమిషనర్ జాస్తి రామారావు, జండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుండి మెయిన్ రోడ్, గాంధీ చౌక్ మీదుగా ఈ ర్యాలీ శివాజీ చౌక్ వరకు కొనసాగింది. శివాజీ చౌక్ లో మానవహారం ఏర్పాటు చేసి అందరి చేత స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ జాస్తి రామారావు మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల జరిగే నష్టాలను అందరికీ వివరించాలని తెలిపారు. పూర్వకాలంలో మాదిరిగా బజారుకు వెళ్ళేటప్పుడు గుడ్డ సంచులు బుట్టలు వగైరా తీసుకువెళ్లి నిత్యవసర వస్తువులను తెచ్చుకునే అలవాటు చేసుకోవాలని కోరారు.ప్లాస్టిక్ వాడటం వలన పర్యావరణానికి ముప్పు వాటిల్లి భవిష్యత్ తరాలకు మనుగడ ప్రశ్నార్థకమవుతుందని అన్నారు. మున్సిపల్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఎస్ బాబు మాట్లాడుతూ, సింగిల్ యూజు ప్లాస్టిక్ ను నిషేధించడం జరిగిందని అన్నారు. నిషేధించబడిన కవర్లను విక్రయించిన వినియోగించిన తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ వాడకం వలన అనేక అనర్థాలు పెరుగుతున్నాయని, ప్లాస్టిక్ వాడటం వలన వివిధ రకాల జబ్బులు వస్తున్నాయని, ప్లాస్టిక్ వినియోగంపై అందరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు గుమ్మడి ప్రసాద్ ,తిరుమల శెట్టి ప్రసాద్, అనుపమ, శ్రీనివాసరావు,మెప్మా సిఎండి ఎం.విజయ కుమారి,ఆర్పీలు సిఓలు, నగర దీపికలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన మహోత్సవం

**మంగళగిరి, మే 16, ప్రభాతవార్త :** శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి ట్రస్ట్ ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా నిర్వహించిన అన్నదాన మహోత్సవం భక్తులతో కిటకిటలాడింది.. అన్నదాన కార్యక్రమానికి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయ్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శనివారం మంగళగిరి శివాలయం సమీపంలోని శ్రీ పానకాల లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం మెట్ల మార్గం వద్ద జరిగిన ఈ సేవా కార్యక్రమం భక్తి, సేవాభావానికి ప్రతీకగా నిలిచింది.ప్రతినెల అమావాస్య రోజున నిర్వహిస్తున్న ఈ అన్నదాన కార్యక్రమం గత మూడు సంవత్సరాలుగా ఎలాంటి విరామం లేకుండా కొనసాగుతూ విశేష ఆదరణ పొందుతోంది. ప్రతి సారి సుమారు నాలుగు వేల మందికి పైగా భక్తులకు అన్నప్రసాదం అందించడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలుస్తోంది. ఉదయం నుంచే భక్తులు భారీగా తరలివచ్చి, క్రమపద్ధతిలో అన్నప్రసాదం స్వీకరించారు. ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, అన్నప్రసాదం పంపిణీలో గుత్తికొండ ధనుంజయరావుతో పాటు పందేటి సాంబశివరావు పాల్గొని భక్తులకు సేవలందించారు. ఆయనతో పాటు ట్రస్ట్ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.గుత్తికొండ ధనుంజయ్ రావు మాట్లాడుతూ ప్రతి అమావాస్య రోజున భక్తులకు అన్నదానం నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలు



చేపడుతున్న నిర్వాహకులను ధనుంజయరావు అభినందించారు. భక్తులకు ఆధ్యాత్మికంతో పాటు అన్నదానం వంటి సేవలు అందించడం గొప్ప విషయమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా పందేటి సాంబశివరావు మాట్లాడుతూ, పరమశివుని కృపతో పాటు భక్తులు, దాతల సహకారంతో ఈ అన్నదాన యజ్ఞం నిరంతరంగా కొనసాగుతుండటం సంతోషకరమని తెలిపారు. ప్రతి అమావాస్యకు 4500 వేలా మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించడం మాకు ఆధ్యాత్మిక తృప్తిని ఇస్తోందన్నారు. ఈ సేవా కార్యక్రమం వెనుక సుమారు 40 మంది దాతల సహకారం ఉందని, వారి ఉదార సహాయంతోనే ఇంత పెద్ద స్థాయిలో అన్నదానం నిర్వహించడం సాధ్యమవుతోందని పేర్కొన్నారు. తీవ్ర వేసవి వేడిలో దాహంతో అలమటిస్తున్న వాహనదారులు, పాదాచారులకు ఉపశమనం కలిగించేందుకు చలివేంద్ర ఏర్పాటు చేసినట్లు పందేటి సాంబశివరావు తెలిపారు.

# త్రీ టౌన్ సీఐ చొరవతో వినియోగంలోకి పోలీస్ అవుట్ పోస్టు

**తెనాలి మే16(ప్రభాతవార్త):** గత కొంతకాలంగా నిరుపయోగంగా ఉన్న పోలీస్ అవుట్ పోస్ట్ ను తిరిగి పునరుద్ధరించిన తెనాలి పట్టణ 3 టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. సాంబశివరావు ప్రత్యేక చొరవతో మరల ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన వైనం. తెనాలి పట్టణం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని, మారీసు పేట, రేపల్లె రైల్వే గేట్ మరియు పినపాడు రైల్వే గేట్ మధ్యన ఏర్పాటుచేసిన పోలీస్ అవుట్ పోస్ట్ గత కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉంది. తెనాలి పట్టణంలోని పోలీస్ స్టేషన్లలో సమస్య ఆత్మకంగా పేరు ఉన్న 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మారిసుపేట పినపాడు రవీంద్రనాథ్ కాలనీ చంద్రబాబు నాయుడు కాలనీ, ప్రజల సౌకర్యార్థం పోలీస్ ఔట్ పోస్టును ఏర్పాటు చేయడం జరిగింది. బాధితులు త్రీటౌన్ పోలీస్ స్టేషన్కు వెళ్లకుండా సంబంధిత పోలీస్ ఔట్ పోస్టులోనే తమ ఫిర్యాదులను అందజేసి సమస్యలను పరిష్కరించుకోవటానికి ఏర్పాటు చేయబడ్డ పోలీస్ అవుట్ పోస్టు నిరుపయోగంగా ఉండటంతో త్రీటౌన్ సీఐ ఎస్. సాంబశివరావు దానిపై దృష్టి సారించి తిరిగి పునరుద్ధరించి నిరంతరం పోలీస్ సిబ్బందిని అందుబాటులో ఉంచే విధంగా ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా, శనివారం త్రీటౌన్ సీఐ ఎస్. సాంబశివరావు ఎస్సైలు షేక్ కరిముల్లా, ప్రకాశరావు మరియు ఇతర సిబ్బందితో పోలీస్ అవుట్ పోస్టు నందు వివిధ



సమస్యలపై వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించటం జరిగింది. అనంతరం సీఐ సాంబశివరావు మాట్లాడుతూ, పోలీస్ ఔట్ పోస్టును తిరిగి వినియోగంలోకి తీసుకురావడం వలన, మారీసుపేట,పినపాడు, రవీంద్రనాథ్ కాలనీ, చంద్రబాబు నాయుడు కాలనీవాసులకు పోలీసు సేవలను త్వరగా అందించటానికి సహాయపడుతుందని, అంతేకాకుండా ఆయా ప్రాంతాల్లో శాంతిభద్రతలను నిరంతరం పర్యవేక్షించటానికి తమ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

# డప్పు కళాకారుల సమావేశం,ర్యాలీని జయప్రదం చేయండి

**మంగళగిరి, మే 16, ప్రభాతవార్త :** విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో బీజేపీ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన జరిగే రాష్ట్రస్థాయి డప్పు కళాకారుల సమావేశం, ర్యాలీని జయప్రదం చేయాలని జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బుల్లా రాజారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఆయన మంగళగిరిలో మాట్లాడారు. 17న సాయంత్రం నాలుగు గంటలకు సమావేశం జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వీరేంద్ర శంకర్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కే సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు పీ సురేష్ కుమార్ హాజరవుతారన్నారు. సమావేశం కు హాజరైన మంత్రులకు, అతిథులకు డప్పు కళాకారులకు ప్రతి గ్రామంలోని పంచాయితీ కార్యాలయంలో, రాష్ట్రంలో హిందూ దేవాలయాల్లో దండోరా ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ఆర్టీసీ బస్సులో డప్పు కళాకారులకు ఉచిత ప్రయాణం కల్పించాలని, కళాకారులకు టిడ్కో ఇల్లు నిర్మాణం చేసి అందజేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేయడం జరుగుతుందన్నారు. సమావేశం అనంతరం స్టేడియం వద్ద నుంచి డాక్టర్ అంబేద్కర్ స్మృతి వనం వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని డప్పు కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని బుల్లా రాజారావు పిలుపునిచ్చారు.



# పల్నాడు జిల్లా వార్త



## కథలు చెప్పించడం, రాయించడం వంటివి బాలల మేధా వికాసానికి పునాది లాంటివి

**యడ్లపాడు, మే 16, ప్రభాతవార్త :** బాసట సామాజిక సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో గత 15 రోజులుగా ఎడ్లపాడు లింగారావుపాలెం గ్రామాలలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరాలు ఎంతో ఆహ్లాదంగా, ఉత్సాహంగా,ఉల్లాసంగా జరుగుతున్నాయి. వేసవి శిక్షణ శిబిరాల లో భాగంగా కథలు



చెప్పడం రాయించడం కార్యక్రమానికి బాలల మేధో వికాసానికి పునాది లాంటివాడు బాల సాహిత్యపు రచయిత దార్ల బుచ్చిబాబు విచ్చేసి కథలు చెప్పడం, రాయించడంలోని కొన్ని మేలుకువలను విద్యార్థినీవిద్యార్థులకు తెలియజేశారు. అనంతరం బాసట కమిటీ సభ్యులు బొచ్చు రాజేష్ దార్ల బుచ్చి బాబును శాలువాతో సత్కరించి మెమెంటో ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో బాసట కమిటీ అధ్యక్షులు నూతలపాటి కాళిదాసు, కమిటీ సభ్యులు చెరుకూరి సృజన, చెన్నుపాటి హనుమంతరావు, ముత్తవరపు విజయ్, ముత్తవరపు రవీంద్ర, కేత రామబ్రహ్మం, నంబూరి శివరామకృష్ణ, కోయ రామోజీ, రావూరి సురేష్, తోకల మధు, బాసట విద్యా కమిటీ కన్వీనర్ కల్లూరి వాసు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శివాజీ మృతి భాదాకరం : మాజీ మంత్రి రజని

**యడ్లపాడు, మే 16, ప్రభాతవార్త :** యడ్లపాడు మండల వైఎస్ఆర్‌సీపీ వాలంటీర్ విభాగ కన్వీనర్ పెరవలి వెంకట శివాజీ (40) ఆకస్మిక మరణం శవం మాత్రమే కనిపించింది. గుండె పగిలేలా ఆమె వేసిన కేకలు ఊరిని కదిలించాయి. మృతుడికి భార్య మౌనిక, కుమారుడు భార్గవ్ ఉన్నారు. విషయం



స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతిని గురిచేసింది. బంధువుల పెళ్లికని భార్య, బిడ్డ వెళ్లడంతో శుక్రవారం రాత్రి శివాజీ ఇంట్లో ఒంటరిగా ఉన్నారు. రాత్రి నిశ్శబ్దంగా భోజనం చేస్తున్న తరుణంలో యముడు గుండెపోటు రూపంలో దూసుకొచ్చాడు. తీవ్రమైన నొప్పితో ఆయన తింటున్న ప్లేటుపైనే కుప్పకూలిపోయారు. తెల్లవారితే కొడుకుతో మాట్లాడదామని వచ్చిన తల్లి నాగేంద్రానికి.. విగత జీవిగా పడి ఉన్న కుమారుడి తెల్సుకొని పార్టీ శ్రేణులతో కలిసి సొలస గ్రామంకు వెళ్లి శివాజీ భౌతికాయానికి అంజలి ఘటించారు. మౌనిక, భార్గవ్‌లను ఓదార్చడం ఎవరితరం కాలేదు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ శివాజీ మృతి భాదాకరమైన విషయం అన్నారు. అమె వెంట పార్టీ నేతలు వడ్డేపల్లి నరసింహారావు, రాచమంటి చింతారావు, ఎంపీ బాలచంద్రారెడ్డి, సంజీవరెడ్డి, పాలూరి శ్రీనివాసరెడ్డి, ఎం శేషిరెడ్డి, జమీర్, పందుల బుల్లెబ్బాయి ఉన్నారు.

## సమాధాన్ సమారోహ్ కార్యక్రమం

**గురజాల, మే 16 ప్రభాతవార్త :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, గుంటూరు సివిల్ జడ్జి సయ్యద్ జియావుద్దీన్ ఆధ్వర్యాన శనివారం గురజాల పట్టణంలో సమాధాన్ సమారోహ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జియావుద్దీన్ మాట్లాడుతూ సుప్రీంకోర్టులో కేసులు పెండింగ్‌లో ఉన్న అర్హులైన వ్యాజ్యదారులందరూ తమ వివాదాలను స్నేహ పూర్వకంగా పరిష్కరించుకోవడానికి ఇష్టపడే




వారు ఆగస్టు 21, 22, 23 తేదీల్లో జరగనున్న ప్రత్యేక లోక్ అదాలత్‌లో తమ కేసులను పరిశీలనకు తీసుకోవడం కోసం ఈనెల 31వ తేదీలోపు గూగుల్ ఫారంలు పూరించి తమ అంగీకారాన్ని తెలియజేయాలన్నారు. అలాగే జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అనినన వర్గాల ప్రజలకు అందుబాటులో న్యాయం కోసం పలు రకాల కార్యక్రమాలు ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ప్రభుదాసు, పారా లాగల్ వాలంటీర్లు కె వెంకయ్య, సయ్యద్ లాల్ అహ్మద్, రంగా రాజ్యలక్ష్మి, సీఐ భాస్కర్, ఎస్ఐ వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సబ్‌జైలును తనిఖీ చేసి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.

## సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూ నియంత్రణ

### ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్

**క్రోసూరు( మే 16 ప్రభాతవార్త ) :** సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూ వ్యాధిని నియంత్రించవచ్చు అని క్రోసూరు మండల ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అన్నారు. శనివారం జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకొని వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ప్రదర్శన, ప్రతిజ్ఞ కార్యక్రమం, డెంగ్యూ వ్యాధిపై అవగాహన సదస్సులో ఆయన పాల్గొని పై విధంగా అన్నారు డెంగ్యూ లక్షణాలు, డెంగ్యూ నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి వివరించారు. స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర (సాసా) కార్యక్రమం సందర్భంగా ప్లాస్టిక్ నివారణ పట్ల దృష్టి సారించాలన్నారు గుడ్డ సంచులు వినియోగం పెరగాలన్నారు వంటనూనె వినియోగం తగ్గించాలన్నారు. ర్యాలీలో పాల్గొన్న సిబ్బంది అందరికీ ఆరోగ్యంఅందరి బాధ్యత, పారిశుద్ధ్య నిర్మూలనే దోమల నివారణకు మార్గం, అరికడదాం అరికడదాం దోమల వ్యాప్తిని అరికడదాం అంటూ నినాదాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శివుడు ల్యాబ్ టెక్నీషియన్ ప్రభాకర్ ఫార్మసిస్ట్ ఫాతిమా స్టాఫ్ నర్స్ అంజమ్మ మగ ఆరోగ్య కార్యకర్తలు ప్రేమ రాజ్ ప్రహ్లాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు మహాసభలకు 75త్యాళ్ళూరు హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాస రెడ్డికు ఆహ్వానం



**పెదకూరపాడు,మే16,ప్రభాతవార్త :** జూన్ 6,7 తారీఖులలో రాజమహేంద్రవరం నగరంలోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీలో చైతన్య సారస్వత పరిషత్ సౌజన్యంతో, అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలలో పాల్గొనడానికి పల్నాడు జిల్లా,పెదకూరపాడు మండలం,75త్యాళ్లూరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డికి ఆహ్వానం అందింది. శ్రీనివాసరెడ్డి ఎన్నో సంవత్సరాలుగా,రచయితగా, కవిగా,వ్యాసకర్తగా తెలుగు సాహిత్య రంగంలో కృషి చేస్తున్నారు. తెలుగు వైభవాన్ని ప్రపంచ వ్యాప్తంగా మరింత ప్రతిష్ఠాత్మకంగా చాటిచెప్పాలనే మహత్తర సంకల్పంతో ఈ తెలుగు మహాసభలు నిర్వహించ బడుతున్నాయి.ఈ మహాసభలకు దేశ విదేశాల నుండి ప్రముఖ కవులు, రచయితలు,సాహితీవేత్తలు, కళాకారులు, భాషాభిమానులు పాల్గొననున్నారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డిని ప్రముఖ విద్యావేత్త బి.శివరామయ్య,పల్నాడు జిల్లా ఫ్యాప్టో కో చైర్మన్ టి.చంద్రయ్య, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ జీవి.హనుమంత రావు, గ్రామ పెద్దలు,పాఠశాల ఉపాధ్యాయులు, భాషాభిమానులు అభినందించారు.

## అన్న క్యాంటీన్‌లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛఆంధ్ర

### పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, మే 16, ప్రభాతవార్త:** సత్తెనపల్లి పట్టణం తాలూకా సెంటర్ అన్నా కాంటీన్‌లో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,




ప్రతి ఒక్కరూ బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో చెత్త పై పన్ను వేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెత్త పై పన్ను తొలగించటం జరిగిందన్నారు. స్వచ్ఛాంధ్రకోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పారిశుద్ధ్య కార్మికులకు రూ. కోటి ప్రమాద బీమా కూటమి ప్రభుత్వం కల్పిస్తోందని, ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ డబ్బాల నివారణకు స్వచ్ఛందంగా ప్రజలు చైతన్యంతో కట్టడి చేయాలన్నారు. కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని అన్నారు. కాల్వలు, చెరువులు, చెక్ డ్యాంలు బాగు చేసుకోవాలని సూచించారు. నీటి నిల్వకు సిద్ధంచేయాలని, భూగర్భ జలాలు పెంచడంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. తన పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయిస్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని అన్నారు. ఈ రోజు పరిశుభ్రత గురించి నేను వేసిన ఈ ముందడుగు ఆంధ్ర రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచుటలో సహాయం చేస్తుందని నమ్ముతూ, ఈరోజు నుండి నా తోటి వారికి కూడ "స్వచ్ఛత" పై అవగాహన కల్పించే దిశగా ప్రయత్నిస్తానని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన, సుభిక్షమైన, ఆనందకరమైన ఆంధ్ర రాష్ట్రాన్ని నిర్మించడానికి, నాతో మొదలైన ఈ నిర్ణయం ద్వారా నా రాష్ట్రాన్ని "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర" గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని ప్రతి ఒక్కరి చేత ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న ప్రభుత్వ అధికారులు, రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ, పట్టణ,వార్డు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత నరసరావుపేట కోసం పంచ సూత్రాలు

### ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, మే 16 ,ప్రభాతవార్త :** ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన ప్లాస్టిక్ రహిత పట్టణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ రహిత జీవితానికి పంచసూత్రాలు అనే బ్యానర్‌ను ప్రదర్శించారు. ఎమ్మెల్యే అరవింద్ బాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత నరసరావుపేట కోసం పంచసూత్రాలను అమలు చేయాలని అన్నారు. జూట్ లేదా గుడ్డతో చేసిన చేతి సంచులతోనే సరుకులకు వెళ్లాలన్నారు. ప్లాస్టిక్ నీటి బాటిళ్లకు బదులు రాగి/స్టీల్ బాటిళ్లను వాడాలన్నారు. హోటళ్లలో గాజు, స్టీలు పాత్రల్లోనే టీ,



టిఫిన్ చేయాలన్నారు. నిషేధిత వస్తువులైన ప్లాస్టిక్ పూలదండలు, స్ట్రాల వాడకం పూర్తిగా మానేయాలన్నారు. వివాహ విందుల్లో ప్లాస్టిక్ డిస్పోజబుల్ గ్లాసుల స్థానంలో స్టీలు, మట్టి పాత్రలను మాత్రమే వాడాలన్నారు.గత రెండేళ్లుగా ప్రతి నెల శనివారం ఉదయం మార్కెట్ సెంటర్‌లో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. షాపుల్లో ప్లాస్టిక్ వస్తువుల అమ్మకానికి వీల్లేదని, డిస్పోజబుల్ ప్లేట్లు, గ్లాసులు, ప్లాస్టిక్ గ్లాసులను పూర్తిగా నిషేధించినట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వాటి స్థానంలో స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాస్లు, స్టీల్ టిఫిన్లు వాడాలని, షాపులకు జూట్ బ్యాగులు అందించి వాటి వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని,ప్రతి దుకాణదారుడు తన షాపు ముందు తప్పనిసరిగా డస్ట్బిన్ ఏర్పాటు చేసుకోవాలన్నారు., రోడ్లపై, షాపుల బయట ఎక్కడా చెత్త కనిపించకూడదని ఎమ్మెల్యే హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్, కలెక్టర్ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని, ముందస్తు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ఉల్లంఘిస్తే భారీ జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమం లో కూటమి నాయకులు వాసిరెడ్డి రవి , క్రాంతి కుమార్, అల్లంశెట్టి మోహన్ రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన

**నూజెండ్ల,మే16,ప్రభాతవార్త:** స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడో శనివారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పై మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సింగంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల భవిష్యత్తులో



తీవ్ర పర్యావరణ,ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్లాస్టిక్‌ను అరికట్టాలి పర్యావరణాన్ని కాపాడాలి అనే నినాదంతో ర్యాలీలు నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కిరణా షాప్‌ల యజమానులకు ప్లాస్టిక్ కవర్లను వాడితే జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామ డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జునరావు,ఏవో శ్రీనివాసరావు,ఏపీఓ ఆంజనేయరాజు,పంచాయతీ కార్యదర్శులు,ఎస్ఎంబి మండల కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య,కార్యాలయ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రేణుక అంకమ్మతల్లికి వందనాదేవి ప్రత్యేక పూజలు

**సత్తెనపల్లి, మే 16, ప్రభాతవార్త:** సత్తెనపల్లి రూరల్ మండలం గుజ్జర్లపూడి గ్రామంలో శ్రీ రేణుక అంకమ్మ తల్లి కొలువుల కార్యక్రమం లో ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ భీమనేని వందనాదేవి పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



## ప్రమాద బీమా చెక్కును అందజేత

**రొంపిచర్ల, మే 16, ప్రభాతవార్త:** రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శుక్రవారం పర్యటించారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు 5 లక్షల రూపాయల విలువ గల ప్రమాద భీమా చెక్కును ఎమ్మెల్యే అందజేశారు.బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. పార్టీ కార్యకర్తల కు ఎల్లప్పుడూ సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**రొంపిచర్ల, మే 16 ప్రభాతవార్త:** రోడ్డు పై వెళ్ళుతున్న గేదెలను తప్పించబోయి అదుపు తప్పి పంట కాలువలోకి బైక్ దూసుకు పోయిన సంఘటన శుక్రవారం రాత్రి మండలంలో పరగటిచర్ల గ్రామంలో జరిగింది. ఈ సంఘటనలో బైక్ నడుపుతున్న వ్యక్తి తలకు తీవ్రగాయాలు కావడంతో హాస్పిటల్ లో శనివారం చికిత్స పొందుతూ మృతిచెందారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో మాచవరం గ్రామానికి చెందిన శివాపరపు రామాంజనేయులు (51)తన స్వగ్రామం నుండి పరగటిచర్ల గ్రామానికి ఎపి 7బిఎ7482 అనే నంబరు గల బైక్ మీద వెళ్ళుతున్నారు. ఈ క్రమంలో పరగటిచర్ల గ్రామం దాటి పొలాల వద్దకు రాగానే రోడ్డు మీద వెళ్ళుతున్న గేదెలను తప్పించబోయి అదుపు తప్పి రోడ్డు ప్రక్కన గల పొలాల్లోకి బైక్ దూసుకుపోవటం వలన దాని పై నుండి కింద పడిపోవడంతో తలకు తీవ్రగాయాలు అయ్యాయి.అటుగా వెళ్ళుతున్న వారు గమనించి అతని కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో అధిక సంఖ్యలో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు అక్కడికి చేరుకున్నారు.వెంటనే తీవ్రగాయాలు పాలైన ఆ వ్యక్తిని చికిత్స నిమిత్తం ఆటోలో నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు.కాగా మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.ఈ మేరకు మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేశ్వరరావు తెలిపారు.



## ఇంధన భద్రతతో పర్యావరణం, ప్రజారోగ్యానికి మేలు : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మే 16, ప్రభాతవార్త:** దేశ ఆర్థిక భద్రత.. ప్రజల శ్రేయస్సు కోసమే ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సహా ప్రధాన నాయకులందరూ పొదుపు చర్యల్లో భాగస్వాములు అవుతున్నారని, వారి ఆలోచనల గొప్పతనం, ఇప్పుడు తెలియకపోయినా భవిష్యత్



లో ఊహించని ఉత్తమ ఫలితాలు అందిస్తుందని పేట ఎమ్మెల్యే, టీడీపీ జోనల్ కో ఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.శనివారం ఆయన పట్టణంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంధన భద్రతలో భాగంగా తన నివాసం నుంచి ఎలక్ట్రికల్ స్కూటీపై కార్యక్రమానికి బయలుదేరిన ప్రత్తిపాటి..దాదాపు 20 కి.మీ.లకు పైగా ప్రయాణించి, పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్ని స్వయంగా పరిశీలించారు.అనంతరం స్థానిక రైతుబజార్లో నిర్వహించిన స్వచ్ఛాంధ్రలో పాల్గొని, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలు, వ్యాపారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.

**వర్చువల్ మహానాడు..** సమయోచిత నిర్ణయం ప్రస్తుతం యావత్ దేశం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న వేళ.. టీడీపీకి ప్రతిష్ఠాత్మక కార్యక్రమం.. గొప్ప పసుపు పండుగ అయిన మహానాడు నిర్వహణ విషయంలో అధినాయకత్వం సమయోచిత నిర్ణయం తీసుకుందని ప్రత్తిపాటి చెప్పారు. హైబ్రిడ్ మోడల్ మహానాడు నిర్వహణతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడానికి మంచి అవకాశం దొరుకుతుందన్నారు. గతంలో కరోనా సమయంలో ఇదే విధంగా నిర్వహించిన వర్చువల్ మహానాడు విజయవంతమైన విషయాన్ని ప్రత్తిపాటి గుర్తుచేశారు. ఖర్చు, వనరులు తగ్గడంతో పాటు.. పొదుపు సొమ్ముతో భవిష్యత్ లో కార్యకర్తలకు అదనపు మేలు కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

రాయలసీమను.. చంద్రబాబు "రాయల్ సీమను చేశారు.. దేశంలోనే అత్యంత దుర్భిక్ష ప్రాంతాల్లో ఒకటైన మన రాయలసీమను ముఖ్యమంత్రి చంద్రబాబు నిజంగా రాయల్ సీమగా మార్చారని, ఆయన నాయకత్వబలం, సంకల్పంతో పాటు, యువనేత లోకేశ్ ఐడీయాలజీతో సీమలో కనివినీ ఎరుగని అభివృద్ధిని చూస్తున్నామని ప్రత్తిపాటి తెలిపారు. గతంలో కియా పరిశ్రమను తీసుకొచ్చిన చంద్రబాబు.... తాజాగా కేంద్ర ప్రభుత్వ సంస్థ డీఆర్ డీవో సహకారంతో ఫైటర్ జెట్స్ తయారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారన్నారు. సమర్థుడైన నాయకుడు గొప్పగొప్ప పరిశ్రమలు,ప్రాజెక్టులు తీసుకొస్తున్నందునే రాయలసీమను ఇకపై రాయల్ సీమగా చూడబోతున్నామన్నారు. ప్రపంచమంతా లే ఆఫ్ ల సంక్షోభంతో ఉద్యోగులు, నిరుద్యోగ యువత బెంబేలెత్తుతుంటే, రాష్ట్ర యువత మాత్రం చంద్రబాబు, లోకేశ్ లపై ఉన్న



నమ్మకం, భరోసాతో గుండెలపై చేయి వేసుకొని ప్రశాంతంగా ఉన్నారని ప్రత్తిపాటి చెప్పారు.

ప్లాస్టిక్ వాడకంతో ప్రజలకు పెను ప్రమాదాలు... స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని.. ప్రజల ఆరోగ్యంతో పాటు.. పర్యావరణ హితాన్ని కాంక్షించే గొప్ప అంశమని ప్రత్తిపాటి చెప్పారు. ప్రతినెలా మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తున్నామన్నారు. స్థానిక రైతు బజార్ లోని వర్తకులు, వినియోగదారులతో మాట్లాడిన ప్రత్తిపాటి. ప్లాస్టిక్ వినియోగించబోమని వారితో ప్రతిజ్ఞ చేయించి, దాన్ని వినియోగిస్తే చేజేతులా అనారోగ్యాన్ని కొని తెచ్చుకోవడమేని సూచించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల భూమితో పాటు...సకల జీవరాశులకు పొంచి ఉన్న పెను ప్రమాదాల్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. ప్లాస్టిక్ స్థానంలో కాటన్, జ్యూట్ బ్యాగులు, సంచులు వినియోగించాలన్నారు. వ్యాపారులు కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టేలా వినియోగదారుల్ని ప్రోత్సహించాలని ప్రత్తిపాటి సూచించారు.

కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు ముల్లా కరీముల్లా, మురకొండ మల్లిబాబు, బేరింగ్ మౌలాలి, కొత్త కోటేశ్వరరావు, తుపాకుల అప్పారావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డిఇ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, టీడీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్‌షాపులు ఎత్తివేయాలని మహిళలు ఆందోళన



**బొల్లాపల్లి,మే16,ప్రభాతవార్త:** గ్రామాల్లో విచ్చలవిడిగా సాగుతున్న అక్రమ మద్యం విక్రయాలపై మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బొల్లాపల్లి మండలం కండ్రిక గ్రామంలో బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేయడానికి వచ్చిన ఒక ఆటోను శనివారం స్థానిక మహిళలు,గ్రామస్తులు కలిసి అడ్డుకున్నారు. గ్రామంలో మద్యం అమ్మకాలు నిలిపివేయాలని ఎన్నిసార్లు హెచ్చరించినా నిర్వాహకులు పట్టించుకోకపోవడంతో ఆగ్రహానికి గురైన మహిళలు ఆటోలోని మద్యం సీసాలను రోడ్డుపై పడవేసి ధ్వంసం చేశారు. మద్యం వల్ల ఎన్నో కుటుంబాలు నాశనమవుతున్నా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో ఊగుతూ నిద్రావస్థలో ఉన్నారని వారు మండిపడ్డారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామాల్లో బెల్ట్ షాపులను పూర్తిగా అరికట్టాలని మహిళలు డిమాండ్ చేశారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్కూల్ రెడీనెస్ మేళా

**వినుకొండ,మే16,ప్రభాతవార్త:** మండలంలోని నరగాయపాలెం సెక్టార్‌లోని జాలలపాలెం ఏడబ్ల్యూసిలో సిడిపివో కె.వాణి ఆధ్వర్యం లో స్కూల్ రెడీనెస్ ప్రోగ్రామ్ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.నాగరాజకుమారి హాజరయ్యారు. తల్లులకు వాళ్ళ పిల్లలు శారీరక మానసిక,భాష,సంస్కృతి,గణిత,శాస్త్రీయ,అభివృదిలు పిల్లలచే చేయించి పిల్లల అసెస్మెంట్ కార్డ్స్ పిల్ చేశారు. అనంతరం స్కూల్ రెడీనెస్ మేళా ప్రోగ్రామ్ నిర్వహించటం జరిగింది. పిల్లలకి విద్యారాంబ సర్టిఫికెట్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యూడబ్ల్యూ జి.ఎల్.పి కుమారి,ఏడబ్ల్యూహెచ్ సంధ్య,ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



17-05Pg8exHMNWJQE 8 VJA_17-05Pg8exHMNWJQE.qxd 17/May/26 1:10 AM Page 1



# ఇపిఎస్, షణ్ముగం వర్గాల్లో ఘర్షణలు



**చెన్నై, మే 16:** తమిళనాడు రాజకీయాల్లో కీలక మలుపులు చోటుచేసుకుంటున్నాయి. అన్నా డీఎంకే పార్టీలో వర్గపోరు ముదిరిపోయింది. ఎడప్పాడి పళనిస్వామి(ఈపీఎస్), సీనియర్ నాయకుడు సీవీ షణ్ముగం వర్గాల మధ్య తీవ్ర పోరు కొనసాగుతోంది. శనివారం రెండు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. విల్లుపురం, కడలూరులోని పార్టీ కార్యాయాల వెలపల ఘర్షణలో పోలీసులు జోక్యం చేసుకునే పరిస్థితి ఏర్పడింది. విల్లుపురంలో, కొత్తగా నియమితులైన జిల్లా కార్యదర్శి పశుపతి ఏఐఏడీఎంకే పార్టీ కార్యాలయంలోకి ప్రవేశించ డానికి ప్రయత్నించడంతో ఉద్రిక్తతలు పెరిగాయి. సీవీ షణ్ముగం వర్గానికి చెందిన కార్యకర్తలు, నేతలు ఆయన ప్రవేశాన్ని వ్యతిరేకించడంతో ఘరణ ప్రారంభమైంది. రెండు వర్గాల మధ్య తోపులాట నెలకొంది. పశుపతి వర్గానికి చెందిన వారు పోలీసుల రక్షణ కోరుతూ, పార్టీ ఆఫీస్ తాళాలు తమకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గొడవ పెద్దది కావడంతో రెండు వర్గాలను పోలీసులు లోపలకి అనుమతించలేదు. ఇక కడలూరులో కూడా అన్నాడీఎంకే కార్యాలయం వద్ద ఇలాంటి ఘర్షణ జరిగింది. షణ్ముగం వర్గం ఆఫీసుకు తాళాలు వేసింది. దీనికి ప్రతిస్పందనగా ఈపీఎస్ వర్గం తాళాలను పగలగొట్టి ప్రవేశించే ప్రయత్నం చేశారు. కరూర్‌తో సహా మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఇలాంటి ఘర్షణలే చోటుచేసుకున్నాయి. అన్నాడీఎంకేలో షణ్ముగం, వేలుమణి వర్గానికి చెందిన 27 మంది ఎమ్మెల్యేలు విజయ్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడంతో పార్టీలో సంక్షోభం ఏర్పడింది. రెండు వర్గాల కారణంగా అన్నాడీఎంకే చీలిపోయింది.

# సిఎం విజయ్‌ని కలిసిన ఎంపి కమల్‌హాసన్



**చెన్నై, మే 16:** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను సీనియర్ నటుడు, రాజ్యసభ ఎంపీ కమల్‌హాసన్ కలిశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్‌లో పంచుకున్నారు. నేను తమిళనాడు ముఖ్యమంత్రి, సోదరుడు విజయ్‌ను వ్యక్తిగతంగా కలిసి నా శుభాకాంక్షలు తెలియజేశానని రాసుకొచ్చారు. ఈ సందర్భంగా జ్ఞాపకంగా కొన్ని పుస్తకాలను అందజేశారు. తమిళనాడు అభివృద్ధికి సంబంధించిన అనేక కలలను ఉత్సాహంగా పంచుకున్నారు. సమావేశంలో విజయ్ చూపించిన దయ, ప్రేమ హృదయాన్ని హత్తుకునేలా ఉన్నాయి. పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమిళ చిత్ర పరిశ్రమకు ప్రభుత్వం అందించే మద్దతు, ఆదరణపై 6 ముఖ్యమైన అభ్యర్థనలు చేశాను. దీని ఫలాలు మరింత వర్ధిల్లాలి, అని రాసుకొచ్చారు.

ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని టీవీకే ఘన విజయం సాధించింది. 108 స్థానాలు గెలుచుకుని అతి పెద్ద పార్టీగా అవతరించింది. దీంతో ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఫ్లోర్ టెస్ట్‌లో 144 ఎమ్మెల్యేల మద్దతు లభించింది. ఇక సీఎంగా బాధ్యతలు చేపట్టాక నేరుగా మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ కలిశారు.

# రూ.2,585 కోట్ల వ్యయంతో జల విద్యుత్

## 1500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన కేంద్రాలకు చేయూత

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త** చిన్న తరహా జలవిద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు కేంద్రం ముందుకొచ్చింది. ఇందుకు అవసరమైన చేయూతను ఇవ్వనుంది. దేశవ్యాప్తంగా 1500 మెగావాట్ల సామర్థం కలిగిన చిన్నతరహా జలవిద్యుత్ కేంద్రాలకు చేయూత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. 1,500 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ సామర్థ్య అభివృద్ధిని ప్రోత్సహించనుంది. ఇందుకు గాను రూ.2,585 కోట్ల వ్యయంతో ఒక చిన్న జల విద్యుత్ అభివృద్ధి పథకాన్ని ఇప్పటికే కేంద్ర మలంత్రివర్గం ఆమోదించింది. ఇందులో భాగంగా దేశంలో 7,133 ప్రదేశాలలో మొత్తం 21,000 మెగావాట్ల సామర్థ్యంతో చిన్న జలవిద్యుత్ ప్రాజెక్టులకు అవకాశం ఉందని కేంద్రం వెల్లడించింది. ప్రస్తుతం, దేశంలోని 1,196 ప్రదేశాలలో 5,100 మెగావాట్ల చిన్న జలవిద్యుత్ ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. ఈ ప్రాజెక్టుల సామర్థ్యం ఒక్కొక్కటి 1 మెగావాట్ నుండి 25 మెగావాట్ల వరకు ఉంటుంది. ఈ ప్రాజెక్టులను ఐదు సంవత్సరాలపాటు 2026-27 నుంచి 2030-31 ఆర్థిక సంవత్సరాల్లో అమలు చేస్తారు. ఈమేరకు వీటికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. దీనికోసం అటవీ, టెక్నో ఎకనామిక్ క్లియరెన్స్‌లు, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, మత్స్యశాఖ, నీటిపారుదలశాఖల నుంచి ఎన్‌వోసీ పొందడం, ట్రాన్స్‌కో నుంచి గ్రిడ్ కనెక్టివిటీ అనుమతి, రక్షిత అటవీ ప్రాంతంలో ఉంటే వైల్డ్‌లైఫ్ క్లియరెన్స్ తీసుకోవడం తప్పనిసరి. ఒక మెగావాట్‌కు అయ్యే వ్యయంలో 20 శాతాన్ని, రూ.20 కోట్లకు మించకుండా సాయం అందించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వాల అలాట్‌మెంట్ పత్రంతో పాటు దరఖాస్తు చేసుకోవాలి. అమలు ఏజెన్సీగా సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సెకీ)ను ఏర్పాటు చేశారు. దేశానికి పర్యావరణ దృక్కోణంలో ఆనకట్టలు నిర్మించకుండా, ప్రజలను స్థానభ్రంశం చేయకుండా ఈ చిన్న తరహా జలవిద్యుత్ ప్రాజెక్టులను రన్‌ఆఫ్‌రివర్ ప్రాజెక్టులుగా అభివృద్ధి చేయనుంది.





# చింతగుంట్ల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

## - బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టిన కారు
## - ఒకరు మృతి, మరొకరికి స్వల్ప గాయాలు

**మార్కాపురం, మే 16, ప్రభాతవార్త :** మార్కాపురం మండలంలోని చింతగుంట్ల గ్రామ సమీపంలో శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా, మరొకరికి స్వల్ప గాయాలు అయ్యాయి. మృతుడు పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం అల్లూరివారి పాలెంకు చెందిన చౌడవ కోటేశ్వరరావు (55)గా గుర్తించారు. గాయపడిన వ్యక్తి మేడూరి నాగమల్లేశ్వరరావుగా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడూరి నాగమల్లేశ్వరరావు తన స్వగ్రామమైన మార్కాపురం మండలంలోని ఎల్‌బీఎస్ నగర్‌లో ఉన్న పొలం ఆన్‌లైన్ పనుల నిమిత్తం తన స్నేహితుడు కోటేశ్వరరావుతో కలిసి గల హోండా షైన్ మోటార్‌సైకిల్‌పై నరసరావుపేట నుంచి బయలుదేరారు. చింతగుంట్ల సచివాలయం వైపు వస్తూ, చింతగుంట్ల గ్రామ సమీపంలోని బైపాస్ రోడ్ నుంచి సర్వీస్ రోడ్‌లోకి మలుపు తిప్పుతున్న సమయంలో, శ్రీశైలం వైపు నుంచి గిద్దలూరు దిశగా వెళ్తున్న కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న కోటేశ్వరరావుకు తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. నాగమల్లేశ్వరరావుకు స్వల్ప గాయాలు కాగా, స్థానికులు వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న మార్కాపురం రూరల్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బాల్య వివాహాలు రూపుమాపాలి

## బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్ సీతాదయాకర్‌రెడ్డి

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త** రాష్ట్రంలో బాలల హక్కులను కాపాడటం అందరి బాధ్యతని తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్ కొత్తకోట సీతాదయాకర్‌రెడ్డి వెల్లడించారు. బాలలే దేశ భవిష్యత్ అని, అందరి సహకారంతోనే ప్రతి సామాజిక రుగ్మతలోని నిర్మూలించవచ్చని పేర్కొన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో ఒక ఫంక్షన్ హాల్‌లో జరిగిన బాలల హక్కుల పరిరక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ మగ, ఆడపిల్లల ఇద్దరం సమాన మని స్పష్టం చేశారు. ప్రతి వివాహం నమోదుకావాలని సూచించారు. ముఖ్యంగా బాల్య వివాహాలతో కలిగే ఇబ్బందులపై అవగాహన కల్పించాలని, అదే సమయంలో అటువంటి వివాహాలు అడ్డుకోవాలని సూచించారు. పాఠశాలల్లో డ్రాప్ ఔట్లు ఉండవద్దని, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో సౌకర్యాలపై వివరించి వాటిల్లో ప్రవేశం కల్పించాలన్నారు. బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా రూపుమాపేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధితోపాటు ప్రతినెలా సమావేశం ఏర్పాటు చేసి బాలల స్థితిగతులు, ఇబ్బందులు గుర్తించాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లలకు వ్యాక్సిన్లు ఇప్పించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సౌకర్యాలపై వివ రించాలని తెలిపారు. ఆరు ఏళ్లలోపు పిల్లలు చేర్పిం చాలని ఆదేశించారు.

# కిష్టాపురం వెంచర్లో వివాహిత యువతి హత్య

## చున్నీతో చంపి వదిలేసినట్లు అనుమానం

## విచారణ కొనసాగిస్తున్న పోలీసులు

**మధిర మే 16 ప్రభాతవార్త** వివాహిత మహిళ అనుమానాస్పద స్థితిలో హత్యకు గురై పడి ఉన్న సంఘటన మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో ఉన్న ఓ వెంచర్ లో శనివారం వెలుగు చూసింది. మధిర రూరల్ పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం మేడూరు గ్రామానికి చెందిన వివాహిత మహిళ గోపిశెట్టి కళ్యాణి (28) వైవాహిక జీవితంలో ఏర్పడిన చిన్న చిన్న మనస్పర్థలు నేపథ్యంలో భర్తకు దూరంగా తల్లిదండ్రుల వద్ద తన రెండేళ్ల కుమారుడితో కలిసి జీవిస్తుంది. ఈమె మధిర పట్టణంలోని ఓ ప్రైవేటు వర్తక వ్యాపార సముదాయంలో గుమస్తాగా పనిచేస్తున్నట్లు తెలిసింది. కాగా మృతురాలు ఇటీవల కొంతకాలంగా గంపలగూడెం మండలం కు చెందిన ఒక యువకులతో సాన్నిహిత్యం పెంచుకున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో వీరి ఇరువురి మధ్యన ఇటీవల నెలకొన్న అనుమానపు మనస్పర్థలు నెలకొన్నట్లు సంఘటన అనంతరం గ్రామంలో గాలివాటు ప్రచారం నెలకొనడం గమనార్హం. మృతురాలు శుక్రవారం ఇంటి నుండి బయటకు వచ్చినట్లు తెలుస్తుండగా, ఈమె ఎక్కడికి వెళ్ళింది ఎవరితో వెళ్ళింది, సంఘటన స్థలానికి ఎవరు తీసుకోవచ్చారు లేదా వేరే ప్రాంతంలో ఈమెను హత్య చేసి సంఘటనా స్థలంలో వదిలి వెళ్లారా అనేది ప్రశ్నగా మారింది. అలాగే సంఘటనా స్థలంలో లభించిన మద్యం ఖాళీ బాటిళ్ళు ఇతర తినుబండరాల కవర్లు లభించడంతో మృతురాలిని శుక్రవారం ఉదయమే సంఘటన స్థలానికి తీసుకువచ్చి పథకం ప్రకారమే హత్య చేసి వదిలి పారిపోయారా అనేది పోలీసులు దర్యాప్తులో తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా ఈమె అత్యంత సన్నిహితంగా మెలుగుతున్న వ్యక్తి సెల్ ఫోన్ శుక్రవారం మధ్యాహ్నం నుండి స్విచ్ ఆఫ్ చేసి ఉండడంతో ఈ అనుమానాలకు బలాన్ని చేకూర్చేదిగా మారింది. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో విగత జీవిగా యువతి నోటికి చున్నితో కట్టేసి పడి ఉన్న దృశ్యాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకున్న మధిర రూరల్ ఎస్సై లక్షీ ్మ భార్గవి, విషయాన్ని రూరల్ సీఐ డీ మధుకు సమాచారం అందించారు.



# వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌కు లంచం..

## డబ్బులు డిమాండ్ చేసిన విద్యుత్ శాఖ ఉద్యోగి అరెస్ట్

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త** :యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు టీజీఎస్పీడీసీఎల్‌లో పనిచేస్తున్న అసిస్టెంట్ లైన్‌మన్ (ఏఎల్ఎం) పప్పుల రమేష్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలలో చిక్కాడు. రైతు వ్యవసాయ బోర్‌వెల్‌కు విద్యుత్ సరఫరా కల్పించేందుకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ట్రాన్స్‌ఫార్మర్ అమర్చే పనికి అధికారిక అనుకూలం చూపిస్తానని రూ.35 వేల లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుండగా ఏసీబీ నల్గొండ రేంజ్ అధికారులు శనివారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఫిర్యాదుదారుని నుంచి లంచం తీసుకుంటుండగా నిందితుడిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి రూ.35 వేల ముద్రిత నగదును స్వాధీనం చేసుకున్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి అక్రమ లాభం పొందేందుకు విధులను నిజాయితీగా నిర్వహించలేదని ఏసీబీ పేర్కొంది. నిందితుడిని అరెస్ట్ చేసి నాంపల్లి ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు. ఫిర్యాదుదారుని వివరాలను భద్రతా కారణాల రీత్యా గోప్యంగా ఉంచినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేసిన సందర్భాల్లో ప్రజలు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు సమాచారం అందించాలని ఏసీబీ సూచించింది.




# మత్స్యసాగరమాల మరింత విస్తృతం

## శ్రీకాకుళం జిల్లా పరిధిలో మత్స్యకారగ్రామాల నుంచి రోడ్లు, సోలార్ లైట్లు

## కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుకు సిఎం చంద్రబాబు ప్రశంసలు

**శ్రీకాకుళం, మే 16 ప్రభాతవార్త** గంగపుత్రులకు పూర్తి తోడ్పాటు అందించే మత్స్యసాగర మాల ప్రాజెక్టును మరింతగా విస్తృతం చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం శ్రీకాకుళం జిల్లా పర్యటనకు విచ్చేసిన చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన స్టాల్స్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం మత్స్య సాగరమాల కార్యక్రమానికి సంబంధించి స్టాల్‌ను పరిశీలించారు. ఈ సంధర్భంగా రామ్మోహన్ నాయుడు ప్రాజెక్ట్ అమలు పరిచిన తీరును ముఖ్యమంత్రికి వివరించారు. శ్రీకాకుళం జిల్లా పరిధిలో మత్స్యకార గ్రామాల నుండి తీరానికి ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నుండి రోడ్లు, సి.ఎస్.ఆర్ నిధుల నిండి సోలార్ లైట్లను ఏర్పాటు చేసినట్టు రామ్మోహన్ నాయుడు వివరించారు. మత్స్యకారులకు ఈ కార్యక్రమం గొప్ప తోడ్పాటు అందిస్తోందని స్పష్టం చేశారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందిస్తూ మంచి కార్యక్రమం అభినందించారు. మిగిలిన మత్స్యకార ప్రాజెక్టులతో ఈ కార్యక్రమాన్ని అనుసంధానం చెయ్యాలని, యాప్ టెక్నాలజీ వాడుకుని మరింతగా కార్యక్రమాన్ని విస్తృతం చెయ్యాలని, ఇందుకు సంబంధించి పూర్తి వివరాలతో సిద్ధం కావాలని కలెక్టర్‌కు ఆదేశించారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేపట్టిన బృహత్తర కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టిని ప్రత్యేకంగా ఆకర్షించడం పట్ల ఇటు మత్స్యకారులు, అటు కూటమి శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దేశంలోనే ప్రత్యేకమైన కార్యక్రమంగా స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిలిచిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జిల్లాలోని నరసన్నపేటలో జరిగిన స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. తొలుత హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన రామ్మోహన్ నాయుడు ఆయనతో పాటుగా సభా వేదిక ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రామ్మోహన్ నాయుడు నరసన్నపేటలో ఈరోజు కార్యక్రమం జరగడం ఆనందంగా ఉందని స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా శ్రీకాకుళం నిలవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. నిధులు వస్తే ఒక ప్రాంతం ఎలా అభివృద్ధి చెందుతుందో మనం శుభ్రతను పాటిస్తే అదే మనం పెట్టే పెద్ద పెట్టుబడి నిధి అని రామ్మోహన్ అన్నారు. ఇందుకు స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఒక వారధిలా ఉపయోగించుకోవాలని అన్నారు.

# చివరి దశకు సంక్షేమ హాస్టల్స్ నిత్యావసరాల టెండర్లు

## అధిక మొత్తాలను నమోదు చేసిన టెండర్లు రద్దు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ గురుకులాలు, హాస్టళ్లకు నిత్యావసరాలకు సంబంధించిన కిట్ల టెండర్ల ప్రక్రియ చివరి దశకు చేరింది. గుత్తేదార్లు బిడ్‌లో పేర్కొన్న ధరలు, మార్కెట్లో అమలవుతున్న ధరలను బేరీజు వేసుకుని అధికారులు తుది నిర్ణయం తీసుకోనున్నారు. స్టేషనరీ, నోటు పుస్తకాలు, ట్రాలీ బ్యాగ్‌ల టెండర్ల బిడ్లలో అధిక మొత్తాలను పేర్కొనడంతో వీటిని నిలిపివేయనున్నట్లు తెలియవచ్చింది. ప్రస్తుతానికి దుస్తులు, బూట్లు, సాక్సులు, ప్లేట్లు, గ్లాస్ వస్తువుల టెండర్లు ఆమోదించి, వీటికి సంబంధించి త్వరలో ఆర్డర్లు ఇచ్చే విషయాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. కాగా రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లకు జూన్ నాటికి నిత్యావసర వస్తువులను కామన్ ప్రొక్యూర్‌మెంట్ విధానంలో సేకరించేందుకు నిర్ణయం తీసుకున్నారు. నాణ్యతను నిర్ధారించడం, కాలపరిమితులకు కట్టుబడటం, పర్యవేక్షణ సులభతరం వంటి కీలక అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ కొత్త విధానాన్ని అవలంబిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు వెల్లడించారు. గతంలో జిల్లా స్థాయి సేకరణ కమిటీల ద్వారా సరఫరాదారులను ఖరారు చేసేవారు. కానీ ఈసారి ఈ సేకరణ ప్రక్రియను ఏకీకృత రాష్ట్ర స్థాయి చట్రం కింద నిర్వహించనున్నారు. ఈ సేకరణ ప్రక్రియను పర్యవేక్షి ంచడానికి, ఒక ప్రత్యేక ప్రాజెక్ట్ పర్యవేక్షణ విభాగాన్ని కూడా ఏర్పాటు చేసి, దాని నిర్వహణ పరిపాలనా బాధ్యతలను ఎస్సీ గురుకుల సొసైటీకి అప్పగించారు. సంక్షేమ హాస్టళకు కావాల్సిన 9 లక్షల మందికి పైగా విద్యార్థులకు యూనిఫాం, టై, బెల్ట్, నోటుపుస్తకాలు, బూట్లు, సాక్స్, రగ్గులు, మ్యాచ్, దుప్పట్లు, ట్రంకు పెట్టులు, డ్రెస్, ట్రాలీ బ్యాగ్‌లు, పీటీ డ్రెస్, నైట్ డ్రెస్ తదితర వస్తువులను సేకరించే ప్రక్రియ కొనసాగుతోంది. సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి నేతృత్వంలో టెండర్ల పరిశీలన, ఎంపిక తదితర అంశాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే వచ్చిన బిడ్లను పరిశీలించి అర్హులైన కాంట్రాక్టర్లను కూడా ఎంపిక చేసినట్లు సమాచారం. కాంట్రాక్టర్ల ఎంపిక అతి త్వరలో ఖరారు అవుతుందని, న్యాయశాఖ ఆమోదం పొందిన వెంటనే వారికి పనుల కేటాయింపు ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సాంఘిక సంక్షేమ అధికారులు తెలిపారు.

# భారత్‌కు తిరిగి వస్తున్న చోళుల కాలంనాటి విలువైన ఫలకాలు!

**హేగ్, మే 16:** భారత్‌నుంచి తరలివెళ్లి నెదర్లాండ్స్‌లో ఉన్న చారిత్రక సంపద మళ్లీ భారత్‌కు తిరిగివస్తోంది. 11వ శతాబ్దానికి చెందిన చోళుల కాలం నాటి రాగి ఫలకాలను నెదర్లాండ్స్ భారత్‌కు తిరిగి అప్పగించింది. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్ సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ విషయాన్ని ప్రధాని మోడీ సోషల్ మీడియాలో వెల్లడించారు.ప్రతి భారతీయుడికి ఇది ఆనందకరమైన క్షణం. 11వ శతాబ్దానికి చెందిన చోళ రాగి ఫలకాలు నెదర్లాండ్స్ నుంచి భారత్‌కు తిరిగి రానున్నాయని పేర్కొన్నారు. ఈ చోళ రాగి ఫలకాలలో 21 పెద్ద ఫలకాలు, 3 చిన్న ఫలకాలు ఉన్నాయని మోడీ తెలిపారు. వీటిలో ఎక్కువ భాగం ప్రపంచంలోని అత్యంత అందమైన భాషలలో ఒకటైన తమిళంలో రాసి ఉన్నాయని చెప్పారు. ఈ ఫలకాలు మహా చోళ చక్రవర్తి రాజేంద్ర చోళుడు తన తండ్రి రాజరాజ చోళుడు ఇచ్చిన మౌఖిక హామీని అధికారికంగా నమోదు చేసిన చారిత్రక ఆధారాలని పేర్కొన్నారు. అలాగే చోళుల వైభవం, సంస్కృతి, సముద్రాధిపత్యాన్ని కూడా ఇవి ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. చోళుల సంస్కృతి, వారి సముద్ర వాణిజ్య శక్తిపై భారత్‌కు ఎంతో గర్వంగా ఉందని మోడీ అన్నారు. ఈ చారిత్రక సంపదను తిరిగి భారత్‌కు అప్పగించినందుకు నెదర్లాండ్స్ ప్రభుత్వం, ముఖ్యంగా 19వ శతాబ్దం మధ్యకాలం నుంచి ఈ ఫలకాలను సంరక్షించిన లైడెన్ యూనివర్సిటీకి మోడీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇక పర్యటనలో భాగంగా నెదర్లాండ్స్ రాజు విలెమ్‌అలెగ్జాండర్, రాణి మాక్సిమాను రాజభవనంలో కలిశారు. ఈ సందర్భంగా భారత్‌నెదర్లాండ్స్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, భవిష్యత్ భాగస్వామ్యంపై కీలక చర్చలు జరిగినట్లు మోడీ వెల్లడించారు. ఈ భేటీ అనంతరం ప్రధాని మోడీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. రాయల్ ప్యాలెస్‌లో రాజు విలెమ్‌అలెగ్జాండర్, రాణి మాక్సిమాలను కలిశాను. సాంకేతికత, ఆవిష్కరణలు, సుస్థిర



అభివృద్ధి, వాణిజ్యం, జల వనరులు వంటి కీలక రంగాల్లో భారత్‌నెదర్లాండ్స్ స్నేహాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడం ఆనందంగా అనిపించిందని పేర్కొన్నారు. అలాగే భారత్, నెదర్లాండ్స్ దేశాలు పరస్పర ప్రయోజనాలతో పాటు భవిష్యత్ తరాలకు అనుకూలమైన ప్రపంచ నిర్మాణం అనే ఉమ్మడి లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయని మోడీ తెలిపారు. ఇక మోడీ సమక్షంలో టాటా ఎలక్ట్రానిక్స్, ఎస్ఎంఎల్ ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి.

# మైనింగ్ ఆదాయానికి గండి - యేటా తగ్గిపోతున్న రాబడి

## రూ.7,700 నుండి రూ.4 వేలకు చేరిక, సాంకేతికత ఉన్నా పెరగని రెవెన్యూ, అడ్డుకట్ట లేని అక్రమ మైనింగ్

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:**సంస్కరణలు, సాంకేతికత ఆధారిత నిఘా చర్యలు చేపట్టినప్పటికీ, గనులు మరియు భూగర్భశాస్త్ర శాఖ, తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ ఆదాయాలు తగ్గుతూనే ఉన్నాయి. సున్నపురాయి బ్లాకుల వేలంపాటలు, ఇసుక బజార్లు మందకొడిగా ఉన్న ఆదాయాన్ని పూడ్చలేకపోయాయి. మరోవైపు, తెలంగాణ వ్యాప్తంగా అక్రమ మైనింగ్, అనధికార క్రషింగ్ యూనిట్లు కొనసాగుతూనే ఉన్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ మైనింగ్‌ను అరికట్టడానికి సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో సంస్కరణలు ప్రవేశపెడుతున్నామని, సైట్ల వద్ద నిరంతర నిఘా ఉంచుతున్నామని గనులు, భూగర్భశాస్త్ర శాఖ చెబుతున్నప్పటికీ ఆదాయ వసూళ్లు ఇప్పటికీ మందకొడిగా ఉన్నాయి. ఏటా గన్నుల ద్వారా వచ్చే ఆదాయం పెరగాల్సి ఉన్నా, గత ఆర్థిక సంవత్సరాల్లో వచ్చిన రెవెన్యూ కంటే తగ్గడం విశేషం. ఈ విధంగా 2022-23 ఆర్థిక సంవత్సరం నుంచి గనులు, భూగర్భ శాఖ, తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ రాబడి వసూళ్లు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో, గనులు మరియు భూగర్భ శాఖ, తెలంగాణ ఖనిజ అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా రూ.7,705.53 కోట్ల ఆదాయం సమకూరింది. అదే 2024-25 ఆర్థిక



సంవత్సరానికి వచ్చేటప్పటికి గత ఏడాది వచ్చిన ఆదాయం కంటే దాదాపు రూ.2,200 కోట్లు కోత చోటు చేసుకుని ఆదాయ వసూళ్లు రూ.5,507.72 కోట్లకు తగ్గిపోయింది. ఇక గత ఆర్థిక సంవత్సరంలో 2025-26లో రెండు నెలలు మినహాయించి మొత్తం రాబడి రూ.3,998.51 కోట్లుగా ఉంది. దీంతో లక్ష్యాలను సాధించడం గనుల శాఖకు ఒక సవాలుగా కనిపిస్తోంది. కాగా గనులు, భూగర్భ శాఖ ఖనిజ రంగం యొక్క సమగ్ర అభివృద్ధి, ఆదాయ వసూళ్ల కోసం ప్రోత్సాహకాలను సైతం అమలు చేస్తోంది. ప్రస్తుతం, రాష్ట్రంలో చిన్న ఖనిజాల విభాగంలో 198 మైనింగ్ లీజులు, 1,644 క్వారీ లీజులు ఉన్నాయి. ఇక ప్రధాన ఖనిజాల విభాగంలో, నవంబర్ 2024లో మైనింగ్ లీజుల నిమిత్తం మూడు సున్నపురాయి బ్లాక్‌ల వేలం నిర్వహించింది. అయితే సాంకేతికంగా అర్హత కలిగిన బిడ్డర్లు లేకపోవడం వల్ల ఒక సున్నపురాయి బ్లాక్‌ను రద్దు చేశారు. 2024-25లో ముందస్తు చెల్లింపులో 20 శాతం మొదటి విడతగా రూ.12.55 కోట్లు అందాయి. రెండవ దశలో 2025 సెప్టెంబర్ 19, 23, తేదీలలో, రెండు సున్నపురాయి బ్లాక్‌ల కోసం కాంపోజిట్ లైసెన్సుల కొరకు వేలం నిర్వహించింది. ప్రాధాన్యత పొందిన బిడ్డర్లు వరుసగా రూ.12.93 కోట్లు, రూ. 4.49 కోట్ల బ్యాంకు గ్యారెంటీల రూపంలో పనితీరు భద్రతను సమర్పించారు. అదేవిధంగా మూడవ దశలో, ఈ ఏడాది జనవరి 28, 29 తేదీలలో రెండు సున్నపురాయి బ్లాక్‌లను మైనింగ్ లీజులుగా వేలం వేశారు. 2026 మార్చి చివరి నాటికి అంచనా వేసిన ఆదాయం రూ.12.26 కోట్లు. ఇది కాకుండా, అక్రమ మైనింగ్‌ను గుర్తించడం కోసం ఆ శాఖ గనుల పర్యవేక్షణ వ్యవస్థ, ఖనిజ వనరుల సమాచార వ్యవస్థ, జిఐఎస్ ప్లాట్‌ఫారమ్, ఆర్టిఫిషియల్ ఇంటిలెజెన్సీ, ఉపగ్రహ చిత్రాల ఆధారిత మార్పు గుర్తింపు వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది. అంతేకాకుండా, ఖనిజ రవాణా వాహనాల కోసం 140 జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థల సరఫరా, సంస్థాపన, అనుసంధానం కొరకు ఆ శాఖ ఏజెన్సీలను ఎంప్యానెల్ చేసింది. ఇదే సమయంలో క్రషర్, క్వారీ లీజు ప్రాంతాలలో మరిన్ని నిఘా కెమెరాలు, అధునాతన వ్యవస్థలతో పాటు, వెయిబ్రిడ్జ్‌లను కూడా ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించబడ్డాయి.

కాగా తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ కూడా రాష్ట్రవ్యాప్తంగా 19 ఇసుక బజార్లను ఏర్పాటు చేసింది. వీటిలో నాలుగు బజార్లు హెచ్ఎండిఏ పరిధిలో ఉన్నాయి. వినియోగదారులకు పారదర్శకంగా, సౌకర్యవంతంగా ఇసుకను సరఫరా చేయడమే ఈ చర్య యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఇసుక నిల్వ కేంద్రాలు మరియు క్రియాశీల ఇసుక తవ్వకం ప్రదేశాలలో నిజసమయ పర్యవేక్షణను మెరుగుపరచడానికి, కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి, కార్పొరేషన్ నిఘా వ్యవస్థల ఎపిఐ అనుసంధానాన్ని కూడా చేపట్టింది.

అయినా గనుల శాఖ, తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ ల రాబడి వసూళ్లు ప్రోత్సాహకరంగా లేవు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల నుంచి అక్రమ ఇసుక తవ్వకాలు, అనధికార క్రషింగ్ యూనిట్ల కార్యకలాపాలపై ఫిర్యాదులు అందుతున్నా వాటిని పట్టించుకోవడం లేదనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి.

17-5Pg 9_17-5Pg5.qxd 16/May/26 11:55 PM Page 1



# ఇరాన్‌పై మళ్లీ అమెరికా దాడులు!



## ఒప్పందానికి రాకుంటే మళ్లీ సైనిక చర్య తప్పదంటున్న ట్రంప్

**వాషింగ్టన్, టెహ్రాన్, మే 16:** శాంతి ఒప్పందానికి రాకుంటే మళ్లీ సైనిక చర్య తప్పదంటూ ఇరాన్‌కు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీచేస్తున్న ట్రంప్ తీరును చూస్తుంటే ఇరాన్‌పై అమెరికా మరోసారి దాడులకు సిద్ధమవుతోందని తాజా పరిణామాలు స్పష్టంచేస్తున్నాయి. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్నప్పటికీ, శాంతి చర్చలు కొలిక్కి రావడం లేదు. చర్చల్లో చాలా రోజులుగా ప్రతిష్టంభన కొనసాగుతోంది. చర్చలు ఎటూ తేలడం లేదు. ఇరాన్, అమెరికాఎవరికి వారు మొండి పట్టుదలతో ఉన్నారు. దీంతో సమస్య పరిష్కారానికి సైనిక చర్య ఒక్కటే సరైన దారి అని అమెరికా భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోసారి ఇరాన్‌పై దాడులు చేసేందుకు అమెరికా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈసారి దాడులకు ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ 2.0 అనే పేరు పెట్టినట్లు తెలుస్తోంది. అందులోనూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా చైనాలో పర్యటించడం ఈ ప్రచారానికి మరింత బలం చేకూరుస్తోంది. ఇరాన్ అణ్వాయుధ దేశం కావడాన్ని అమెరికాతోపాటు చైనా కూడా వ్యతిరేకించినట్లు అమెరికా తెలిపింది. ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదని ఇరు దేశాలు భావిస్తున్నాయి. దీంతో తాజా చర్చల్లో ఇరాన్‌పై దాడులు, అణ్వాయుధ తయారీ, హార్మూజ్ జలసంధి వంటి అంశాలు కూడా చర్చకు వచ్చాయి. ఇరాన్‌పై దాడులకు చైనా మద్దతును అమెరికా కోరినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, మళ్లీ దాడులకు దిగే అంశంపై అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. రెండు దేశాల మధ్య గత ఏప్రిల్ 7 నుంచి కాల్పుల విరమణ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. నెల రోజులు గడిచినప్పటికీ శాశ్వత శాంతి ఒప్పందం మాత్రం కుదరడం లేదు. ఇరాన్ శాంతి ప్రతిపాదనల్ని అమెరికా అంగీకరించడం లేదు. అణ్వాయుధ తయారీ అంశంలో అంగీకారం కుదరడం లేదు. అమెరికా ప్రతిపాదనల్ని ఇరాన్ వ్యతిరేకిస్తోంది. ప్రస్తుత పరిస్తితుల్లో ఇరాన్‌పై దాడులకు అమెరికా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. మరోవైపు ఇజ్రాయెల్ కూడా ఇందుకు సిద్ధంగా ఉన్నట్లు అమెరికా ప్రతినిధులు తెలిపారు. త్వరలో ఇరాన్-అమెరికా మధ్య శాంతి ఒప్పందం కుదరకపోతే మళ్లీ దాడులు ప్రారంభమయ్యే అవకాశం మాత్రం ఉంది. ఇదే సమయంలో అవసరమైతే తిరిగి యుద్ధం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇరాన్ కూడా ప్రకటించింది. మరోవైపు ఇరాన్‌పై యుద్ధం అంశం ట్రంప్‌కు రాజకీయంగా ఎలాంటి ఇబ్బందుల్ని తెస్తుందో చూడాలి. ఈ ఏడాది నవంబర్‌లో అమెరికాలో మిడ్ టర్మ్ ఎన్నికలు జరుగుతాయి.

### తైవాన్ స్వాతంత్ర్యం కోసం మేం పోరాడబోం: ట్రంప్

తైవాన్ అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది తమకు కష్టమైన సమస్యేనని వెల్లడించారు. భౌగోళికంగా ఆ ప్రాంతం తమకు చాలా దూరంలో ఉందని వ్యాఖ్యానించారు. 'తైవాన్ అంశం క్లిష్టమైన సమస్యే. ఈ ద్వీపం.. చైనాకు కేవలం 95 కిలోమీటర్ల దూరంలో ఉండగా, అమెరికాకు మాత్రం 15 వేల కి.మీ.లకు పైగా దూరాన ఉంది. ఎక్కువవ దూరం కావడంతో మేం వేగంగా స్పందించడం కష్టమే. చైనా చాలా శక్తివంతమైన, పెద్ద దేశం కూడా. ఉద్రిక్తతల విషయంలో చైనా, తైవాన్‌లు సంయమనం పాటించాలి' అని ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ట్రంప్ చెప్పారు. వారి స్వాతంత్ర్య ఆకాంక్షల కోసం అంతదూరం ప్రయాణించి మేం యుద్ధం చేయాలని అనుకోవడం లేదన్నారు. చైనా పర్యటన అనంతరం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. తైవాన్ సమస్యను సరిగ్గా పరిష్కరించకపోతే.. అమెరికా-చైనా మధ్య ఘర్షణ తలెత్తే ప్రమాదం ఉందని ట్రంప్‌నకు జిన్‌పింగ్ స్పష్టం చేసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అమెరికా-చైనాలు భాగస్వామ్య దేశాలుగా ఉండాలే తప్పా.. ప్రత్యర్థులుగా కాదని జిన్‌పింగ్ పేర్కొనడం గమనార్హం. తైవాన్‌న తనలో పూర్తిగా విలీనం చేసుకోవాలని చైనా కోరుకుంటోంది. తైవాన్ స్వాతంత్ర్యాన్ని అమెరికా బహిరంగంగా వ్యతిరేకించాలన్నది చైనా వాదన. 'తైవాన్ విషయంలో చైనా ఏకపక్ష చర్యలకు దిగరాదు' అని ఇంతకాలం అమెరికా స్పష్టం చేస్తూ వచ్చింది. దానికి భిన్నంగా ఇప్పుడు ట్రంప్ మాట్లాడుతున్నారు. తైవాన్‌కు ఆయుధాలు విక్రయించాలా, వద్దా అనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పడమూ ఆయన వైఖరిలో మార్పును వెల్లడిస్తోంది.



## నెదర్లాండ్స్‌లో ప్రధానిమోడీకి ఎన్‌ఆర్‌ఐల అపూర్వ స్వాగతం

**హేగ్, మే 16:** ప్రధాని నరేంద్ర మోడీ తన నెదర్లాండ్స్ పర్యటనలో భాగంగా రాజధాని హేగనగరంలో ప్రవాసభారతీయులు శనివారం అపూర్వస్వాగతం పలికారు. ప్రధాని మోడీ రాక పట్ల వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రధానిని చూసేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రవాస భారతీయులు ఆనందోత్సాహాలతో నిండిపోయారు. ఈ సందర్భంగా పలువురు ప్రవాసులు తమ సంతోషాన్ని పంచుకున్నారు. "మా దేశానికి విచ్చేసిన ప్రధాని మోడీకి స్వాగతం పలకడం మాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాం. ఆయన రాక మా అందరికీ గర్వకారణం" అని ఒకరు వ్యాఖ్యానించారు. "ఈ ఉదయం హేగ్‌లో ప్రధాని మోడీని చూసే అవకాశం రావడం నా అదృష్టం" అని మరో ప్రవాస భారతీయుడు తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. రామాయణ వరల్డ్ సంస్థ ప్రతినిధులు కూడా ప్రధానిని కలిసేందుకు ఎంతో ఉత్సాహంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, తమకు అవకాశం కల్పించినందుకు భారత రాయబార కార్యాలయానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. మరోవైపు, ప్రవాస భారతీయులు చూపిన ఆదరణపై ప్రధాని మోడీ కూడా స్పందించారు. నెదర్లాండ్స్‌లో తనకు లభించిన స్వాగతం అద్భుతంగా ఉందని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో పేర్కొన్నారు. కథక్, ఒడిస్సీ, భరతనాట్యం, కూచిపూడి, మోహినియాట్టం వంటి శాస్త్రీయ నృత్యాలతో పాటు గర్బా ప్రదర్శనతో తనకు స్వాగతం పలకడం విశేషమని ఆయన తన పోస్టులో వివరించారు. ఆ కార్యక్రమానికి సంబంధించిన కొన్ని ఫోటోలను కూడా పంచుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. డచ్ రాజు విల్లెంఅలెగ్జాండర్, రాణి మాక్సిమాతో కూడా సమావేశమవుతారు. మే 17 వరకు కొనసాగనున్న ఈ పర్యటనలో, అక్కడి ప్రముఖ వ్యాపారవేత్తలతోనూ ప్రధాని భేటీ కానున్నారు. 2017 తర్వాత మోడీ నెదర్లాండ్స్‌లో పర్యటించడం ఇది రెండోసారి. భారత్‌నెదర్లాండ్స్ ద్వైపాక్షిక సంబంధాలలో ఈ పర్యటనను చాలా కీలకమైనదిగా నెదర్లాండ్స్ భావిస్తోంది.

## 19, 20 తేదీల్లో పుతిన్ చైనా పర్యటన..



**మాస్కో, మే 16:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చైనాలో పర్యటించనున్నారు. ఈనెల19, 20వ తేదీల్లో ఆయన పర్యటన కొనసాగుతుంది. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ఆయన భేటీ కానున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టూర్ చేసిన కొన్ని రోజుల తేడాలోనే రష్యా అధ్యక్షుడు చైనా ట్రిప్‌కు వెళ్తున్నారు. పుతిన్, జిన్‌పింగ్ ఇద్దరూ ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. అంతర్జాతీయ, ప్రాంతీయ సమస్యలపై స్పందించనున్నారు. సంయుక్త డిక్లరేషన్‌పై ఇద్దరు నేతలు సంతకం చేయనున్నారు. ఇరాన్ సంక్షోభం నేపథ్యంలో ఇద్దరు నేతల భేటీ కీలకం కానున్నది. రష్యా అధ్యక్షుడికి చైనా ఆహ్వానం పంపినట్లు క్రెమ్లిన్ తన ప్రకటనలో తెలిపింది. పుతిన్ తన పర్యటనలో చైనా ప్రధాని లీక్వి యాంగ్‌ను కూడా కలుసుకుంటారు. వాణిజ్యం, ఆర్థిక సంబంధాలపై చర్చించనున్నారు. గత ఆగస్టులోనే పుతిన్ చైనాలో విజిట్ చేశారు. బీజింగ్‌లో షాంఘై కార్పొరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్ జరిగినప్పుడు పుతిన్ వెళ్లారు. చైనాలో పర్యటించనున్నారు. నవంబర్‌లో షెన్‌జెన్‌లో జరిగే ఏషియా పసిఫిక్ ఎకనామిక్ కార్పొరేషన్ మీటింగ్‌కు హాజరుకానున్నారు.

## యూరోప్ జనాభా కంటే ఎక్కువ మంది భారత్‌లో ఓటర్లు

### నెదర్లాండ్స్ పర్యటనలో ప్రధాని మోడీ

**హేగ్, మే 16:** మొత్తంయూరోప్‌లో ఉన్న జనాభాకంటే ఎక్కువోటర్లు భారత్‌లో ఉన్నారని, తమ దేశంలో 90 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 2024 లోకసభ ఎన్నికల్లో మొత్తం 64 కోట్ల మంది ఓటు వేశారని యూరప్ దేశాల జనాభా మొత్తం కలిపినా 64 కోట్ల మంది కూడా లేరని వ్యాఖ్యానించారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ఆయన హేగ్ నగరంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధానికి అక్కడ సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనస్వాగతం లభించింది. ప్రవాస భారతీయులతో కరచాలనం, మాటామంతీ నిర్వహించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసించేవారని ఈ సందర్భంగా ప్రధాని గుర్తు చేసుకున్నారు. హేగ్ నగరం భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు. ఈ సందర్భంగా ఈయూ దేశాలను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రస్థానంలో ఉన్నదని, నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని, ఇప్పుడు ఆ సంఖ్య 100 దాటిందని తెలిపారు. సెమీకండక్టర్ల విషయంలో భారత్ కీలక ముందడుగు వేసిందని అన్నారు. భారత్‌లో సెమీ కండక్టర్ ప్లాంట్ల పనులు జరుగుతున్నాయని చెప్పారు. మేడిన్ ఇండియా చిప్‌లు తయారవుతున్నాయని, ఏఐ సమ్మిట్, జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించగలిగామని ప్రధాని గుర్తుచేశారు.

## యుపిలో ప్రసాదం తిన్న భక్తుల్లో 62 మందికి అస్వస్థత

**కన్నౌజ్, మే 16:** ఉత్తర ప్రదేశ్‌లోని ఒక గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రసాదం తిన్న భక్తుల్లో 62 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన యూపీలోని కన్నౌజ్ జిల్లా, సిమోపూర్ గ్రామానికి చెందిన మున్నాలాల్ కశ్యప్ అనే వ్యక్తి తన ఇంటిలో ఒక ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బంధువులు, సన్నిహితుల్ని ఆహ్వానించారు. కార్యక్రమం అనంతరం అందరికీ భోజన ప్రసాదం అందించారు. అయితే, ఈ ప్రసాదం తిన్న తర్వాత భక్తులకు కొన్ని గంటల్లోనే కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు వంటివి మొదలయ్యాయి. రాత్రి పూట బలహీనంగా తయారయ్యారు. దీంతో వారి బంధువులు, కుటుంబ సభ్యులు ముందుగా ప్రథమ చికిత్స కోసం స్థానిక ప్రైవేటు క్లినిక్‌లకు తీసుకెళ్లారు. అయితే, ఇలాంటి లక్షణాలే ఎక్కువ మందికి కనిపించడం, కొందరి పరిస్థితి మరీ విషమించడంతో జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రికి అర్ధరాత్రి తరలించారు.

## వెళ్తే వెళ్లండి.. కొత్తగా పార్టీ నిర్మిస్తా!

### పార్టీ నేతల సమావేశంలో మాజీ సిఎం మమతా బెనర్జీ



**కోల్‌కత్తా, మే 16:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విబేధాలు తలెత్తాయనే ఊహాగానాలు వినిపించాయి. ఈ నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారని తెలుస్తోంది. పార్టీలో ఉండాలనుకునే వారు ఉండవచ్చని, వద్దనుకునే వాళ్ళు వెళ్ళిపోవచ్చని ఆమె స్పష్టంగా చెప్పినట్లు టీఎంసీ వర్గాలు వెల్లడించాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థులతో కాళీఘాట్‌లోని తన నివాసంలో మమతా బెనర్జీ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ మాట్లాడుతూ, ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ పార్టీ తిరిగి పుంజుకుంటుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ మారాలనుకునే వారిని వెళ్ళనీయండని, పార్టీని కొత్తగా నిర్మిస్తానని ధీమా వ్యక్తం చేశారు. దెబ్బతిన్న పార్టీ కార్యాలయాలను పునర్నిర్మించాలని సూచించారు. వాటికి రంగులు వేద్దామని, అవసరమైతే తాను కూడా వేస్తానని తెలిపారు. టీఎంసీ ఎప్పటికీ తలవంచదని అన్నారు. ప్రజల తీర్పును వారు దొంగిలించారని విమర్శించారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ పార్టీ మళ్లీ పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. పార్టీ నుంచి వెళ్లాలనుకునేవారు వెళ్లిపోవచ్చని, తాను పార్టీని మళ్లీ కొత్తగా నిర్మిస్తానని అన్నారు. పార్టీలోనే ఉండాలని అనుకునేవాళ్ల ప్రత్యర్థుల చేతిలో దెబ్బతిన్న పార్టీ కార్యాలయాలను పునర్నిర్మించాలని పిలుపునిచ్చారు. కార్యాలయాలను పునర్నిర్మించి రంగులు వేయాలని సూచించారు. అవసరమైతే తాను కూడా స్వయంగా పార్టీ కార్యాలయాలకు రంగులు వేస్తానని చెప్పారు. టీఎంసీ ఎప్పటికీ తల వంచదని చెప్పారు.

ప్రజల తీర్పును బీజేపీ దొంగిలించిందని విమర్శించారు. తృణమూల్ పార్టీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఈ సమావేశానికి సంబంధించిన ఫోటోలను పంచుకుంది.

ఆ పోస్టుకు టీఎంసీ ఒక కుటుంబంలా ఐక్యంగా నిలుస్తుంది. ప్రజల తీర్పును దోచుకునే వారి ముందు మేం ఎప్పటికీ తలవంచం. సత్యమే గెలుస్తుందని క్యాప్షన్ రాసింది. కాగా బెంగాల్‌లో మొత్తం 294 స్థానాలకు ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా 3 దఫాలుగా అధికారంలో ఉన్న టీఎంసీ కేవలం 80 సీట్లనే గెలుచుకుంది.

మమతకు కంచుకోట అయిన భవానీపూర్‌లో ఆమె ఓటమి పాలయ్యారు.

## మంత్రులకు శాఖలు కేటాయించిన సిఎం విజయ్

### హోం, మహిళా శిశుసంక్షేమం, రెవెన్యూ సిఎం వద్దనే..



**చెన్నై,మే 16:** తమిళనాడులో కొత్తగా ఏర్పడిన టీవీకే ప్రభుత్వంలోని మంత్రులకు శాఖలను శనివారం కేటాయించారు. హోం, పోలీస్, మహిళా శిశు సంక్షేమం వంటి కీలక శాఖలను ముఖ్యమంత్రి విజయ్ తన వద్దే ఉంచుకున్నారు. ప్రజా, సాధారణ పరిపాలన, రెవెన్యూ, ప్రత్యేక కార్యక్రమాల అమలు, యువజన, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమం, పురపాలక పరిపాలన, పట్టణ, నీటి సరఫరా శాఖల బాధ్యతలు కూడా ఆయన నిర్వహించనున్నారు. సీనియర్ నేత కేఏ సెంగోట్టయ్యన్‌కు ఆర్థిక శాఖ కేటాయించారు. కొత్త ప్రభుత్వంలో ఆర్థిక, పెన్షన్లు, పెన్షన్ అలవెన్సుల శాఖలను ఆయన నిర్వహిస్తారు. విజయ్ కేబినెట్‌లో పిన్న వయస్కురాలైన మంత్రి సెల్వి ఎస్ కీర్తనకు పరిశ్రమల శాఖను కేటాయించారు. పెట్టుబడుల ప్రోత్సాహ శాఖ బాధ్యతలను కూడా ఆమె పర్యవేక్షిస్తారు. మరోవైపు టీవీకేలో కీలకమైన ఎన్ ఆనంద్ గ్రామీణాభివృద్ధి, జలవనరుల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీలు, పంచాయతీ యూనియన్, పేదరిక నిర్మూలన, గ్రామీణ రుణగ్రస్తత, చిన్న నీటిపారుదలతో సహా సాగునీటి ప్రాజెక్టులు ఆయన పరిధిలోని శాఖల్లో ఉన్నాయి. మరో మంత్రి ఆదవ్ అర్జునకు ప్రజా పనులు, క్రీడాభివృద్ధి శాఖలు కేటాయించారు. క్రీడాభివృద్ధితో పాటు భవనాలు, రహదారులు, చిన్న ఓడరేవులతో సహా ప్రజా పనులను ఆయన పర్యవేక్షిస్తారు. డాక్టర్ కేజీ అరుణ్‌రాజ్‌కు ఆరోగ్యం, వైద్య విద్య, కుటుంబ సంక్షేమ శాఖలను కేటాయించారు. పి. వెంకటరమణన్‌కు ఆహార, పౌర సరఫరాల శాఖలు లభించాయి. వినియోగదారుల పరిరక్షణ, ధరల నియంత్రణ వ్యవహారాలు కూ ఆయన పర్యవేక్షణలో ఉన్నాయి. మరో మంత్రి ఆర్. నిర్మల్ కుమార్‌కు ఇంధన వనరులు, న్యాయ శాఖ బాధ్యతలు అప్పగించారు. విద్యుత్, సంప్రదాయేతర ఇంధన అభివృద్ధి, న్యాయ శాఖ, న్యాయస్థానాలు, జైళ్లు, అవినీతి నివారణ, శాసనసభ, గవర్నర్, ఎన్నికలు, పాస్‌పోర్ట్‌ల శాఖలు ఆయన పరిధిలోకి వస్తాయి. మంత్రి రాజ్‌మోహన్‌కు పాఠశాల విద్య, తమిళ అభివృద్ధి, సమాచార, ప్రచార శాఖ బాధ్యతలు అప్పగించారు. పురావస్తు శాస్త్రం, తమిళ అధికార భాష, తమిళ సంస్కృతి, ఫిల్మ్ టెక్నాలజీ, సినిమాటోగ్రాఫ్ చట్టం, న్యూస్‌ప్రింట్ నియంత్రణ, స్టేషనరీ, ప్రింటింగ్, ప్రభుత్వ ముద్రణాలయాలను కూడా ఆయన పర్యవేక్షిస్తారు. మరో మంత్రి డాక్టర్ టి.కె. ప్రభుకు సహజ వనరుల శాఖను కేటాయించారు. ఖనిజాలు, గనుల శాఖల బాధ్యతలను ఆయనకు అప్పగించారు.



## మాల్దీవుల్లో విషాదం.. స్కూబా డైవింగ్‌కు వెళ్లి ఐదుగురు మృతి

### కొనసాగుతున్న గాలింపు చర్యలు

**మాలె, మే 16:** పర్యాటక కేంద్రమైన మాల్దీవుల్లో విషాదం జరిగింది. అక్కడి దీవుల్లోని ఒక సముద్ర గర్భంలోని గుహలోకి స్కూబా డైవింగ్ చేస్తూ వెళ్లిన ఐదుగురు అన్వేషకులు ప్రాణాలు కోల్పోయారు. దేశ చరిత్రలోనే ఇది అతిపెద్ద స్కూబా డైవింగ్ ప్రమాదమని అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. ఇటలీకి చెందిన మోనికా మాంటె ఫాల్కన్, జార్జియా సోమాకల్, ఫెడెరికో గ్వాల్‌టైరి, మ్యూరియెల్ ఒడెనినో, జియాన్లుకా బెనెడెట్టి అనే ఐదుగురు స్కూబా డైవర్లు వావు అటోల్ అనే సముద్ర గర్భంలోని గుహలోకి గురువారం అన్వేషణకు వెళ్లారు. ఇది దాదాపు 50 మీటర్ల లోతు ఉంటుంది. నీళ్లలో అన్వేషణకు వెళ్లిన వారు ఎంతసేపటికి పైకి రాలేదు. దీనిపై సమాచారం అందుకున్న అధికారులు, రక్షక దళాలు సహాయక చర్యలు ప్రారంభించాయి. ఐదుగురి కోసం అన్వేషణ సాగిస్తున్నాయి. వీరిలో బెనెడెట్టి అనే ఒక స్కూబా డైవర్ మృతదేహం మాత్రమే దొరికింది. నీళ్లలో గుహ ముఖద్వారం వద్ద అతడి మృతదేహం లభ్యమైంది. మిగతా నలుగురి కోసం ఆపరేషన్ కొనసాగుతోంది.

## సంక్షిప్తంగా..

### తమిళ సిఎం విజయ్‌కి ఇంటినుంచే లంచ్‌బాక్స్!

**చెన్నై, మే 16:** తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నటుడు సి. జోసెఫ్ విజయ్, తన విలక్షణమైన పనితీరుతో వార్తల్లో నిలుస్తున్నారు. ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచే ఆయన అనుసరిస్తున్న క్రమశిక్షణ, సమయపాలన రాష్ట్ర అధికార వర్గాల్లో చర్చకు దారితీసాయి. ఓ సాధారణ ప్రభుత్వ ఉద్యోగి మాదిరిగా ఆయన వ్యవహరిస్తున్న తీరుపై ఉన్నతాధికారులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 10న ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ ప్రతిరోజూ నిర్దేశిత సమయానికి పావుగంట ముందే చెన్నైలోని సెయింట్ జార్జ్ కోటలో ఉన్న సచివాలయానికి చేరుకుంటున్నారు. ఇంటి నుంచి స్వయంగా లంచ్ బాక్స్ తెచ్చుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. భోజన విరామ సమయంలో కూడా తన ఛాంబర్‌కే పరిమితమై, భోజనం ముగించి వెంటనే తిరిగి విధుల్లో నిమగ్నమవుతున్నారు.

### అతీంద్రియ శక్తులున్నాయని నమ్మించి పలువురిపై అత్యాచారం!

**లండన్, మే 16:** తనకు అతీంద్రియ శక్తులున్నాయని నమ్మించి 12 ఏళ్ల బాలికలు సహా పలువురు మహిళలపై అత్యాచారాలకు పాల్పడిన భారత సంతతి ఇమామ్‌కు యూకే కోర్టు జీవిత ఖైదు విధించింది. తూర్పు లండన్‌కు చెందిన 54 ఏళ్ల అబ్దుల్ హలీమ్ ఖాన్ కనీసం 20 సంవత్సరాలు జైలులో గడపాలని స్నారెస్‌బ్రూక్ క్రౌన్ కోర్టు తీర్పు వెలువరించింది. ఓల్డ్ ఫోర్డ్ రోడ్‌లో ఇమామ్‌గా పనిచేస్తున్న అబ్దుల్ హలీమ్ ఖాన్ తన మతపరమైన హోదాను అడ్డం పెట్టుకుని తొమ్మిదేళ్ల పాటు ఘోరాలకు పాల్పడ్డాడు. 2005 నుంచి 2014 మధ్య కాలంలో ఏడుగురు మహిళలు, బాలికలను లైంగికంగా హింసించాడు. బాధితులతో ఏకాంతంగా మాట్లాడాలని చెప్పి వారిని ఫ్లాట్లు, రహస్య ప్రదేశాలకు పిలిపించేవాడు. అక్కడ వారిపై లైంగిక దాడికి పాల్పడుతూ తనను ఒక అతీత శక్తి (జిన్) ఆవహించిందని నమ్మించే ప్రయత్నం చేసేవాడని విచారణలో తేలింది.

### గ్యాంగ్‌రేప్ కేసు-ఇద్దరు మహిళలు సహా ఐదుగురి అరెస్ట్

**గ్వాలియర్, మే 16:** మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో కిడ్నాప్‌కు గురైన బాలికపై బెంగళూరులో సామూహిక అత్యాచారం జరిగిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ దారుణమైన కేసులో ఇద్దరు మహిళలు సహా ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది జనవరిలో గ్వాలియర్‌కు చెందిన బాలికను నిందితులు కిడ్నాప్ చేసి బెంగళూరుకు తరలించారు. బాలిక కనిపించకపోవడంతో ఆమె తల్లి ఫిబ్రవరిలో పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన కుమార్తెను మాయమాటలు చెప్పి బెంగళూరుకు తీసుకెళ్లారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొంది. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు వెంటనే దర్యాప్తు ప్రారంభించి, బెంగళూరులో బాలికను గుర్తించి రక్షించారు. ఆ సమయంలో ఆమెను బందీగా ఉంచిన ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు.

### ఐసిస్ అగ్ర కమాండర్ హతం : ట్రంప్ పోస్టు

**వాషింగ్టన్, మే 16:** ఐసిస్ అగ్ర కమాండర్ అబు-బిలాల్ అల్-మినూకిని మట్టుబెట్టినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అమెరికా, నైజీరియా సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. అతడి మృతితో ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలు మరింత బలహీనమవుతాయని ట్రూత్‌లో ట్రంప్ పోస్టు పెట్టారు. 'నా ఆదేశాల మేరకు అమెరికా బలగాలు, నైజీరియా భద్రతా బలగాలు ఐసిస్ అగ్ర కమాండర్ అబు-బిలాల్ అల్-మినూకిని మట్టుబెట్టాయి. ఐసిస్‌లో రెండో అత్యున్నత హోదాలో ఉన్న మినూకి ఆఫ్రికాల్లో దాక్కోగలనని భావించాడు. కానీ మా గూఢచార వర్గాలు అక్కడా ఉన్నాయనే విషయం తెలుసుకోలేకపోయాడు. ఇక అతడు ఆఫ్రికా ప్రజలను భయభ్రాంతులకు గురిచేయలేడు. అమెరికన్లు లక్ష్యంగా ఆపరేషన్లకు ప్లాన్ చేయడంలో సహకరించలేడు. అమెరికాతో కలిసి పనిచేసిన నైజీరియా ప్రభుత్వానికి థాంక్స్' అని ట్రంప్ రాసుకొచ్చారు.

### మనీలాండరింగ్ కేసులో ప్రియాంకగాంధీ భర్త వాద్రాకు ఊరట!

**గురుగ్రామ్, మే 16:** హర్యానాలోని గురుగ్రామ్ భూ కుంభకోణం, మనీలాండరింగ్ కేసులో ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకా గాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు బెయిల్ లభించింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. దాంతో వాద్రాకు పెద్ద ఉపశమనం లభించినట్లయ్యింది. ఇవాళ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరైన వాద్రాకు ప్రత్యేక న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రాబర్ట్ వాద్రాకు చెందిన స్కై లైట్ హాస్పిటాలిటీ సంస్థ 2008లో హర్యానాలోని శిఖోపూర్ గ్రామంలో ఒంకార్వేగర్ ప్రాపర్టీస్ నుంచి 3.53 ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. ఈ డీల్ సమయంలో వాద్రా తప్పుడు పత్రాలు సమర్పించారని, ఎలాంటి నగదు చెల్లించకుండా (నగదుగా మారని చెక్కు ద్వారా) లావాదేవీలు జరిపారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆరోపించింది.

## మైనర్‌బాలిక 28 వారాల ప్రెగ్నెన్సీ తొలగించండి

### ప్రభుత్వ వైద్యకళాశాలకు మద్రాస్ హైకోర్టు ఆదేశం

**చెన్నై, మే 16:** 12 ఏళ్ల మైనర్ బాలిక గర్భం దాల్చిన కేసులో తీర్పు ఇచ్చింది. 28 వారాల ప్రెగ్నెన్సీ తొలగించాలని మద్రాసు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.ప్రభుత్వ నమ్మక్కల్ మెడికల్ కాలేజీ, ఆస్పత్రికి ఈ ఆదేశాలు జారీ చేసింది. మైనర్ అమ్మాయిపై లైంగిక దాడికి పాల్పడి ఆమెను గర్భవతిని చేశారు. ఆమె ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రెగ్నెన్సీ తొలగించాలని మద్రాసు హైకోర్టు ఆదేశించింది. హైకోర్టుకు చెందిన వెకేషన్ బెంచ్ ఈ ఆదేశాలు ఇచ్చింది. మైనర్లు గర్భం దాల్చడాన్ని ఇటీవల సుప్రీంకోర్టు వ్యతిరేకించిన విషయం తెలిసిందే. కేసులను ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే కొత్త చట్టాన్ని రూపొందించాలని సుప్రీం తన ఆదేశాల్లో పేర్కొన్నది. పాత చట్టాల ప్రకారం మైనర్లు తమ గర్భాన్ని తొలగించుకునేందుకు 20 వారాల వరకు అనుమతి ఉన్నది. తమిళనాడు కేసులో బాధితురాలి తల్లి మద్రాసు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. 12 ఏళ్ల తన కూతుర్ని ఓ నిందితుడు రేప్ చేసినట్లు ఆమె పేర్కొన్నది. బీఎన్ఎస్ సెక్షన్ 87 కింద క్రిమినల్ కేసు నమోదు చేశారు. 2021 పోక్సో చట్టంలోని వివిధ సెక్షన్లకింద మరియు 6 కింద కేసు బుక్ చేశారు. ప్రస్తుతం ఆ మైనర్ గర్భం దాల్చి 28 వారాలు అవుతోంది. ఆ అమ్మాయికి ప్రభుత్వ నమ్మకల్ మెడికల్ కాలేజీలో చికిత్స జరుగుతోంది. అయితే ప్రెగ్నెన్సీ తొలగించేందుకు ప్రభుత్వ అనుమతి కావాలని తల్లి తన పిటీషన్‌లో కోరింది. మద్రాసు హైకోర్టు జస్టిస్ ఎల్ విక్టోరియా గౌరి ఈ కేసులో తీర్పు ఇచ్చారు. ప్రెగ్నెన్సీ తీసివేసేందుకు ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదని, కానీ పాజిటివ్ దిశలో ఆదేశాలు కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరారు. ప్రభుత్వ వివరణను ఆమోదించిన కోర్టు ప్రెగ్నెన్సీ తొలగించాలని ఆదేశిస్తూ, పిటీషన్‌ను క్లోజ్ చేశారు. ప్రెగ్నెన్సీ తొలగింపు విషయంలో కొన్ని రూల్స్ ఉన్నాయి.

## దేశంలో తొలిసారి రూ.182 కోట్ల జీహాదీ డ్రగ్స్ రికవరీ

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**న్యూఢిల్లీ, మే 16:** దేశంలో తొలిసారి జిహాదీ డ్రగ్ ను స్వాధీనం చేసుకున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చెప్పారు. అంతర్జాతీయ నార్కోటిక్స్ ట్రాఫిక్కింగ్ బృందంపై ఉక్కుపాదం మోపినట్లు తెలిపారు. కాప్టగాన్ అనే ఆ డ్రగ్ విలువ మార్కెట్లో సుమారు 182 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. డ్రగ్స్ పట్టివేతకు ఆపరేషన్ రేజ్‌పిల్ అనే కోడ్ నేమ్ పెట్టారు. డ్రగ్ ట్రాఫిక్కింగ్‌కు పాల్పడిన విదేశీ వ్యక్తిని అరెస్టు చేశారు. ఆ కన్‌సైన్మెంట్ ను పశ్చిమాసియా దేశాలకు తరలిస్తున్నారు. ఇండియాను ట్రాన్సిట్ మార్గంలో వాడేందుకు ప్రయత్నించారు. అమిత్ షా తన ఎక్స్ అకౌంట్‌లో ఈ విషయాన్ని చెప్పారు. డ్రగ్ ఫ్రీ ఇండియా కావలన్న లక్ష్యంతో మోడీ సర్కారు పనిచేస్తోందని వివరించారు.



# తిరుపతిలో వైసిపి,కూటమినేతల ధర్నాతో ఉద్రిక్తత

**తిరుపతి,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో అటు వైసిపి నేతలు ఇటు కూటమి పార్టీల మహిళలు రోడ్డుపైకి రావడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. తిరుపతిలో రౌడీయిజం పెరిగిపోయిందని వైసిపి నేతలు, వైసిపి గంజాయి ఆగడాలు ఎక్కువయ్యాయని కూటమి పార్టీల మహిళలు రోడ్డుపైకి రావడంతో శనివారం ఉదయం గాంధీ విగ్రహం వద్ద ఆందోళనకు దిగారు. ఇరువర్గాలు మాటామాటా నినాదాలతో పరిస్థితి అదుపుతప్పింది. గొడవలకు దిగే పరిస్థితితో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు. దీంతో పరిస్థితి చక్కబడింది. భూమన కుటుంబానికి వ్యతిరేకంగా మహిళల ఆందోళనచేయడం, రౌడీబ్యాచ్‌ను అరెస్టు చేయాలని వైసిపి నేతలు హంగామాతో ఈ పరిస్థితి ఏర్పడింది.

# ప్రేమ విఫలమవడంతోనే యువతి ఆత్మహత్య


ఆదిలక్ష్మి (ఫైల్)

**తిరుపతి, మే 16 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నగరం లోని గరుడ వార ధిపై నుండి క్రిం దపడి ఆత్మహత్య చేసుకున్న యువతి ఘటనలో ప్రేమ విఫలమే కారణంగా పోలీసులు తెలిపారు. వారధిపై నుండి దూకి నంద్యాల జిల్లా జూపాడు బంగ్లా పాయ మంచాలకు చెందిన ఆదిలక్ష్మి (27)ఆత్మహత్య చేసుకుంది. తిరుపతికి వలస వచ్చిన సోదరుడు అన్నాసాములు వివరాలతో ప్రేమ విఫలమ వడంతోనే ఈ అఘాయిత్యానికి పాల్పడింది. తిరుపతి రుయాలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయిందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి బంధు వులకు అప్పగించినట్లు తిరుపతి ఈస్ట్ ఎస్ఐ స్వాతి తెలిపారు.



# తిరుపతిలో కామాంధుడి దిష్టిబొమ్మ దగ్ధం

## నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలన్న ప్రజా సంఘాలు

**తిరుపతి,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిఎస్‌టి కార్యాలయంలో పనిచేస్తున్న రామ్మూర్తి తన వదిన కుమార్తె అని కూడా చూడకుండా(16)ఏళ్ల బాలికను మాయమాటలు చెప్పి లొంగదీసుకుని పలుమార్లు అత్యాచారానికి పాల్పడి, అనంతరం బాలికను కిడ్నాప్ చేసి పరారీలో ఉన్నాడని ఆరోపిస్తూ ఐద్వా మహిళ సంఘాలు ఆందోళన చేపట్టారు. తిరుపతి సుందరయ్య నగర్ కూడలి వద్ద ఐద్వా ,వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కామాంధుడి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి. సాయి లక్ష్మి, సిఐటియు శ్రామిక మహిళా కన్వీనర్ లక్ష్మి మాట్లాడుతూ కూతురితో సమానమైన మైనర్ బాలికను మోసం చేసి అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబం పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా అధికారులు సరైన స్పందన ఇవ్వడం లేదని విమర్శించారు. హైద రాబాద్‌లో జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్ప టికీ, ఇక్కడ కేసు నమోదు చేయడంలోను నిందితున్ని అరెస్టు చేయడంలోనూ పోలీసులు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బాధితురాలి కుటుంబ సభ్యుల వేదనను పట్టిం చుకోకుండా మీ కేసును మీ ఊరికి వెళ్లండి.. మేము చూసుకుంటాం అనే విధంగా మాట్లా డటం బాధాకరమని అన్నారు. కన్న కూతురు ఎక్కడుందో ఎలా ఉందో తెలియకుండా ఊరికి ఎలా పోగలమని బాధిత కుటుంబం ఆవేదన చెందుతోంది. నిందితుడిని వెంటనే పట్టుకుని మైనర్ బాలికను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి కూడా నైతిక విలువలు పాటించకుండా వ్యవహరించిన నిందితుడిని వెంటనే ఉద్యోగం నుంచి తొలగించాలని సంబంధిత అధికారులను కోరారు. అతనిపై పోక్సో కేసు నమోదైన నేపథ్యంలో తక్షణమే అరెస్ట్ చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ పూర్తి చేసి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నా యకులు వందవాసి నాగరాజు, సుబ్రహ్మణ్యం, జయచంద్ర, వేణు, బాలసుబ్రమ ణ్యం, కెఆర్ఎస్ మన్యం,వేణు, బుజ్జి, సిద్ధు, రాజు, ఎన్.డి. శ్రీను, ఐద్వా నగర ప్రధాన కార్య దర్శి జయంతి, సుజాతమ్మ, షకీలా, హేమలత,




# ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కండి

## తిరుపతిలో భారీ ర్యాలీ

**తిరుపతి,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని తిరుపతిలో నగరపాలక సంస్థ, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు భారీ ర్యాలీ నిర్వహించారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ప్లాస్టిక్ నివారణపై తిరుపతిలోని పాత మునిసిపల్ కార్యాలయం నుండి శనివారం నిర్వహించిన అవగాహన ర్యాలీలో ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే నష్టాల గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర భాగంగా ప్రతి మూడవ శనివారం ఒక థీమ్ తో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. "ప్లాస్టిక్ ఫ్రీ రాష్ట్రం" అనే ఆశయంతో ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించి, పూర్తిగా ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యమని తెలిపారు. తిరుపతిని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వలన అనేక అనర్థాలు కలుగుతున్నాయని వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని తెలిపారు.

ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగులు వంటి పర్యావరణహితమైన వస్తువులను వినియోగించాలని తెలిపారు.

ఈ ర్యాలీలో రాష్ట్ర పచ్చదనం, సుందరీకరణ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, నగరపాలక సంస్థ కమిషనర్ శారదాదేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఎస్ఇ శ్యాం సుందర్, ఎంఇలు తులసి కుమార్, గోమతి, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులురాయాప్సస్ పి. చిట్టిబాబు, ప్రగతి రమణ, వర్ద్ గంగాధరం తదితరులు పాల్గొన్నారు.

# తాతయ్యగుంట గంగమ్మకు వెండిజడ విరాళం



**తిరుపతి,మే16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నగర గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మకు దాత వెండిజడ ఆభరణం విరాళంగా అందించారు. ఇమ్మడి సిల్వర్ జువెలరీ ఆధ్వర్యంలో తాతయ్యగుంట గంగమ్మకి ప్రత్యేకంగా తయారు చేసిన వెండి జడ ఆభరణాన్ని భక్తి శ్రద్ధలతో సమర్పించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో ఇమ్మడి సిల్వర్ జువెలరీ అధినేత మురళీకృష్ణ ,సతీమణి కీర్తి ,కుమార్తె హైరా చేతుల మీదుగా ఆలయ ఇఒ ఎ.జయకుమార్‌కు వెండి జడ ఆభ రణాన్ని అందజేశారు. గంగమ్మకు జాతర తరు వాత వచ్చే ఐదు మంగళవారాలు, శుక్రవారాల్లో ఈ ఆభరణం అలంకరిస్తారు.

# ఆధ్యాత్మికత శోభిల్లేలా గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

## 27న గరుడ సేవ, 30న రథోత్సవం



**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలుఈనెల 23 నుండి 31వ తేదీ వరకు అత్యంత వైభవంగా, మరింత ఆధ్యాత్మిక శోభ కనిపించేలా నిర్వహించనున్నట్లు టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర తెలిపారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను టిటిడి జెఇఒలు వి వీరబ్రహ్మం, డాక్టర్ ఎ.శరత్, సివిఎస్ఒ కే వి మురళీకృష్ణ ,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలిసి శనివారం ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇఒ రవిచంద్ర మాట్లాడుతూ శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలు భక్తి, ఆధ్యాత్మికత, సంప్రదాయ వైభవాలకు ప్రతీకగా నిలిచేలా అన్ని శాఖలు సమన్వయంతో విశేష ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వేసవి దృష్ట్యా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో కళ కళ లాడేలా చలువ పందిళ్లు, ఆకర్షణీయమైన విద్యుత్ అలంకరణలు, రంగురంగుల ముగ్గులు, పుష్పాలంకరణలు, వైట్ పెయింటింగ్, సాంప్రదాయ చిత్రకళా అలంకరణలు, ఎల్ఇడి స్క్రీన్లు తదితర ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. 22న సాయంత్రం 5.30 గంటల నుండి 8 గంటల వరకు అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 23న ఉదయం 7.35 గంటల నుండి 8.49 గంటల వరకు మిథున లగ్నంలో ధ్వజారోహణం నిర్వహించనున్నారు. అదే రోజు రాత్రి పెద్దశేష వాహనంపై స్వామి వారు భక్తులకు దివ్య దర్శనమివ్వనున్నారు. ప్రతిరోజూ ఉదయం 7 నుండి 9 గంటల వరకు, రాత్రి 7నుండి 9 గంటల వరకు నిర్వహించనున్న వాహనసేవలు భక్తి పారవశ్యాన్ని పంచనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా మే 27న గరుడవాహన సేవ, మే 30న రథోత్సవం బ్రహ్మోత్సవాలకు ఆకర్షణగా నిలవ నున్నాయి. **24న ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనం, 25న ఉదయం సింహ వాహనం, రాత్రి ముత్యపుపందిరి వాహనం, 26నఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి సర్వభూపాల వాహనం, 27న ఉదయం మోహినీ అవతారం, రాత్రి గరుడ వాహనం, 28న ఉదయం హనుమంత వాహనం, రాత్రి గజ వాహనం, 29న ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 30న ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవా హనం, చివరగా 31వతేదీ ఉదయం చక్రస్నానం,** రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

ఈ సందర్భంగా టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ వి.ఆర్. శాంతి, ఎఇఒ ఏబీ నారాయణ చౌదరి, ఆలయ అర్చకులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# మొరాయించిన 'మనమిత్ర యాప్'

## సకాలంలో పూజలు చేయించుకోలేని భక్తులు

## అమావాస్య రద్దీ



**శ్రీకాళహస్తి,మే 16 ప్రభాతవార్త:** భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం తీసుకొస్తున్న సాంకేతిక పరిజ్ఞానం కొన్ని సమయాల్లో ఇబ్బం దులకు గురి చేస్తుంది. శనివారం అమావాస్య, కిర్తిక కావటంతో ప్రముఖ శైవ క్షేత్రం శ్రీకాళహ స్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడింది. అమావాస్య సందర్భంగా ఆలయంలో వెలసిన శనీశ్వర స్వామి ఆలయం వద్ద పూజలు చేయిం చుకొనుటకు భక్తులు తండోపతండగాలుగా కదలి వచ్చారు. ఈ నేపధ్యంలో శనివారం శ్రీకాళహస్తి శాసనస సభ్యుడు బొజ్జల సుదీర్‌రెడ్డి దంపతులు కూడా పాల్గొన్నారు.

**పని చేయని మన మిత్ర యాప్:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పూజలు, సేవలు, అభిషేకాలు, హోమాలు అన్ని అన్‌లైన్ చేసారు. అయితే శనివారం దేవస్థానంకు సంబంధించిన 'మన మిత్ర యాప్' ఉదయం నుంచి సాయంత్రం వరకు పని చేయలేదు. దాంతో రాహుకాలంలో రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరస్వామి అభిషేకాల కోసం దూర ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. భక్తులు రాహుకాలంలో పూజలు జరిపించుకోవాలనే లక్ష్యంతో వచ్చి ఇక్కడ తీవ్ర నిరాశకు గురయ్యారు. అయితే ఇక్కడకు వచ్చే భక్తుల సౌకర్యార్థం కీయో స్కాన్‌లు కూడా అన్‌లైన్ కావటంతో అవి కూడా సక్రమంగా పని చేయాలేదు. అయితే కీయో స్కాన్ వద్ద ఒక్కొక్క భక్తుని నమోదుకు కనీసం 5 నిముషాల టైం తీసుకుంది. దాంతో ఇక్కడ బారులు తీరారు. అయితే వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా ఓ వైపు ఇఒ బికె వెంకటేశులు, మరో వైపు ఎఇఒ మోహన్‌లు ఎంత ప్రయత్నించినా పని చేయని 'మన మిత్ర యాప్‌తో' తిప్పలు పడక తప్పలేదు. అయితే అధికారులు కొందరు విఐపిలకు వారి చరవాణిలోనే టిక్కెట్లు బుక్ చేయటం గమనించదగ్గ విషయం. అమావాస్య శనివారం రావటంతో తమిళనాడు, కర్నాటక, కేరళ, రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది తరలి వచ్చారు. కానీ ఇక్కడ పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఓ వైపు సామాన్యభక్తుల తిప్పల్లో అధికారులు తలమునకలై ఉండగా మరో వైపు విఐపిల దర్శనాలతో అగమ్యగోచరంగా మారింది. ఏమి చేయలేని నిస్సహాయ స్థితి చోటు చేసుకుంది. అధికారులు అందించిన సమాచారం మేరకు శనీశ్వరాలయం వద్ద సుమారు వెయ్యి అభిషేకాలు, అలాగే రాహుకేతుదోష నివారణ పూజలు 7వేలకు పైగా దర్శనం చేసుకున్న భక్తులు 35వేలుగా నమోదు చేసారు.

# తిరుపతి పార్లమెంట్ పరిధిలో రైల్వే సమస్యలు పరిష్కరించండి ఎంపి గురుమూర్తి

**తిరుపతి,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి పార్లమెంట్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న రైల్వే సమస్యల పరిష్కారం, డిజిటల్ విద్యా సైబర్ పరిశోధన రంగాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ



సహకారం కోరుతూ తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి కేంద్ర రైల్వే, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను న్యూఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా తిరుపతి, రేణిగుంట, గూడూరు ప్రాంతాలకు సంబంధించిన పలు రైల్వే సమస్యలు పరిష్కరించాలని కోరారు. రేణిగుంట రైల్వే స్టేషన్‌ను ఆధునిక సౌకర్యాలతో కూడిన ప్రధాన టెర్మినల్‌గా అభివృద్ధి చేయాలని, ఇందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎంపీ కోరారు. ప్రయాణికుల కోసం మెరుగైన వసతులు, పార్కింగ్, కార్గో సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. శ్రీకాళహస్తి, నడికుడి రైల్వే లైన్ తుది దశ పనులను వేగవంతం చేయాలని కోరారు. సింహపురి ఎక్స్‌ప్రెస్‌ను గూడూరు నుంచి తిరుపతి వరకు పొడిగించాలని, దీని ద్వారా నెల్లూరు జిల్లా ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులకు ఎంతో ఉపయోగం ఉంటుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గూడూరులోని అంబేద్కర్ నగర్ అండర్‌పాస్ విస్తరణ పనులు త్వరగా చేపట్టాలని, వెందోడు రైల్వే స్టేషన్‌లో కృష్ణా ఎక్స్‌ప్రెస్, పూరి ఎక్స్‌ప్రెస్, తిరుమల ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాపేజీలు కల్పించాలని కోరారు. తిరుపతి వెస్ట్ రైల్వే స్టేషన్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అత్యవసరమని కూడా వివరించారు.

# జడ్జిలను నియమించి కక్షిదారుల ఇబ్బందులు తీర్చండి



**శ్రీకాళహస్తి,మే 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో న్యాయస్థానాలకు జడ్జిలను నియమించాలని కక్షిదారులు కోరుతున్నారు. ఇక్కడ పక్కా భవనాలకు కోట్లు వెచ్చించారు. అయితే నాలుగు న్యాయస్థానాలలో జడ్జిల్లేక కక్షిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ 172 మంది న్యాయవాదులున్నారు. ఎప్పటికప్పుడు బార్ అసోసియేషన్‌కు ఎన్నికలు నిర్వహించుకుంటూ కార్యవర్గాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ నాలుగు కోర్టుల్లో సుమారు 7వేల కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. అయితే కోర్టులకు పక్కా భవనాలు, సకల సదుపాయాలున్నా 'కేసుల పరిష్కారానికి తీర్పులు ఇచ్చే' రెగ్యులర్ జడ్జిల్లేరు. ఉన్న ఒకే ఒక జడ్జి కృష్ణప్రియ బదిలితో ఖాళీ అయ్యింది. 12వ అదనపు జిల్లా కోర్టు జడ్జిగా శ్రీనివాస్‌నాయక్ సుమారు మూడు సంవత్సరాలు పని చేసారు. ఈయనను కడప ఫ్యామిలీ కోర్టుకు బదిలి చేసారు. ఇక్కడకు ఇన్‌చార్జి రెడ్ శ్యాండల్ కోర్టు జడ్జి నియమించారు. సీనియర్ సివిల్‌జడ్జికోర్టు బేబీరాణి మూడు సంవత్సరాలకు పైగా పని చేసారు. ఈమెను చీరాలకు మార్చారు. ఇక్కడకు పుంగనూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జిని ఇన్‌చార్జిగా నియమించారు. అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి కృష్ణ ప్రియ ఈమెను ఒంగోలుకు బదిలి చేసారు. ఈమె స్థానంలో చిత్తూరు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిని ఇన్‌చార్జిగా నియమించారు. ఏదైనా కేసులు వాయిదా ఉంటే అక్కడకు వెళ్లి వాదనలు వినిపించాలి. గతంలో తిరుపతి కి చెందిన జడ్జిని ఇన్‌చార్జిలుగా నియమిస్తే వారు వారంలో ఒక రోజు వచ్చే వారు. ప్రస్తుతం పుంగనూరు, చిత్తూరు కోర్టులకు చెందిన జడ్జిలను నియమించటంతో ఇబ్బంది ఏర్పడుతుంది. జిల్లా జడ్జి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

**మూడున్నర ఏళ్ళుగా ప్రిన్సిపల్ జూనియర్ కోర్టు జడ్జిలేదు:** శ్రీకాళహస్తిలోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టుకు మూడున్నర సంవత్సరంగా రెగ్యూలర్ జడ్జి లేదు. ఇక్కడ గతంలో రాఘవేంద్ర అనే జడ్జి పుత్తూరుకు బదిలి అయ్యారు. ఆయన తరువాత ఎవ్వరిని నియమించలేదు. ఈ మూడున్నర సంవత్సరాల్లో జడ్జి కృష్ణప్రియ పర్యవేక్షించారు. ప్రస్తుతం ఆమె ఒంగోలుకు బదిలి అయ్యారు. దాంతో అన్ని కోర్టుల్లో జడ్జిల్లేక కక్షిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇప్పటికైనా హైకోర్టు స్పందించి నియమించాల్సి ఉంది. కొత్త వారిని నియమించాలంటే పరీక్షలు రాయాల్సి ఉంది. కొంత మంది ఇప్పటికే పరీక్షలు రాసి అర్హత సాధించి ఉన్నారు. హైకోర్టు నిర్ణయం తీసుకొని నియమించాల్సి ఉంది.

# వైభవంగా శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి కల్యాణం



**బుచ్చి (నెల్లూరు), మే 16, ప్రభాతవార్త :** ముత్యాల తలంబ్రాలు ! మంగళవాయిద్యాలు ! వేదమంత్రోచ్ఛరణ మధ్య జొన్నవాడలోని శ్రీమల్లికార్జున స్వామి, కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం కళ్యాణం కన్నులపండుగగా జరిగింది. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. మొదట అమ్మవారికి ఉభయ కర్తలు వల్లూరు రవీంద్రకుమార్‌రెడ్డి – సంధ్యల (కామాక్షమ్మ) శ్రీశక్తి ఆగ్రో ఆయిల్స్ (నెల్లూరు) అమ్మవారికి ముత్యాల తలంబ్రాలు తీసుకొని వచ్చారు. అనంతరం కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు అందజేశారు. అనంతరం అమ్మవారికి స్వామి వారికి ఎదురుకోల ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీమల్లికార్జునస్వామి పార్వతీదేవి ఒక పక్కన ఎదురుగా పెండ్లికుమార్తెగా కామాక్షిదేవి ఎదురురాగా దేవదాయశాఖ వారు అబ్బాయి (శ్రీమల్లికార్జునస్వామి) ఉభయకర్తలు అమ్మాయి (కామాక్షితాయి) తరుపున రాగా ఇరు వర్గాల వారు గంధం చల్లుకుంటు ఎదురుకోల కార్యక్రమాన్ని అత్యంత ఆసక్తికరంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారిని అమ్మవారిని కళ్యాణ వేదికపైన ఉంచి అంగరంగ వైభవంగా కళ్యాణాన్ని నిర్వహించారు. మొదట పుణ్యాహవచనం, విఘ్నేశ్వర పూజ, కంకణదారణ, జిలకర్రబెల్లం తదితర కార్యక్రమాల అనంతరం మాంగల్యదారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి ముత్యాల తలంబ్రాల కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీవార్ల కళ్యాణోత్సవ ప్రత్యక్ష వ్యాఖ్యాతగా పుల్లాభట్ల వెంకటేశ్వర్లు గుంటూరు వారు వ్యవహరించారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి ట్రస్టు బోర్డు మెంబర్లు నక్కల శివకృష్ణ,, తిరువాయి పాటి నందకుమార్, పెన్నత్తూరు సుమలత, జొన్నల గడ్డ వరలక్ష్మి. పాలూరు చాముండేశ్వరీ, కీలుకుప్ప శ్రీనివాసులు, సూరాయపాళెం ప్రత్యూషా, ముంగ సుధాకర్, రామయాణం సుధారాణి, కొల్లపూడి శారద, వివిఎస్ జి.గంగాప్రసాద్ ఎక్స్ అఫీషియా సభ్యులు పర్యవేక్షించారు. జొన్నవాడ పిహెచ్‌సి వారు వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. వేలాది మంది కళ్యాణాన్ని తిలకించేందుకు రాగా పోలీసులు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చాలా జాగ్రత్త వహించారు. సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ సంతోష్‌రెడ్డి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూశారు.

ముత్యాలు, తలంబ్రాల కోసం మహిళలు పోటి పడ్డారు. అనేక చోట్ల అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అలాగే దేవస్థానం వారు కూడా భక్తులకు పెద్ద ఎత్తున బోజన వసతిని ఏర్పాటు చేశారు.



# కామాక్షితాయికి కనకదుర్గమ్మ సారె: సమర్పించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

**బుచ్చి (నెల్లూరు), మే 16, ప్రభాతవార్త :** మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయికి బెజవాడ కనకదుర్గమ్మ ఆలయం నుండి సారె రాగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, దుర్గమ్మ ఆలయ చైర్మన్, జొన్నవాడ కామాక్షితాయి ఆలయ చైర్మన్ దంపతులు మేళతాళాల నడుమ కామాక్షితాయికి సారెను సమర్పించారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్వామి అమ్మవార్ల ఊరేగింపును కూడా మోసి భక్తులను ఆనందింపచేశారు. శ్రీశైలం, కాళహస్తి, విజయవాడ కనకదుర్గ ఆలయాల నుండి సారె తీసుకొని రావడం ఇదే ప్రథమం. ఇది శాశ్వతంగా కొనసాగుతుందని ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి ట్రస్టు బోర్డు మెంబర్లు నక్కల శివకృష్ణ,, తిరువాయి పాటి నందకుమార్, పెన్నత్తూరు సుమలత, జొన్నలగడ్డ వరలక్ష్మి. పాలూరు చాముండేశ్వరీ, కీలుకుప్ప శ్రీనివాసులు, సూరాయపాళెం ప్రత్యూషా, ముంగ సుధాకర్, రామయాణం సుధారాణి, కొల్లపూడి శారద, వివిఎస్ జి. గంగాప్రసాద్ ఎక్స్ అఫీషియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ పోసుకుని వ్యక్తి ఆత్మహత్యాయత్నం: వారించిన పోలీసులు

**కుప్పం, మే 16 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా గుడుపల్లె మండలం పొగురుపల్లి వద్ద ఏర్పాటయ్యే పరిశ్రమలకు తమ భూములు ఇచ్చేది లేదని పేర్కొంటూ ఓ వ్యక్తి ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నంకు పాల్పడగా పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని వారించిన సంఘటన శనివారం గుడుపల్లెలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. పొగురుపల్లి గ్రామంకు చెందిన మాజీ సర్పంచ్ భర్త అయిన సోమశేఖర్‌రెడ్డి కు టుంబీకులకు సుమారు ఇరవై ఎకరాల భూములు ఉన్నాయి. వీరు ఐదుమంది అన్నదమ్ములు ఉన్నారు. అయితే వీరి తండ్రి పేరిట ఉన్న ఇరవై ఎకరాల భూములు పరిశ్రమలకు తీసుకునేందుకు అధికారులు నిర్ణయించారని తెలిసింది. ఇందుకు అంగీకరించక సోమశేఖర్‌రెడ్డి శనివారం పెట్రోల్ తీసుకుని గుడుపల్లె తహ శీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని ఒంటిపై పోసుకున్నాడు. సమాచారం తెలుసుకున్న ఎస్సై శ్రీకాంత్ అక్కడకు చేరుకుని వెంటనే అతనిపై నీళ్లు చల్లించారు. అధికారులు తమ భూములు బలవంతంగా సేకరించాలని చూస్తున్నారని తన కు న్యాయం చేయాలని సోమశేఖర్‌రెడ్డి పేర్కొ న్నాడు. అనంతరం అతన్ని ఇంటికి పంపేశారు.


ఆత్మహత్యాయత్నాన్ని వారిస్తున్న ఎస్సై శ్రీకాంత్

# వాయులింగేశ్వరుని దర్శనం కోసం జనసందోహం

## రికార్డు స్థాయిలో పూజలు, ఆదాయాలు

## ఇఓ స్వీయ పరిశీలనలు



ఆలయం వద్ద నిరీక్షిస్తున్న భక్తులు

**శ్రీకాళహస్తి,మే 16 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వ రాలయానికి రెండు రోజులుగా భక్తులు కదలి వస్తున్నారు. ఓ వైపు అమావాస్య,కిర్తిక కావటంతో శనివారం ఆలయం కిట కిట లాడింది. వేసవి కాలం తమిళనాడులో ఎన్నికలు ముగియటంతో ఆలయానికి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. ఈ నేపధ్యంలో శనివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది. ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీతో కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిట లాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగల గొడుతున్నా, లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు. అయితే ఆలయానికి ఒకే రోజు రూ.కోటి ఆదాయం వచ్చింది. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు 8వేలు జరగటం గత రెండు సంవత్సరాల్లో ఇదే మొదటి సారి, ఇక శనీశ్వరాభిషేకాలు కూడా సుమారు 600 జరగటం గమనించదగ్గ విషయం

**తండోపతండాలుగా భక్తులు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు. ముఖ్యంగా శని,ఆదివారం రాత్రి వచ్చే భక్తుల సంఖ్యను బట్టి ఇక్కడి లాడ్జి యజమానులు రేట్లు ఖరారుచేస్తున్నారు. సింగిల్ గది కూడా రూ.2500లు వసూలు చేసుకుంటున్నారంటే ఇక్కడి లాడ్జిల యజమానుల దోపిడి అర్థమౌతుంది. ఇక్కడి లాడ్జిలకు ఎక్కడా పార్కింగ్ సదుపాయం లేదు. రోడ్ల మీదనే వాహనాలు పార్కింగ్ చేస్తారు.

**పార్కింగ్ కోసం తిప్పలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్పించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం.

**సన్నిధివీధిలో గందరగోళం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల పరిస్థితి సన్నిధివీధిలో గందరగోళంగా మారుతుంది. బిక్షాల గాలి గోపురం వద్దనుంచి ఆర్‌టిసి బస్సులను అపసవ్యదిశగా అనుతించటంతో సన్నిధివీదిలో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. దేవస్థానం,పోలీసు,ఆర్‌టిసి శాఖల మధ్య సమన్వయ లోపంతో బస్సులు ఈ మార్గం గుండా పయనించటంతో ట్రాఫిక్‌కు తీవ్ర విఘాతం ఏర్పడింది.

వాస్తు రీత్యా ఈ ఆలయం అప్రదిక్షణ క్షేత్రం. కాబట్టి శాస్త్ర ప్రకారం బిక్షాల గాలిగోపురం నుంచి భక్తులు ప్రవేశించాలి. అయితే కొందరు అధికారుల తీరుతో దర్శనాలను నాల్గవగేటు నుంచి వస్తున్నారు. విఐపిలుకూడా ఇదే దారిలో వస్తున్నారు. దాంతో నాల్గవ గేటు వద్ద పరిస్తితి ఆగమ్యగోచరంగా మారుతుంది. ఇక్కడ ఓ వైపు బస్సులు, మరో వైపు విఐపిల వాహనాలతో కిట కిట లాడుతున్నాయి. ఇక ఆటోలు వ్యాపారాల కోసం ఇక్కడ తిష్టవేయ టంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. మాస్టర్ ప్లాన్ అమలులో ఆలయానికి దక్షిణం వైపు ఉన్న స్థలాలనుసేకరిస్తామని అధికారులు చెబుతున్నారు. ఇది జరిగితే తప్ప ఇక్కడ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం ఉండదు.

# జోనల్ కోఆర్డినేటర్లకు పార్లమెంట్లు కేటాయింపు

**విజయవాడ, మే 16 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ కింది మార్పులతో నూతన జోనల్ కోఆర్డినే టర్లను నియమించడం జరిగింది. అరిమిల్లి రాధాకృష్ణ శ్రీకాకుళం, విజయనగరం, అరకు. బెందాళం అశోక్ అనకాపల్లి, విశాఖపట్నం. సుజయ కృష్ణ రంగారావు కాకినాడ, అమలా పురం. ప్రతిపాటి పుల్లారావు నరసాపురం, ఏలూరు, రాజమంత్రి. మంతెన వెంకట సత్య నారాయణ రాజు మచిలీపట్నం, గుంటూరు, విజయవాడ. బీ.టి. నాయుడు బాపట్ల, నరసరావుపేట. మద్దిపాటి వెంకట రాజు నెల్లూరు,ఒంగోలు. దామచర్ల సత్య చిత్తూరు, రాజంపేట, తిరుపతి. రెడ్డెప్ప గారి శ్రీనివాస రెడ్డి అనంతపురం, హిందూపురం. పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి కర్నూలు, నంద్యాల, కడప జోన్‌లు కేటాయించారు.

# రోడ్డు ప్రమాదంపై మంత్రి నారాయణ దిగ్భ్రాంతి

**విజయవాడ, మే 16 ప్రభాతవార్త ప్రతినిధి:** కాకినాడ జిల్లాలో జరిగిన ఘోర రోడ్డ ప్రమాదంపై ఇంచార్జి మంత్రి నారా యణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు పొట్టకూటి కోసం పనులకు వెళ్తున్న నలుగురు మహిళలు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరం అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను మంత్రి నారా యణ ఆదేశించారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని నారాయణ తెలిపారు.



# ఏనుగుల దాడులతో రైతులు విలవిల

## ప్రభుత్వం ఆదుకోవాలని ఎదురుచూపు

**చిన్నగొట్టిగల్లు, మే 16 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం ఎగవూరు పంచాయతీ బొగలవారిపల్లిలో శుక్రవారం రాత్రి అడవి ఏనుగులు రైతుల పంట పొలాల్లోకి చొరబడి తీవ్ర నష్టం కలిగించాయి. గ్రామానికి చెందిన రైతులు అమరేంద్ర, చంద్రశేఖర్, చెల్లమ్మ, మునిచంద్ర, విశ్వనాథం లకు చెందిన మామిడి తోటలు, పశుగ్రాసం , నీటి పైపులను ఏనుగులు ధ్వంసం చేశాయని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చేతికి వచ్చిన మామిడి పంటను పూర్తిగా నాశనం చేయడంతో తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. గత కొంత కాలంగా మండల పరిధిలో ఏనుగుల సంచారం పెరుగుతున్నప్పటికీ అటవీశాఖ అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని రైతులు మండిపడుతున్నారు. రాత్రివేళల్లో ఏనుగులు గ్రామాలపైకి వస్తున్నా, ప్రజలకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. పంటలను కాపాడుకునేందుకు రైతులు రాత్రంతా పొలాల వద్ద కాపలా కాస్తున్నా, అధికారులు మాత్రం నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించి ఏనుగులను అటవీ ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టాలని, నష్ట పోయిన రైతులకు తక్షణ పరిహారం అందించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. రైతుల ప్రాణాలు, పంటల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# వైద్యునిపై ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసు

## మహిళను మోసగించినట్లుగా పలు కేసులు నమోదు

## ఫిర్యాదు నమోదు చేసామన్న మహిళా ఎసిపి దైవప్రసాద్

**విజయవాడ కార్పొరేషన్,మే 16,ప్రభాతవార్త:** ఎస్‌సి, ఎస్‌టి మహిళను వివాహం చేసుకుంటానని నమ్మించి ఆనక ఆమెను మోసం చేసినట్లుగా సదరు మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై మహిళా పోలీస్‌స్టేషన్ ఎసిపి దైవప్రసాద్ విచారణ చేపట్టారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం విజయవాడలో ఒక వైద్యుడు ఒక ప్రైవేటు క్లినిక్‌ను నిర్వహిస్తున్నాడు. అతని వద్ద ఓ మహిళ కొంత కాలం నుండి నర్సుగా పనిచేస్తోంది. ఈ నేపథ్యంలో సదరు మహిళను వివాహం చేసుకుంటానని నమ్మించి సుమారు 5 సంవత్సరాల నుండి సదరు వైద్యుడు నర్సుగా పనిచేస్తున్న మహిళతో వివాహేతర సంబంధం నెరపుతున్నాడు. అయితే సదరు వైద్యునికి వివాహమైందని, అతని భార్య కూడ వైద్యురాలేనని, వీరికి ఇద్దరు పిల్లలని డాక్టరు వివాహేతర సంబంధం ఏర్పర్చుకున్న మహిళకు తెలియడంతో సదరు మహిళ తనను డాక్టరు మోసం చేశాడంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు సదరు ప్రైవేటు డాక్టర్‌పై ఎస్‌సిఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం,ఛీటింగ్ కేసుతో పాటు పలు సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు. దీనిపై మహిళా పోలీసు స్టేషన్ ఎసిపి దైవప్రసాద్ విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

# విజయవాడ విమానాశ్రయం మూసివేత అవాస్తవం

**విజయవాడ, మే 16 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం మూసివేస్తారంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఏపీ ప్రభుత్వం ఖండించింది. ఇది పూర్తిగా అవాస్తమని స్పష్టం చేస్తూ ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్‌చెక్ విభాగం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. గన్నవరం ఎయిర్ పోర్టులో ప్రయాణికుల రద్దీని తట్టుకొనేందుకు రూ.611.80 కోట్ల అంచనా వ్యయంతో నూతన ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని తెలిపింది. దీన్ని త్వరలోనే ప్రారంభించేందుకు ఎయిర్‌పోర్ట్సు అథారిటీ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ప్రభుత్వ వేగంగా అడుగులు వేస్తున్నట్లు తెలిపింది. అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఒక దీర్ఘకాలిక వ్యూహాత్మక ప్రాజెక్ట్. రాజధాని అమరాకతి పరిధిలోని గుంటూరు జిల్లా, తాడికొండ మండలం రావెల గ్రామ సమీపంలో సుమారు 4618 ఎకరాల్లో కొత్త గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకు సిద్ద మయ్యారు.

అయితే, ఇది భవిష్యత్తులో అమ రావతిని గ్లోబల్ ఏవియేషన్ హబ్‌గా, విమానాల మరమ్మతుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించిన దీర్ఘకాలిక ప్రాజెక్టు. రెండు విమా నాశ్రయాలూ కలిసే కొనసాగుతాయి. మెట్రో నగరాలు, అభివృద్ది చెందుతున్న రాజధాని ప్రాంతాల్లో ఒకటి కంటే ఎక్కువ విమానాశ్రయాలు ఉండటం సాధారణం. అదే విధంగా అమరావతిలో కొత్త ఎయిర్‌పోర్టు వచ్చినా, విజయవాడ గన్నవరం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు యథావిధిగా తన సేవలను కొనసాగిస్తుంది. ఈ అంశంలో తప్పుడు ప్రచారం నమ్మవద్దని కోరుతున్నాం అని పేర్కొంది.

# నెల్లూరు కామాక్షి అమ్మవారికి

## దుర్గమ్మవారి పట్టువస్త్రాలు

**ఇంద్రకీలాద్రి, మే 16, ప్రభాతవార్త :** నెల్లూరులోని ప్రసిద్ధ శ్రీ కామాక్షి అమ్మవారికి విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానం తరఫున శనివారం సాంప్రదాయ బద్ధంగా పట్టువస్త్రాలను సమర్పించారు. దుర్గమ్మవారి ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ దంపతులు, ఆలయ ముఖ్య అర్చకులు శ్రీనివాస శాస్త్రి, ట్రస్ట్ బోర్డు సభ్యులు మరియు అర్చక బృందం కలిసి నెల్లూరు కామాక్షి అమ్మవారికి పట్టువస్త్రాలు పసుపుకుంకుమలు, ప్రసాదాలను తీసుకెళ్లగా నెల్లూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి ప్రభాకర్ రెడ్డి దుర్గమ్మవారి ఆలయ బృందానికి స్వాగతం పలికి కామాక్షి అమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్లారు. అక్కడ శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించి వేద ఆశీర్వచనం చేశారు. రెండు ప్రసిద్ధ శక్తిపీఠాల ఆధ్యాత్మిక బంధాన్ని ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది.

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:**
దుర్గమ్మవారి ఆలయ ఈవో వికె శీనా నాయక్ శనివారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలని హెచ్చరించారు. భక్తుల భద్రత, వసతులు, ఆలయ నియమ నిబంధనల అమలును ఆయన స్వయంగా పరిశీలించారు. దేవస్థాన ప్రథమ చికిత్స కేంద్రాన్ని పరిశీలించిన ఈవో, ప్రథమ చికిత్స కేంద్రాన్ని మరింత ఆధునీకరించేందుకు త్వరలోనేచర్యలుతీసుకుంటామని ప్రకటించారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:**
శ్రీ కనకదుర్గమ్మ వారి నిత్య అన్నదాన పథకానికి హోసూర్ బాగలూర్‌కు చెందిన సిద్దిరెడ్డి మునిరెడ్డి, జాహ్నవి రెడ్డి దంపతులు తమ కుటుంబ సభ్యులు అందరి తరఫున రూ. 1,00,000లు విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు.

**తక్షణ వైద్య సహాయంతో బాలిక సురక్షితం:**
శుక్రవారం గుంటూరుకు చెందిన ఒక కుటుంబం శ్రీ కనకదుర్గమ్మ వారి దర్శనం కోసం పాత మెట్ల మార్గం గుండా కొండపైకి వస్తుండగా, స్లాబ్ పెచ్చు ఊడి స్నేహ (9 సం) అనే బాలిక తలపై పడిస్వల్ప గాయమవ్వగా వెంటనే స్పందించిన దేవస్థానం సిబ్బంది బాలికను ఆలయ ప్రథమ చికిత్స కేంద్రానికి తరలించి వైద్యం అందించగా బాలిక సురక్షితంగా వున్నట్లు ఇఓ వికె



శీనా నాయక్ తెలిపారు. సుమారు 50 సంవత్సరాల క్రితం నాటి పురాతన కట్టడం వల్ల ఈ ఇబ్బంది జరిగిందని, భక్తుల భద్రత దృష్ట్యా తక్షణమే ఆ మెట్ల మార్గంలో రాకపోకలను నిలిపివేసి, అత్యవసర మరామత్తు పనులు పూర్తి చేయించామన్నారు.

కాగా ఆ బాలికకు దేవాలయ ప్రాథమిక చికిత్స కేంద్రంలో చికిత్స అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడానికి ఏర్పాట్లు చేశామని, కానీ ఆ బాలిక కుటుంబం వారు శ్రీ అమ్మవారి దర్శనం చేసుకుంటామనగా వెంటనే అంతరాలయ దర్శన ఏర్పాట్లు చేసిన తదుపరి ఆ బాలికను వారి కుటుంబసభ్యులతో సహా ప్రభుత్వ ఆసుపత్రికి దేవస్థానం అం బులెన్స్‌లో తరలించి అక్కడ చికిత్స అందించే ఏర్పాటు చేయగా అనంతరం ఆ బాలిక కుం టుంబం వారు సురక్షితంగా తమ గ్రామానికి చేరుకున్నారని ఇఓ వివరించారు.

ఈసంఘ టనపై రాష్ట్ర దేవాదాయ శాఖ ఎక్స్ అఫిషియో సెక్రటరీ డాక్టర్ ఎం. హరిజవహర్ లాల్ మాట్లాడుతూ ఇటువంటి దురదృష్టకరమైన సంఘటన మరలా జరగకుండా భక్తుల భద్రత నిమిత్తం ప్రణాళికా బద్ధమైన చర్యలు చేపట్టాలన్నారు.

# బయో వ్యర్థాల నిర్వహణపై నివేదికలు పంపాలి

## సూపరింటెండెంట్లను కోరిన డిఎంఇ

**విజయవాడ, మే 16 ప్రభాతవార్త ప్రతినిధి:** బోధనాసుపత్రుల్లో ప్రస్తుత బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ యథాస్థితిపై వెంటనే నివేదికలు పంపాలని సూపరింటెండెంట్లను వైద్య ఆరోగ్యశాఖ ఆదేశించింది. విజయవాడ జి.జి.హెచ్.లో తాజాగా చోటుచేసుకున్న ఘటన నేపథ్యంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జారీచేసిన ఆదేశాలు అనుసరించి డీఎంఈ డాక్టర్ రాధికారెడ్డి బోధనాసుపత్రులు సూపరింటెండెంట్లకు పంపిన ఉత్తర్వుల్లో ప్రస్తుత బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, తరలింపు, ఇతర వివరాలను సోమవారం నాటికి పంపాలని స్పష్టంచేశారు. ముఖ్యంగా బయో మెడికల్ వ్యర్థాల స్టోరేజ్ గది నిర్వహణ ఎలా ఉంది? ప్రవేశ మార్గాల వద్ద ముఖ్యంగా తలుపులను మూసివేయడంలో ఉపయోగిస్తున్న విధానాలు, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నుంచి గుర్తింపు మంజూరు, దాని కాలపరిమితి ఎంత వరకు ఉందో తెలియ బరచాలని డీఎంఈ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలాగే స్టోరేజీ రూములను సీసీ కెమెరాల ద్వారా పరిశీలించేలా సూపరింటెండెంట్లు చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల ద్వారా వ్యర్థాల తరలింపు ఎలా జరుగుతుంది? ఆపరేషన్ థియేటర్లు, ల్యాబ్స్, ఇతరచోట్ల నుంచి వ్యర్థాలను స్టోరేజి రూముకు తీసుకువస్తున్న విధానం, ఇతర వివరాలను తగిన ఆధారాలతో నివేదికలో పొందుపరచాలని డీఎంఈ సూపరింటెండెంట్లకు పంపిన ఆదేశాల్లో స్పష్టం చేశారు. బయోమెడికల్ వెస్టేజ్ మేనేజ్ మెంట్ రూల్స్ 2016, ఇతర నిబంధనలు అనుసరించి, ఆసుపత్రుల సూపరింటెండెంట్లు బయో మెడికల్ వ్యర్థాల తరలింపు విధానాన్ని వ్యక్తిగతంలో ప్రతిరోజూ నిశితంగా పరిశీలించాలని స్పష్టం చేశారు. బయోమెడికల్ వ్యర్థాలను స్టోరేజ్ రూముల నుంచి ఎప్పటికప్పుడు తొలగించాలని పేర్కొన్నారు. వైద్యులు, నర్సులు, శానిటేషన్ ఉద్యోగులు, ల్యాబ్స్, ఆపరేషన్ థియేటరు సెక్యూరిటీ, వైద్య విద్యార్థులకు బయోమెడికల్ వెస్టేజ్ నిర్వహణ విధానం, రంగుల బ్యాగుల్లో వాటిని భద్రపరచడం, తరలించడం, ఇతర ప్రమాణాల అనుసరించడంపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని డీఎంఈ సూపరిటెండెంట్లకు దిశ, నిర్దేశం చేశారు. బోధన ఆసుపత్రుల నుంచి వచ్చే నివేదికలపై ఉన్నత స్థాయిలో సమీక్ష జరుగు తుంది. విజయవాడ ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో శస్త్రచికిత్స అనంతరం రోగి నుంచి తొలగించిన కాలి భాగాన్ని శునకం నోట కరుచుకుని తిరగడాన్ని మంత్రి సత్యకుమార్ సీరియస్‌గా తీసుకున్నారు.

ఈ నేపథ్యంలో పర్యవేక్షణ లోపం కింద ఆర్ఎంఒకు ఆసుపత్రి సూపరింటెండెంట్ షోకాజ్ నోటీసులు జారీచేశారు. అలాగే శానిటేషన్ ఉద్యోగిని విధుల నుంచి తప్పించారు. వ్యర్థాల తరలింపు నిర్వహణ ప్రైవేటు సంస్థకు నోటీసును కూడా జారీచేశారు.

# ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణకు ప్రైవేట్ ఆపరేటర్లు తప్పనిసరి: కొనకళ్ల

## మహిళల ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆర్టీసీపై తీవ్ర ప్రభావం పడుతోందని వ్యాఖ్య

## టికెట్ ఛార్జీలను పెంచబోమని వెల్లడి

**విజయవాడ,మే 16, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో ఎలక్ట్రిక్ బస్సుల ప్రైవేటీకరణ అనేది తప్పనిసరి అని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ అభిప్రాయపడ్డారు. సంస్థ ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, భవిష్యత్తు అవసరాలను వివరిస్తూ ఆయన పలు కీలక విషయాలను వెల్లడించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 10 వేల ఆర్టీసీ బస్సులు సేవలు అందిస్తున్నాయని, పర్యావరణ పరిరక్షణ కోసం వీటి స్థానంలో 10 వేల ఎలక్ట్రికల్ బస్సులను తీసుకురావాల్సి ఉందని ఛైర్మన్ తెలిపారు. అయితే, ప్రస్తుతం మార్కెట్లో ఒక్కో ఎలక్ట్రికల్ బస్సు ధర దాదాపు రూ. కోటి 60 లక్షలు పలుకుతోందని, మొత్తం 10 వేల బస్సుల కొనుగోలుకు సుమారు రూ. 15,000 కోట్లు ఖర్చవుతుందని వివరించారు. అంతటి భారీ మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టే ఆర్థిక స్తోమత అటు ఆర్టీసీకి గానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి గానీ ప్రస్తుతానికి లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలను వాడుకుంటూ, ప్రైవేటు ఆపరేటర్లను ఆహ్వానించడం ఒక్కటే ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. ప్రైవేటు ఆపరేటర్లు పెట్టుబడి పెట్టి బస్సులు నడిపించడం వల్ల సంస్థపై అదనపు భారం తప్పుతుందని అభిప్రాయపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల ఆర్టీసీపై తీవ్ర ఆర్థిక భారం పడిందని కొనకళ్ల నారాయణ స్పష్టం చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో డీజిల్ ధరలు పెరుగుతున్నప్పటికీ ప్రయాణికులపై భారం పడకుండా బస్సు ఛార్జీలను పెంచబోమని తేల్చిచెప్పారు. డీజిల్ బస్సుల నిర్వహణకు కిలోమీటర్‌కు రూ. 19 ఖర్చవుతుండగా, ఎలక్ట్రికల్ బస్సులకు కేవలం రూ. 7 మాత్రమే అవుతుందని గణాంకాలను వివరించారు. ప్రైవేటు భాగస్వామ్యంతో ఎలక్ట్రికల్ బస్సులను రంగంలోకి దించడం వల్ల కాలుష్యం తగ్గడంతోపాటు, సంస్థకు ఖర్చులు కలిసివచ్చి ప్రయాణికులకుమరిన్ని మెరుగైన సేవలు అందించడానికి వీలవుతుందని ఆర్టీసీ ఛైర్మన్ తెలిపారు.

# ప్రతిశుక్రవారం నోవెహికల్ డే : ఎన్‌టిఆర్ కలెక్టర్ లక్ష్మీశా

**విజయవాడ, మే 16, ప్రభాతవార్త :** ఇంధన పొదుపు చర్యల్లో బాగంగా ప్రతి శుక్రవారం ఎన్‌టిఆర్ జిల్లాలో నోవెహికల్‌డే ను పాటించేలా అధికారులను ప్రోత్సహిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా తెలిపారు. ఈమేరకు శనివారం ఉదయం ఆయన విజయవాడలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి కలెక్టరేట్‌కు ఎలక్ట్రికల్ సైకిల్‌పై వెళ్ళారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఇంధన సంక్షోభం ఏర్పడిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ సైకిళ్ళు, విద్యుత్ వాహనాలపై ప్రయాణించాలని పిలుపునిచ్చారు. పెట్రోలు, డీజిల్ వాహనాల వినియోగం తగ్గించటం ద్వారా వాతావరణ కాలుష్యం నివారించటంతోపాటు, పర్యావరణ పరిరక్షణకు కృషిచేసినట్లు అవుతుందన్నారు. సంక్షోభ పరిస్థితుల్లో ఖర్చులు తగ్గించుకోవాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచలన మేరకు తాము పొదుపు చర్యలు పాటిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. స్థానిక యువత రూపొందించిన ఈసైకిళ్ళను తాను రెండిటిని కొనుగోలు చేసానని, ఇవి ఒక్కసారి చార్జిచేస్తే 40 కిలోమీటర్ల మైలేజి వస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి విద్యుత్ సైకిళ్ళ సమాచారం కావాల్సిన వారు కలెక్టరేట్‌లో సంప్రదించాలని స్థానిక యువతను



సైకిల్‌పై కలెక్టరేట్‌కు వెళుతున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా

ప్రోత్సహించాలని కలెక్టర్ కోరారు.

**మ్యూజియం వేడుకలకు తరలి రండి : కలెక్టర్ పిలుపు**
ఈనెల 18వతేదీ అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవ వేడుకలను విజయవాడలోని బాపు మ్యూజియంలో ఉదయం 6.30గంటల నుండి ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా తెలిపారు. ఉదయం 6.30కు బాపు మ్యూజియం నుండి మొగల్రాజపురం గుహల వరకు హెరిటేజ్‌వాక్, ఉదయం 10గంటలకు కార్యక్రమం ప్రారంబోత్సవం ఉంటుందని, 10.30గంటలకు మ్యూజియంలను అభివృద్ది చేయటంపై మేధోమదనం జరుగుతుందన్నారు. 12.30గంటలకు ఇంట్లోని పురాతన వస్తువులను తీసుకోవచ్చి వాటి వెనుక ఉన్న చరిత్రను ప్రజలకు వివరిస్తారన్నారు. 11.30గంటలకు చిత్రలేఖనం, మద్యాహ్నం 2గంటలకు హెరిటేజ్ క్విజ్, అనంతరం మన రాష్ట్రంలోని వారసత్వ కట్టడాలు, మ్యూజియంలు, వారసత్వంపై పోటోగ్రఫి పోటీలు, బాపు మ్యూజియంలోని ఏదైనా ఒక వస్తువును తీసుకుని దాని ఆధారంగా 100 పదాలతో కల్పిత కథ రాయాల్సి ఉంటుంద న్నారు. సాయంత్రం ఇంది రాగాందీ మున్సిపల్ స్టేడియంలో సాంప్రదాయ కళా ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖ టాలీవుడ్ గాయకుల సంగీత విభావరి ఉంటుందన్నారు. ఈకార్యక్రమాలకు విద్యార్దులు, యువత, జర్నలిస్ట్‌లు, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు, అందరూ పాల్గొని కార్యక్రమాలను జయప్రధం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# నైరూప్య చిత్రకారుడు అలెక్స్ ఇక లేరు..



**విజయవాడ, మే 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రఖ్యాత నైరూప్య చిత్రకారుడు, సీనియర్ పాత్రికేయుడు మద్దాల జేమ్స్ అలెగ్జాండర్ అలియాస్ అలెక్స్ ఈరోజు విజయవాడలో కన్నుమూశారు. అలె గ్జాండర్ కొంతకాలంగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నారు. ఆయన వయసు 70 సం వత్సరాలు. అలెగ్జాండర్ ఒక దిన పత్రికలో పేజీ లే అవుట్ అర్టిస్టుగా, చిత్రకారుడిగా చాలా కాలం పని చేశారు. ఆయనకు భార్య శ్రీలక్ష్మి, పిల్లలు నిఖిలేష్, తేజ, ఒకప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. చిన్న కొడుకు రాకేష్ ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. అలెగ్జాండర్ కుటుంబం కొంతకాలం క్రితం బుడమేరు వరదల్లో సర్వస్వం కోల్పోయి చాలా ఇబ్బందులు పడింది. అలెగ్జాండర్ అనేక కవితా సంపుటాలకు, సంకలనాలకు ముఖచిత్రాలు గీశారు. యాబ్ స్ట్రాక్ ఇమేజెస్ గీయడంలో అలెగ్జాండర్ తిరుగులేని చిత్రకారుడిగా పేరు సంపాదించుకున్నాడు. చాలామంది కవులు తమ కవితలకు అలెక్స్ చేత బొమ్మ గీయించుకోవాలనే ఆకాంక్షను వ్యక్తం చేస్తుంటారు. అలెక్స్ మృతికి కలిమిశ్రీ, బెల్లం కొండ శివాజీ, చిత్రకారులు పి.చిదంబరం, కళాసాగర్, డా.రావెళ్ల, కవి, అనువాదకుడు పి.శ్రీనివాస్‌గౌడ్, అలెక్స్ సన్నిహితుడు, విశ్రాంత జర్నలిస్ట్అవ్వారు శ్రీనివాసరావు. మట్టా ప్రభాత్ కుమార్, సింగంశెట్టిదుర్గాకుమార్, పలువురు కవులు, చిత్రకారులు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# పుల్లేటి కాలువపై వంతెన నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

## ఎంపీ వల్లభనేని బాలశౌరికి యలమర్రు గ్రామ అభివృద్ధి కమిటీ వినతి

**విజయవాడ, మే 16 ప్రభాతవార్త ప్రతినిధి:** మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరిను యలమర్రు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ సూరపనేని వెంకట సత్యనారాయణ శనివారం ఉదయం కలిసి పుల్లేటి కాలువపై యలమర్రు శివారు కండ్రిక గ్రామం వద్ద నిర్మించాల్సిన నూతన వంతెనకు సంబంధించిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వంతెన నిర్మాణానికి సంబంధించిన అంచనా వ్యయ వివరాలతో కూడిన మెమొరాండంను ఎంపీ బాలశౌరికి సమర్పించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో వంతెన లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు, రైతులు, విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ సూరపనేని వెంకట సత్యనారాయణ వివరించారు. ముఖ్యంగా వ్యవసాయ పనులు, రవాణా, అత్యసవర సేవల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతోందని తెలిపారు. పుల్లేటి కాలువపై వంతెన నిర్మాణం చేపడితే కృష్ణా జిల్లా పెద పారుపూడి మండలం యలమర్రు సహా పరిసర గ్రామల ప్రజలకురవాణా సౌకర్యం మెరు గుపడి, గ్రామీణ అభివృద్ధికి ఎంతో దోహదప డుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామస్తుల వినతిపై స్పందించిన ఎంపీ వల్లభనేని గ్రామస్తుల వినతిపై స్పందించి ఎంపీ వల్లభనేని బాలశౌరి సమస్యను సానుకూలంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. వంతెన నిర్మాణానికి అవసరమైన నిధు ల మంజూరు విషయమై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తో స్వ యంగా మాట్లాడారు. ఈసమస్య పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తా నని, వంతెననిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభమయ్యేలా తన వంతు సహకారం అందిస్తానని గ్రామ కమిటీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఏపీ ఆర్టీసీ ఉద్యోగులు ఆందోళన

**విజయవాడ,మే 16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా ఏపీ ఆర్టీసీ ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు. దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం, ఆర్టీసీని ప్రైవేటీకరణ చేయాలనే ప్రయత్నాలు మానుకోవాలంటూ వారు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రమంతటా బస్‌స్టేషన్‌లు, డిపోలు ఎదుట వారు నిరసనలు చేపట్టారు. వృత్తిలో ఇబ్బందులకు గురైన కార్మికుల ప్రత్యామ్నాయ అవకాశాలు. బీమా మొత్తాలు పెంపుతదితరంశాలపై ఆర్టీసీ కార్మికులు తమకు న్యాయం చేయాలని కోరారు. కారుణ్య నియమకాలు వెంటనే చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్నఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు.

# పొదిలి సమీపంలో రోడ్డు ప్రమాదం

## డీసీఎం, మోటారు సైకిల్ ఢీ ఒకరు దుర్మరణం

**కొనకనమిట్ల, మే 16, ప్రభాతవార్త:** జార్లవాగు సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందారు. అతి వేగంతో దూసుకొచ్చిన డీసీఎం వాహనం, ఎదురుగా వస్తున్న మోటారు సైకిల్‌ను బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద తీవ్రతను బట్టి చూస్తే బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తికితీవ్ర రక్తస్రావమై ఘటనా స్థలంలోనే కన్నుమూశారు. మృతుడిని గుండ్లసముద్రం గ్రామానికి చెందిన లాఇల్ల రామయోగిగా గుర్తించారు. ఆయన కొంత కాలంగా పొదిలిలోనే నివాసం ఉంటున్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పొదిలి ఎస్సై ఎస్.రాజేష్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డుపై వెళ్తున్న డీసీఎం వాహనం ఒక్క సారిగా నియంత్రణ కోల్పోవడం వల్లే ఈ ఘోర ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తోంది. ప్రస్తుతం ప్రమాదానికి కారణమైన డీసీఎం వాహనాన్ని స్వాధీనం చేసుకుని, పరారీలో ఉన్న డ్రైవర్ వివరాలను సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. చేతికి అందివచ్చిన రామయోగి రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం ఆయన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. కుటుంబంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

# 4 బెర్త్‌లు 5 జట్లు

# ఒక్క ఓటమి సీజన్ ఔట్

# టాప్ గేర్‌లో ఐపిఎల్ ప్లే ఆఫ్ రేస్

(వార్త క్రీడా విభాగం)

*ఐపీఎల్2026 లీగ్ స్టేజ్ చివరి దశకు చేరుకుంటోంది.లీగ్ దశలో ఇంకా 10 మ్యాచులే మిగిలాయి. అయినా ప్లే ఆఫ్‌లో ఆడే ఆ నాలుగు జట్ల విషయంలో ఇప్పటికీ క్లారిటీ లేదు. ఇప్పటికే ఈ సీజన్ ప్లేఆఫ్‌కు దూరమైన జట్లు పోతూ పోతూ ఖచ్చితంగా బెర్త్ ఖాయం అనుకున్న జట్లకు షాక్‌లు ఇస్తుండడంతో సమీ కరణాలు మారిపోతున్నాయి.*

దీంతో ప్లే ఆఫ్ రేసు రసవత్తరంగా మారింది. ఇప్పటికే లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ టేబుల్‌లో బాటమ్‌లో ఉన్నఆయి. ఇక ఏదైనా అద్భుతం జరిగితే తప్ప చెన్నై, ఢిల్లీ, కోల్‌కతాకు కష్టమే. దీంతో నాలుగు బెర్త్‌ల కోసం అయిదు జట్ల మధ్యే పోరు నెలకొంది. ఆ నాలుగు బెర్త్‌లపై ఉత్కంఠ కొనసాగుతోంది.

**ఒక్క విజయం చాలు**

ప్రస్తుతం టాప్ టూలో ఉన్న డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్ ఖాతాలో 16పాయింట్లు ఉన్నాయి. ఇంకా రెండేసి మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ రెండింటిలో ఒక విజయం సాధిస్తే ఆర్సీబీ, గుజరాత్ అఫీషియల్‌గా ప్లే ఆఫ్‌లో ఉంటాయి.ఆర్సీబీ.. పంజాబ్ కింగ్స్, సన్‌రైజర్స్‌పై గెలిస్తే 20 పాయింట్లతో టాప్ ప్లేస్‌లో ఉంటుంది. అలా కాకుండా పంజాబ్, సన్‌రైజర్స్ చేతిలో ఓడితే నెట్ రన్‌రేట్‌తో సంబంధం లేకుండా ఆర్సీబీ నిష్క్రమిస్తుంది. ఇక ఆరంభంలో తడబడ్డ గుజరాత్ టైటాన్స్ వరుసగా అయిదు విజయాలతో దూసుకువచ్చింది. రెండు మ్యాచ్‌ల్లోనూ నెగ్గితే టాప్ ప్లేస్ ఖాయం. ఒక మ్యాచ్‌లో నెగ్గినా ప్లే ఆఫ్‌లో ఉంటుంది.

**రెండింటిలోనూ రైజింగ్ అయితేనే..**

సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్రస్తుతం 12 మ్యాచ్‌ల్లో ఏడు విజయాలతో 14 పాయింట్లతో మూడో స్థానంలో ఉంది. ప్లే ఆఫ్ అవకాశాలు మెరుగానగనే ఉన్నా గుజరాత్‌తో మ్యాచ్‌లో బ్యాటింగ్ వైఫల్యం ఆరెంజ్ టీమ్‌ను దెబ్బతీసింది. సన్‌రైజర్స్ ఇంకా రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. 18న సీఎస్‌కేతో చెన్నైలో, 22న ఉప్పల్‌లో ఆర్సీబీతో తలపడనుంది. ఇంటా, బయటా రెండింటిలోనూ తప్పన నెగ్గితేనే ప్లే ఆఫ్ బెర్త్ ఖాయం. ఒక వేళ చెన్నైపై గెలిచి. బెంగళూరు చేతిలో ఓడితే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సిందే. అలాకాకుండా సీఎస్కేపై ఓడి బెంగళూరుపై విజయం సాధిస్తే అప్పుడు పలు జట్లు 16 పాయింట్లతో పోటీలో ఉంటాయి. నెట్ రన్‌రేట్ కీలకమవుతుంది.



**ఢీలా పడ్డ పంజాబ్ కింగ్స్**

లీగ్ ప్రథమార్ధంలో దుమ్మురేపిన పంజాబ్ కింగ్స్ వరస ఓటములతో వెనకబడింది. ఆరంభంలో ఆరు విజయాలు.. ఆపై వరసగా ఐదు ఓటములు సర్పంచ్ సాబ్ జట్టు అవకాశాల్ని దెబ్బతీశాయి. ప్రస్తుతం 13 పాయింట్లతో ఉన్న పంజాబ్... మిగతా రెండు మ్యాచ్‌ల్లో తప్పక గెలవాల్సిందే. ఏ ఒక్కటి ఓడినా ప్లే ఆఫ్ కష్టమే.

**రాయల్‌గా ప్లేఆఫ్ చేరాలంటే...**

రాజస్థాన్ రాయల్స్ గత రెండు మ్యాచ్‌ల్లో ఓడి వెనకబడింది. ఇంకా మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ప్రస్తుతం 11 మ్యాచ్‌ల్లో ఆరు విజయాలతో 12 పాయింట్ల తో ఉంది. లీగ్ దశ ఆరంభంలో అదరగొట్టిన రాజస్థాన్ రాయల్స్..మూడింటా గెలిస్తేనే ప్లే ఆఫ్స్ చేరుతుంది. ఢిల్లీ, లక్నో, ముంబై.. ఈ మూడింటిపై విజయం సాధిస్తే పరాగ్ సేన 18 పాయింట్లతో ముందంజ వేస్తుంది. ఒకవేళ ఒక మ్యాచ్ ఓడితే 16 పాయింట్లకే పరిమితమవుతుంది. నెట్‌రన్‌రేట్ తక్కువ ఉండడంతో ప్లే ఆఫ్ అవకాశాలు కష్టమే. అందునా రేసులోని మిగతా జట్లు ఓడిపోవాలని కోరుకోవాల్సిందే.

సీఎస్‌కే అవకాశాలు అంతంత మాత్రమే. ఆఖర్లో గొప్పగా పుంజుకొని ప్లే ఆఫ్స్ రేసులోకి వచ్చిన చెన్నైకు గత మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ఇచ్చిన షాక్‌తో రన్‌రేటు తగ్గింది. తదుపరి రెండు మ్యాచుల్లో సన్‌రైజర్స్, గుజరాత్‌పై తప్పక గెలవాల్సిందే. అయినా ప్లే ఆఫ్ చేరుతుందన్న గ్యారంటీ లేదు. మొత్తానికి ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్లే ఆఫ్ బెర్త్‌లు మ్యూజికల్ చెయిర్‌లా ఉత్కంఠ రేపుతున్నాయి.



## 200 వికెట్ల క్లబ్‌లో సిరాజ్

**కోల్‌కతా :** టీమిండియా పేసర్, గుజరాత్ టైటాన్స్ స్టార్ బౌలర్ మహమ్మద్ సిరాజ్.. టీ20 కెరీర్‌లో అరుదైన మైలురాయిని అందుకున్నాడు. కేకేఆర్‌తో మ్యాచ్‌లో అజింక్య రహానేను అవుట్ చేయడం ద్వారా సిరాజ్ 200 వికెట్ల క్లబ్‌లో చేరాడు.ఈ ఘనత సాధించిన 21 భారత బౌలర్‌గా సిరాజ్ నిలిచాడు. మొత్తంగా ఇప్పటి వరకు 174 మ్యాచ్‌లాడిన సిరాజ్.. ఎనిమిదికి పైగా ఏకానమితో రెండు వందల వికెట్లు పడగొట్టాడు. సిరాజ్ తన ఐపీఎల్ కెరీర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు.2024,2026 టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు సభ్యుడు. వైట్‌బాల్‌తో కూడా తన మార్క్‌ను చూపిస్తున్నాడు.

## ఈడెన్‌లో సిక్సర్ల సునామీ : గుజరాత్‌కు కేకేఆర్ షాక్



**కోల్‌కతా :**ఈడెన్ గార్డెన్స్‌లో పరుగుల సునామీ పారింది. సిక్స్‌ల మోత మోగింది. భారీ స్కోర్ల మ్యాచ్‌లో గుజరాత్‌కు షాకిచ్చిన కోల్‌కతా 29 పరుగుల తేడాతో గెలుపొందింది. ప్లే ఆఫ్ ఆశలను నిలుపుకుంది. మరోవైపు వరుస 5 విజయాలతో దూసుకువచ్చిన గుజరాత్ చివరి మ్యాచ్‌లో తప్పక గెలవాల్సిన పరిస్థితిలో పడింది.

248 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన సాయి సుదర్శన్(28 బంతుల్లో 53 నాటౌట్), శుభ్‌మన్ గిల్(45 బంతుల్లో 85; 5 ఫోర్లు, 7 సిక్స్‌లు) ఫ్లయింగ్ స్టార్ట్ ఇచ్చారు. ఈ దశలో గాయంతో సుదర్శన్ రిటైర్డ్‌హార్ట్ కాగా, క్రీజ్‌లోకి వచ్చిన నిషాంత్(1) నిరాశపరిచాడు.ఈ దశలో గిల్, జాస్ బట్లర్(35 బంతుల్లో 57, 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) జతకలిశాక స్కోరు టాప్ గేర్‌లో కొనసాగింది. కేకేఆర్ బౌలర్లపై బౌండరీలు, సిక్స్‌లతో విరుచుకుపడుతూ128భాగస్వామ్యం అందించాడు.కీలక దశలో గిల్, బట్లర్ అవుటవడంతో ఆశలు నీరుగారాయి.సాయి మళ్లీ బ్యాటింగ్‌కు వచ్చినా ఫలితం లేకపోయింది. గుజరాత్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 218కే పరిమితమైంది.



అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతా ఆరంభంలో ఆచితూచి ఆడింది.ఆతర్వాత ఫిన్ అలెన్(35 బంతుల్లో 93;4 ఫోర్లు, 10 సిక్స్‌లు).. గుజరాత్ బౌలర్లను ఊచకోత కోశాడు. సిరాజ్ బౌలింగ్‌లో బ్యాక్ టు బ్యాక్ బౌండరీలతో జోరు మొదలుపెట్టిన అలెన్ ఎక్కడ తగ్గలేదు. రబడ ఓవర్లో బ్యాక్ టు బ్యాక్ సిక్స్‌లు, రషీద్ ఓవర్లో 6, 6, 4.. హోల్డర్ ఓవర్లో రెండు సిక్స్‌లు,అర్షద్ ఖాన్ ఓవర్లో 6, 6, 6, 4తో 22 రన్స్.. ఇలా సిక్స్‌ల మోత మోగించాడు. చివరకు అలెన్‌కు జోరుకు సాయి కిషోర్ తెరదించాడు. ఆ తర్వాత వంతు రఘువంశీ(44 బంతుల్లో 82 నాటౌట్; 4 ఫోర్లు, 7సిక్స్‌లు), కామరూన్ గ్రీన్(28 బంతుల్లో 52 నాటౌట్; 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) వంతయింది. రషీద్ బౌలింగ్‌లో సిక్స్, ఫోర్ కొట్టగా, సాయి కిషోర్ ఓవర్‌లో 6, 4, 6తో గ్రీన్ చెలరేగాడు. ఇక సిరాజ్ వేసిన 19వ ఓవర్లో అయితే రఘువంశీ మూడు సిక్స్‌లు, ఓ ఫోర్‌తో 25 రన్స్ సాధించాడు. ఇద్దరూ అర్ధసెంచరీలతో సహా మూడో వికెట్‌కు 108 జోడించారు.దీంతో కేకేఆర్ 20ఓవర్లలో 2వికెట్లకు 247 రన్స్ చేసింది. మొత్తంగా కేకేఆర్ ఇన్నింగ్స్‌లో 22 సిక్సర్లు నమోదు అయ్యాయి.



## ఫైనల్లో సాత్విక్, చిరాగ్ జోడీ

**బ్యాంకాక్:** థాయ్‌లాండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ జోడీ ఫైనల్లో ప్రవేశించింది. సాత్విక్ సాయిరాజ్ -చిరాగ్‌శెట్టి జోడీ అద్భుత ప్రదర్శన కొనసాగుతోంది.సెమీస్‌లో మలేషియా జోడీపై 19-21, 22-20, 21-16తో గెలుపొందింది. ఈ సీజన్‌లో తొలిసారి ఫైనల్ చేరింది. తొలి సెట్‌ను మలేషియా జోడీ గోజెఫీ-నూర్ ఇజ్జుద్దీన్ 21-19తో నెగ్గి శుభారంభం చేసింది. ఆ తర్వాత అద్భుతంగా పుంజుకున్న భారత జోడీ రెండో సెట్‌ను 22-20తో కైవసం చేసు సమవుజ్జీగా నిలిచింది.

మ్యాచ్‌ను తేల్చే మూడో సెట్‌లో భారత జోడీ దూకుడు ప్రదర్శించి 21-16తో సెట్‌ను, మ్యాచ్‌ను ముగించింది. ఇటీవలి థామస్ కప్‌లో పతకం సాధించిన సాత్విక్-చిరాగ్ జోడీ... డబుల్స్ టైటిల్ దిశగా దూసుకుపోతున్నారు. కాగా మహిళల, పురుషుల సింగిల్స్‌లో భారత్ సవాల్ ఇప్పటికే ముగిసింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14